LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 348, | పేజీలు -12 | బుధవారం - 22 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## అజ్ఞాతం వీడండి.. అభివృద్ధిలో భాగం కండి..

మావోయిస్టులకు ముఖ్యమంత్రి గారి పిలుపు



## సైబర్, డ్రగ్స్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులది అగ్రస్థానం

- ★జనజీవన స్రవంతిలో కలవండి.. మావోయిస్టులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు
- ★పోలీసు అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- ★అమరవీరుల కుటుంబాలకు అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా
- ★తమ హయాంలో 16 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

హైదరాబాద్: మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసి, తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవలి కాలంలో పలువురు మావోయిస్టులు లొంగిపోతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నేడు నిర్వహించిన 'పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం'లో ఆయన మిగతా..2లో

## వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం

మావోయిజానికి 2026 మార్చి డెడ్‌లైన్ అన్న రక్షణ మంత్రి

- ●మావోయిజంపై పోరులో భద్రతా దళాలది కీలక పాత్ర అన్న రాజ్‌నాథ్




- ●ఒకప్పటి రెడ్ కారిడార్లు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా మారాయని వ్యాఖ్య
- ●ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి వస్తున్న నక్సలైట్లు

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు.. 150కి పైగా నామినేషన్లు

మంగళవారం మధ్యాహ్నం 3 గంటల వరకు ముగిసిన నామినేషన్ గడువు




గేటు లోపల ఉన్న వారికి నామినేషన్ వేయడానికి అవకాశం




## భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..

- ●నివేదిక ఇవ్వాలని ఎస్పీకి ఆదేశం
- ●భీమవరం డీఎస్పీ జయసూర్యపై పవన్‌కు ఫిర్యాదులు
- ●పేకాట శిబిరాలు, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు
- ●పశ్చిమ గోదావరి ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన పవన్ కల్యాణ్

## మా ఎమ్మెల్యే మీ స్టార్ క్యాంపెయినరా?

కాంగ్రెస్‌పై కేటీఆర్ ఘాటు విమర్శలు

కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో దానం నాగేందర్ పేరు

కాంగ్రెస్ పార్టీకి నీతి ఉందా అని ప్రశ్నించిన కేటీఆర్

పార్టీ మారిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని సవాల్




హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ పార్టీ ఎమ్మెల్యే పేరును కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో చేర్చడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అంటే 'ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ' కాదని, అది 'ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ' అని ఆయన ఎద్దేవా చేశారు. మిగతా..2లో

## జపాన్ కొత్త ప్రధానికి మోదీ శుభాకాంక్షలు




జపాన్ నూతన ప్రధానిగా సనే తకాయిచి ఎన్నిక

తకాయిచికి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని నరేంద్ర మోదీ

భారత్-జపాన్ బంధాన్ని మరింత బలోపేతం చేద్దామని పిలుపు

ఢిల్లీ: జపాన్ దేశ చరిత్రలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా సనే తకాయిచి ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రక ఘట్టంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సనే తకాయిచితో కలిసి పనిచేసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ మంగళవారం తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రత్యేక పోస్ట్ చేశారు. భారత్, జపాన్ మధ్య ఉన్న

## రాజకీయ ముసుగులో పెరిగిపోతున్న నేరాలు, విద్వేషాలు

### పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది

- ▸▸శాంతిభద్రతలు ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడుల వెల్లువ
- ▸▸గూగుల్ రాకకు అదే కారణమన్న సీఎం చంద్రబాబు
- ▸▸పోలీసుల కుటుంబ సంక్షేమం ప్రభుత్వ బాధ్యత
- ▸▸సోషల్ మీడియా నేరాలు పోలీసులకు పెను సవాలు
- ▸▸మంగళగిరిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం




అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నాయన్న నమ్మకంతోనే గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెట్టుబడులకు రక్షణ ఉంటేనే పారిశ్రామికవేత్తలు వస్తారని, తద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ మైదానంలో మంగళవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి మిగతా..2లో



## టీటీడీ ట్రస్టులకు రికార్డు స్థాయిలో విరాళాలు

11 నెలల్లోనే రూ. 918.6 కోట్ల భారీ కానుకలు

తిరుపతి: తిరుమల శ్రీవారి భక్తులు తమ దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో నడిచే వివిధ ట్రస్టులకు గత 11 నెలల కాలంలో రికార్డు స్థాయిలో విరాళాలు వెల్లువెత్తాయి. 2024 నవంబర్ 1 నుంచి 2025 అక్టోబర్ 16వ తేదీ వరకు ఏకంగా రూ. 918.6 కోట్లు విరాళాలుగా అందినట్లు టీటీడీ వర్గాలు వెల్లడించాయి. ఈ విరాళాల్లో సింహభాగం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకే దక్కింది. ఈ ఒక్క ట్రస్టుకే అత్యధికంగా మిగతా..2లో




## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

- ●నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం...
- ●36 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం
- ●ఏపీకి భారీ వర్ష సూచన
- ●పిడుగులు, బలమైన ఈదురుగాలుల హెచ్చరిక
- ●సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు

## ఏపీ వ్యవసాయానికి ఆస్ట్రేలియా అండ..

### వెస్టర్న్ సిడ్నీ వర్సిటీతో మంత్రి లోకేశ్ చర్చలు

- ●ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేశ్
- ●ఏపీ వ్యవసాయ ఆధునికీకరణకు సహకరించాలని వర్సిటీ యాజమాన్యానికి విజ్ఞప్తి
- ●వాతావరణాన్ని తట్టుకునే పంటలు, స్మార్ట్ ఫార్మింగ్‌పై కలిసి పనిచేయాలని ప్రతిపాదన
- ●ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీతో భాగస్వామ్యం కావాలని సూచన
- ●ఏఐ, స్మార్ట్ ఇరిగేషన్ టెక్నాలజీలపైనా చర్చలు
- ●రైతులకు శిక్షణ ఇచ్చేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని కోరిన మంత్రి




అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టి, రైతులను బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రఖ్యాత వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీని (డబ్ల్యూఎస్‌యూ) సందర్శించి, వర్సిటీ సీనియర్ ప్రతినిధులు, వ్యవసాయ టెక్నాలజీ పరిశోధకులతో కీలక సమావేశం నిర్వహించారు. ఏపీ వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు తమతో కలిసి పనిచేయాలని లోకేశ్ వారికి విజ్ఞప్తి చేశారు. మిగతా..2లో




## భారత రాష్ట్ర సమితి , కాంగ్రెస్ , మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయి

- ●జూబ్లీహిల్స్‌లో ఆ మూడు కుటుంబ పార్టీలకు బుద్ధి చెప్పాలి
- ●హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు
- ●జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ?

## రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టాం

### దీపావళి లేఖలో ప్రధాని మోదీ

- ●దేశ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ లేఖ
- ●జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు వేల కోట్ల ఆదా అనీ వెల్లడి
- ●స్వదేశీ వస్తువులనే వాడాలంటూ ప్రజలకు పిలుపు
- ●త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందన్న మోదీ



ఢిల్లీ: దీపావళి పర్వదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక లేఖ విడుదల చేశారు. శ్రీరాముడు ధర్మాన్ని నిలబెట్టడం నేర్పినట్టే, అన్యాయంపై పోరాడే స్ఫూర్తిని కూడా ఇస్తారని ఆయన పేర్కొన్నారు. మిగతా..2లో

# రాముడి స్ఫూర్తితోనే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టాం

మొదటి పేజి తరువాయి

కొద్ది నెలల క్రితం జరిగిన 'ఆపరేషన్ సిందూర్' ఇందుకు ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని మోదీ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తన గౌరవాన్ని నిలబెట్టుకోవడమే కాకుండా జరిగిన అన్యాయానికి ప్రతీకారం కూడా తీర్చుకుందని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం ప్రారంభమయ్యాక ఇది రెండో దీపావళి అని ప్రధాని గుర్తుచేశారు. ఈ దీపావళి చాలా ప్రత్యేకమైనదని ప్రధాని అభివర్ణించారు. దేశంలోని మారుమూల జిల్లాలతో సహా అనేక ప్రాంతాల్లో తొలిసారిగా దీపాలు వెలుగుతున్నాయని తెలిపారు. ఒకప్పుడు నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంతో అట్టుడికిన ఈ ప్రాంతాలు ఇప్పుడు పూర్తిగా ప్రశాంతంగా మారాయని అన్నారు. హింసా మార్గాన్ని వీడిన ఎందరో మన రాజ్యాంగంపై విశ్వాసంతో అభివృద్ధి స్రవంతిలో కలుస్తున్నారని, ఇది దేశానికి గొప్ప విజయమని మోదీ పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకున్న ఆర్థిక సంస్కరణలను కూడా మోదీ ప్రస్తావించారు. నవరాత్రుల తొలి రోజు నుంచే తగ్గిన జీఎస్టీ రేట్లు అమల్లోకి వచ్చాయని, 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' ద్వారా ప్రజలు వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. పలు సంక్షోభాలతో ప్రపంచం అస్థిరంగా ఉన్నప్పటికీ, భారత్ స్థిరత్వానికి చిహ్నంగా నిలిచిందన్నారు. సమీప భవిష్యత్తులోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో పౌరులుగా మన బాధ్యతలను నిర్వర్తించాలని మోదీ పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను స్వీకరించి, 'ఇది స్వదేశీ!' అని గర్వంగా చెప్పుకోవాలని సూచించారు. 'ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తిని పెంపొందించాలని, అన్ని భాషలను గౌరవించాలని, పరిశుభ్రత పాటించాలని కోరారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించుకుని, యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని హితవు పలికారు. ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినప్పుడు దాని కాంతి తగ్గదని, ఇంకా పెరుగుతుందని దీపావళి మనకు నేర్పుతుందని మోదీ అన్నారు. అదే స్ఫూర్తితో సమాజంలో సామరస్యం, సహకారం, సానుకూలత అనే దీపాలను వెలిగిద్దామని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ మరోసారి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## కోనసీమ ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్..

## మృతుల కుటుంబాలకు రూ.15 లక్షలు

కోనసీమ: కోనసీమ జిల్లాలో జరిగిన ఘోర బాణసంచా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున పరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో హోంమంత్రి అనిత, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రమాదానికి గల కారణాలు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు ఘటనపై రూపొందించిన నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించారు. ప్రమాదం జరిగిన యూనిట్‌లో నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారని నివేదికలో స్పష్టం చేశారు. ఒకే షెడ్డులో 14 మంది కార్మికులు ముడి పదార్థాలను తయారు చేస్తున్నారని, కఠినమైన మెటీరియల్ వాడటం వల్ల స్పార్క్ వచ్చి పేలుడు సంభవించిందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, బాణసంచా తయారీ కేంద్రాలపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి తయారీ కేంద్రంలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటిని కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ముడి పదార్థాల కొనుగోళ్లను ఇకపై ఆన్‌లైన్ ద్వారానే జరపాలని, దీనివల్ల పారదర్శకతతో పాటు నియంత్రణ కూడా ఉంటుందని సూచించారు. నిబంధనలు పాటించని, అనధికారికంగా నడుస్తున్న యూనిట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే నిర్వాహకులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. అంతేకాకుండా, లైసెన్సులు జారీ చేసే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సీఎం సూచించారు. పనిచేసే ప్రతీ కార్మికుడికి వ్యక్తిగత బీమా సౌకర్యం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

# మా ఎమ్మెల్యే మీ స్టార్ క్యాంపెయినరా?

మొదటి పేజి తరువాయి

మంగళవారం ఖైరతాబాద్‌లోని బస్తీ దవాఖానాను సందర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరు ఉండటాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. "కాంగ్రెస్ పార్టీకి నీతి, రీతి ఏమైనా ఉన్నాయా?" అని ఆయన ప్రశ్నించారు. తమ పార్టీ గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ ప్రలోభపెట్టి చేర్చుకుందని, ఇది అవినీతి కాదా అని నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు స్పీకర్ వద్ద ఒకలా, బయట మరోలా మాట్లాడుతున్నారని, అసలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దుస్థితిలో వారున్నారని విమర్శించారు. దమ్ముంటే వారంతా తమ పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికలను ఎదుర్కోవాలని కేటీఆర్ సవాల్ విసిరారు. ఇదే సందర్భంగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిపై పోరాడేందుకు బీఆర్ఎస్ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య నేతృత్వంలో, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతకు ఆనంద్ సభ్యులుగా ఈ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి, అక్కడి సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక ఇస్తుందన్నారు. ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని స్పష్టం చేశారు. అలాగే, బస్తీ దవాఖానా, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## న్యూసౌత్ వేల్స్ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెట్టాలి:

అమరావతి: ఏపీలో అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, స్టార్టప్‌లు, గ్రీన్ టెక్నాలజీలో సహకారాన్ని ప్రోత్సహించేందుకు ఏపీ-న్యూసౌత్ వేల్స్ ఇన్నోవేషన్, ఇండస్ట్రీ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా న్యూసౌత్ వేల్స్ ప్రీమియర్ క్రిస్ మిన్స్‌తో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఇన్నోవేషన్, వాణిజ్యం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఏపీ, న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వాల మధ్య ఒప్పందాన్ని సులభతరం చేయాలని కోరారు. న్యూసౌత్ వేల్స్ ఇన్నోవేషన్ క్లస్టర్లను ఏపీలో రాబోయే ఇన్నోవేషన్, స్టార్టప్ హబ్‌లతో (విశాఖపట్నం, అమరావతి, అనంతపురం) అనుసంధానించే కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ, మెడిటెక్, అగ్రిటెక్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పనిచేస్తున్న న్యూసౌత్ వేల్స్ కంపెనీలు ఏపీ పరిశ్రమ కారిడార్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని మంత్రి కోరారు. క్లీన్ టెక్, కృత్రిమ మేధస్సు, సస్టైనబుల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పరిశోధన, అభివృద్ధి కోసం న్యూసౌత్ వేల్స్ విశ్వవిద్యాలయాలు, ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య సహకా రానికి ప్రోత్సాహం అందించాలని కోరారు. విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ -2025కి న్యూసౌత్ వేల్స్ మంత్రి నేతృత్వంలో ప్రతినిధి బృందాన్ని తమ రాష్ట్రానికి పంపించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# ఏపీ వ్యవసాయానికి ఆస్ట్రేలియా అండ..

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయాలి. వాతావరణ మార్పులను తట్టుకునే పంటల అభివృద్ధి, ప్రెసిషన్ ఫార్మింగ్ వంటి రంగాల్లో మీ నైపుణ్యాన్ని మా రైతులకు అందించాలి" అని కోరారు. స్మార్ట్ ఫార్మింగ్, అగ్రి-టెక్ ఆవిష్కరణలపై రైతులకు, వ్యవసాయ నిపుణులకు శిక్షణ ఇచ్చేందుకు సంయుక్త కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్మార్ట్ నీటిపారుదల వ్యవస్థలు, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత వ్యవసాయ పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు ఇన్నోవేషన్ హబ్‌ల ఏర్పాటులో సహకరించాలని కోరారు. రాష్ట్రంలో స్థిరమైన వ్యవసాయ విధానాల రూపకల్పనకు పరిశోధన ఆధారిత సూచనలు ఇవ్వాలని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలపై వర్సిటీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. తమ విశ్వవిద్యాలయం స్థిరమైన అభివృద్ధిలో ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో ఉందని , ప్రపంచంలోని టాప్ 2 శాతం విశ్వవిద్యాలయాలలో ఒకటిగా గుర్తింపు పొందిందని వారు వివరించారు. ఇప్పటికే ఐఐటీల వంటి భారతీయ సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. తమ అనుబంధ సంస్థ హాక్స్‌బరీ ఇన్ స్టిట్యూట్ ఫర్ ద ఎన్విరాన్‌మెంట్... భూసారం, నీటి యాజమాన్యం వంటి అంశాలపై విస్తృత పరిశోధనలు చేస్తోందన్నారు. ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ టెక్నాలజీలను ఉపయోగించి పంట దిగుబడులను పెంచడంపై దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు.

# రాజకీయ ముసుగులో పెరిగిపోతున్న నేరాలు, విద్వేషాలు

అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.

### గూగుల్ రాకకు అదే కారణం

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి పూర్తి భద్రత ఉంటుందన్న భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ముఖ్యమంత్రి అన్నారు. "శాంతిభద్రతలు అనే పునాదిపైనే అభివృద్ధి, సంక్షేమం ఆధారపడి ఉంటాయి. సమాజంలో అశాంతి, అలజడి ఉంటే ఏ ఒక్క పరిశ్రమా రాష్ట్రం వైపు చూడదు. అందుకే శాంతిభద్రతల విషయంలో నేను ఎప్పుడూ కఠినంగా ఉంటాను. ఆ నమ్మకంతోనే విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటి. ఇలాంటివి మరిన్ని రావాలంటే పోలీస్ వ్యవస్థ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజాన్ని అణిచివేయడంలో ఏపీ పోలీసులది ప్రత్యేక గుర్తింపు అని ప్రశంసించారు.

### పోలీసులది ఉద్యోగం కాదు.. నిస్వార్థ సేవ

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించారు. "1959 అక్టోబర్ 21న లఢఖ్‌లో చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి 10 మంది జవాన్లు ప్రాణత్యాగం చేశారు. వారి స్ఫూర్తితోనే ఏటా ఈ రోజును పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటున్నాం. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 192 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న పోలీసులు చేసేది కేవలం ఉద్యోగం కాదు, అదొక నిస్వార్థ సేవ. వారి త్యాగాలను స్మరించుకుంటూ స్ఫూర్తి పొందాలి" అని అన్నారు.

### రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు

సమాజంలో నేరాల స్వరూపం మారుతోందని, ముఖ్యంగా రాజకీయ ముసుగులో కొత్త తరహా నేరగాళ్లు పుట్టుకొస్తున్నారని చంద్రబాబు హెచ్చరించారు. "సమాజంలో అశాంతి సృష్టించి లబ్ధి పొందడమే లక్ష్యంగా కొందరు పనిచేస్తున్నారు. వీళ్లు సాధారణ నేరగాళ్ల కంటే ప్రమాదకరం. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణం, జీడీ నెల్లూరులో అంబేద్కర్ విగ్రహ దహనం వంటి ఘటనల్లో వాస్తవాలను దాచిపెట్టి, మత ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నించారు. సీసీ కెమెరాల వల్ల నిజాలు బయటపడ్డాయి. కల్తీ మద్యం విషయంలోనూ ఇలాగే దుష్ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా సాగే వ్యక్తిత్వ హననం, అసత్య ప్రచారాలు పోలీసులకు పెను సవాలుగా మారాయని పేర్కొన్నారు.

టెక్నాలజీతో నేరాల కట్టడి

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు శాఖను సాంకేతికంగా బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "నేరగాళ్లు అప్‌డేట్ అవుతుంటే, వారిని పట్టుకోవడానికి పోలీసులు మరింత అప్‌డేట్‌గా ఉండాలి. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి 50 మీటర్లకు ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీసులకు మూడో కన్నులా పనిచేస్తుంది. డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్ వంటి టెక్నాలజీని వినియోగించి నేరాలను ఛేదిస్తున్నారు. అడవుల్లో గంజాయి తోటలను, ఎర్రచందనం స్మగ్లర్లను గుర్తించడానికి డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఈగల్, శక్తి బృందాల ఏర్పాటుతో ఏపీ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది" అని అభినందించారు.

### పోలీసు కుటుంబాలకు ప్రభుత్వ అండ

పోలీసుల సంక్షేమానికి, వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పోలీసుల గౌరవం పెంచడంతో పాటు వారి కుటుంబ సంక్షేమ బాధ్యత మాది. పోలీసుల వైద్య సేవల కోసం 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేయాలని నిర్ణయించాం. పోలీసులకు ఒక సరెండర్ లీవ్‌ను రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తిచేశాం. శాఖాపరమైన పదోన్నతులు కూడా సకాలంలో అందిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో గెలిపిస్తే పెద్దమ్మ గుడి కట్టిస్తాం

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం రాజకీయ వేడిని మరింత పెంచుతోంది. బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన పెద్దమ్మ గుడిని... జూబ్లీహిల్స్‌లో బీజేపీని గెలిపిస్తే పునర్నిర్మిస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన ప్రకటన చేశారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న ఆయన, ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ అంటే కేవలం అద్దాల మేడలు కాదని, ఇక్కడ ఎన్నో బస్తీలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ బస్తీల అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కోపంతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేశారు. ఇప్పుడు కాంగ్రెస్‌పై కోపంతో మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే మరోసారి మోసపోతారు. బీజేపీతోనే నిజమైన అభివృద్ధి సాధ్యం" అని బండి సంజయ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కయ్యాయని బండి సంజయ్ ఆరోపించారు. ఈ రెండు పార్టీలు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. ఇదే సమయంలో ఎంఐఎం పార్టీని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. "జూబ్లీహిల్స్‌లో పోటీ చేసే దమ్ము ఎంఐఎంకు లేదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర ఆసక్తిని రేపుతోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఇది కీలకం కావడంతో ప్రధాన పార్టీలన్నీ ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఇవాళ్టితో నామినేషన్ల స్వీకరణ గడువు ముగియనుండగా, రేపటి నుంచి నామినేషన్ పత్రాల పరిశీలన జరగనుంది. ఉపసంహరణకు ఈ నెల 24 వరకు గడువు ఉంది.

# జపాన్ కొత్త ప్రధానికి మోదీ శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో, అలాగే ప్రపంచవ్యాప్తంగా శాంతి, సుస్థిరత, శ్రేయస్సును నెలకొల్పడంలో ఇరు దేశాల బంధం అత్యంత కీలకమని ఆయన తన పోస్టులో అభిప్రాయపడ్డారు. "జపాన్‌కు నూతన ప్రధానిగా ఎన్నికైన మీకు హృదయపూర్వక అభినందనలు సనే తకాయిచి. భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం మీతో కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నా. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అదేవిధంగా ఈ ప్రాంతానికి వెలుపల శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుల నెలకొనడంలో ఇరుదేశాల బంధం కీలకపాత్ర పోషిస్తుంది" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## "కేసీఆర్‌పై కోపంతో.."

# కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్, హరీశ్ ధ్వజం

హైదరాబాద్: ప్రజారోగ్యం పట్ల శ్రద్ధ లేని కాంగ్రెస్ ప్రభుత్వం.. విజయోత్సవాలు చేయడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. మంగళవారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖానాను సందర్శించి.. అక్కడి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఫిరాయింపుల వ్యవహారంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డిపైనా ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి అసలు నీతి ఉందా?. కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరు చేర్చటం సిగ్గు చేటు. దానం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని ఎవరు చెప్పారు?. పార్టీ మారలేదని స్పీకర్ దగ్గర అబద్ధాలు చెప్తున్నారు. పార్టీ మారినోళ్ళకు సిగ్గు లేదు. ఏ పార్టీలో ఉన్నామో చెప్పే దమ్ము లేదు. ఆ దమ్మే ఉంటే స్వయంగా చెప్పొచ్చు కదా అని కేటీఆర్ నిలదీశారు.

ఏఐసిసి అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ. విజయోత్సవాలు ఎందుకు చేయోలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. ప్రజారోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెక్కలేదు. రాజకీయాలు కాదు.. ముఖ్యమంత్రి ప్రజల ప్రాణాలను పట్టించుకోవాలి. మున్సిపల్ మంత్రి లేక.. పట్టించుకునే వారు లేక హైదరాబాద్ అనాథగా మారింది. హైదరాబాద్ సిటీ చెత్త చెదారంతో నిండిపోయింది. పట్టణంలో ఉండే పేదల కోసమే కేసీఆర్ 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బస్తీ దవాఖానలకు సుస్తీ చేసింది. కనీస మందులు కూడా అందుబాటులో లేవు. ఇది ప్రభుత్వానికి గుర్తు చేయటం కోసమే ఆకస్మిక తనిఖీలను చేపట్టాం. బస్తీ దావాఖాన సిబ్బందికి తక్షణమే జీతాలు ఇవ్వాలి. ఆశా వర్కర్లు, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచాలి. కేసీఆర్ ముందు చూపుతో.. కరోనా సమయంలో కూడా ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడలేదు. వైద్య పరీక్షలు ఉచితంగా చేసే టీ డయాగ్నస్టిక్స్ ను అందుబాటులోకి తీసుకురావాలి నిర్మాణ పనులు పూర్తి చేయకుంటే.. టిమ్స్ ఆసుపత్రుల ముందు వెయ్యి మంది దర్నా చేస్తాం అని కేటీఆర్ హెచ్చరించారు.

### కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ చేసింది: హరీశ్ రావు

అటు శేరిలింగంపల్లి బస్తీ దవాఖానాను పరిశీలించిన తర్వాత హరీష్‌రావు మాట్లాడారు. "పేదల ఆరోగ్యంపై రేవంత్‌కు శ్రద్ధ లేదు. బస్తీ దవాఖానాల్లో బీపీ మిషన్లు పని చేయడం లేదు. కేసీఆర్‌పై కోపంతో కేసీఆర్ కిట్ పథకం తీసేశారు. జనం మద్యం తాగాలి.. ఖజానా నిండాలి అన్నదే సీఎం ఆలోచనగా కనిపిస్తోంది అని హరీష్ విమర్శించారు.

## ముగిసిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ గడువు.. 150కి పైగా నామినేషన్లు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు మంగళవారంతో ముగిసింది. ఈ నియోజకవర్గం నుంచి మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ దాఖలు చేయడానికి ఈరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉండగా, ఆ సమయానికి గేటు లోపల ఉన్నవారికి నామినేషన్ దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. రేపటి నుంచి నామినేషన్లను పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, 14న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## భీమవరం డీఎస్పీపై పవన్ కల్యాణ్ సీరియస్..

అమరావతి: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డీఎస్పీ జయసూర్య వ్యవహారశైలిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. డీఎస్పీపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా ఎస్పీని ఆయన ఆదేశించారు. భీమవరం డీఎస్పీ పరిధిలో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, ఆయన నేరుగా సివిల్ వివాదాల్లో తలదూరుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి పలు ఫిర్యాదులు అందాయి. కొందరికి అనుకూలంగా వ్యవహరిస్తూ, క్షేత్రస్థాయిలో కూటమి నేతల పేర్లను వాడుకుంటున్నారన్న ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి. ఈ ఫిర్యాదుల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న పవన్ కల్యాణ్ నేరుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన అంశాలను ప్రస్తావిస్తూ, డీఎస్పీ జయసూర్య పనితీరుపై నివేదిక పంపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ స్థాయి అధికారి అసాంఘిక కార్యకలాపాలకు అండగా నిలవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు సివిల్ వివాదాల జోలికి వెళ్లకుండా చూడాలని, ఇలాంటి చర్యలను కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ప్రజలందరినీ సమానంగా చూస్తూ శాంతిభద్రతలను కాపాడాలని దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా, భీమవరం డీఎస్పీపై వచ్చిన ఆరోపణల విషయాన్ని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, డీజీపీ దృష్టికి కూడా తీసుకెళ్లాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు.

## వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజం పూర్తిగా అంతం

ఢిల్లీ: దేశంలో మావోయిజంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. భద్రతా బలగాల సమష్టి కృషితో గత కొన్నేళ్లుగా మంచి ఫలితాలు వస్తున్నాయని రాజ్‌నాథ్ తెలిపారు. ఈ ఏడాది కూడా పలువురు అగ్రశ్రేణి నక్సలైట్లను మట్టుబెట్టినట్లు వెల్లడించారు. మావోయిజం ప్రభావిత జిల్లాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గిందని, మిగిలిన కొన్ని ప్రాంతాలను కూడా వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తిస్థాయిలో మావోయిస్టు రహితంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. "ఈ సమస్య జాడలు కూడా లేకుండా పోతాయని దేశం మొత్తం నమ్మకంతో ఉంది" అని ఆయన అన్నారు. ఒకప్పుడు ఛత్తీస్‌గఢ్, ఝార?ండ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో మావోయిజం పెను సమస్యగా ఉండేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, ఒకప్పుడు నక్సలైట్ల హింసతో వణికిపోయిన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని వివరించారు. "గతంలో రెడ్ కారిడార్లుగా పేరుపొందిన ప్రాంతాలు ఇప్పుడు గ్రోత్ కారిడార్లుగా రూపాంతరం చెందుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారక చిహ్నం వద్ద జరిగిన పోలీసు సంస్మరణ దినోత్సవంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. 1959లో లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైనికుల దాడిలో ప్రాణాలు అర్పించిన 10 మంది పోలీసుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మావోయిజాన్ని అంతం చేయడంలో పోలీస్, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, స్థానిక యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తున్న తీరు ప్రశంసనీయమని కొనియాడారు. వారి అవిశ్రాంత కృషి వల్లే ఈ సమస్య చరిత్రగా మిగిలిపోతోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పోలీసు బలగాల ఆధునికీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజ్‌నాథ్ తెలిపారు. వారికి అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు, నిఘా వ్యవస్థలు, ఫోరెన్సిక్ ల్యాబ్‌ల వంటి సాంకేతికతను అందిస్తున్నామని చెప్పారు. బలమైన పోలీసు వ్యవస్థతోనే బలమైన దేశ నిర్మాణం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## భారత రాష్ట్ర సమితి , కాంగ్రెస్ , మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కుటుంబ పార్టీలకు ప్రజలకు బుద్ధిచెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. భారత రాష్ట్ర సమితి , కాంగ్రెస్ , మజ్లిస్ పార్టీలు ఒక్కటై రాజకీయాలు చేస్తున్నాయన్నారు. భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో కేంద్రమంత్రి బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావుతో కలిసి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. "జూబ్లీహిల్స్ అంటే ఎంతో అభివృద్ధి చెందిన, ధనవంతులు ఉండే ప్రాంతం అనుకుంటాం. రోడ్లు బాగుంటాయి అని భావిస్తాం. కానీ.. ఎక్కడ చూసినా చెత్త, మురుగునీరు ఉంటోంది. సరైన రోడ్లు, వీధి లైట్లు ఉండవు. హైదరాబాద్‌ను లండన్, వాషింగ్టన్, సింగపూర్ చేస్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో ఉన్నారు. ఇక్కడి ప్రజలకు మాత్రం డ్రైనేజీ సమస్యలు, ఇతర ఇబ్బందులు మిగిలాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఉద్యోగాలు ఎక్కడ? కాంగ్రెస్ అభ్యర్థిని మజ్లిస్ కార్యాలయం దారుస్సలాంలో నిర్ణయించారు. కాంగ్రెస్ అభ్యర్థి మజ్లిస్ నేతల ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంత దారుణంగా వ్యవహరిస్తోంది. మజ్లిస్ పార్టీ దోపిడీ, దౌర్జన్యాల కారణంగా నగరంలో ఎలాంటి పరిస్థితి ఉందో అందరికీ తెలుసు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పక్కన మజ్లిస్ చేరి ప్రజలపై పెత్తనం చేస్తోంది. అందుకే ఆ మూడు పార్టీలకు ప్రజలకు బుద్ధి చెప్పాల్సిన అవసరముంది. భాజపా అభ్యర్థి దీపక్‌రెడ్డిని గెలిపించాలి" అని కిషన్‌రెడ్డి కోరారు.

## దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు

అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ప్రకటించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇది కేంద్రీకృతమైందని, దీని కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రాబోయే 36 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో ముఖ్యంగా దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడతాయని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉన్నందున, ప్రజలు చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని ఆయన హెచ్చరించారు. అత్యవసర సహాయం లేదా సమాచారం కోసం ప్రభుత్వం ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్లను అందుబాటులో ఉంచింది. ప్రజలు 112, 1070, 18004250101 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని అధికారులు కోరారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## టీటీడీ ట్రస్టులకు రికార్డు స్థాయిలో విరాళాలు

మొదటి పేజి తరువాయి

ఈ ఒక్క ట్రస్టుకే అత్యధికంగా రూ. 338.8 కోట్లు అందడం విశేషం. ఆ తర్వాతి స్థానాల్లో శ్రీవాణి ట్రస్టుకు రూ. 252.83 కోట్లు, శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని స్కీమ్‌కు రూ. 97.97 కోట్లు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. 66.53 కోట్లు, ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు రూ. 56.77 కోట్ల చొప్పున భక్తులు కానుకలు సమర్పించారు. ఆసక్తికరంగా భక్తులు నేరుగా విరాళాలు అందించడం కన్నా ఆన్‌లైన్ ద్వారానే ఎక్కువగా తమ విరాళాలను అందిస్తున్నారు. మొత్తం విరాళాల్లో ఆన్‌లైన్ ద్వారా రూ. 579.38 కోట్లు రాగా, ఆఫ్‌లైన్ ద్వారా రూ. 339.20 కోట్లు అందాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీకి విరాళాలు అందించే దాతల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దాతలకు గౌరవం, సదుపాయాలు కల్పించాలని, వారి విషయంలో ఎలాంటి లోటుపాట్లు రాకూడదని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. కేవలం నగదు రూపంలోనే కాకుండా, పలు నిర్మాణాలు, యంత్రాల కొనుగోలు, సాంకేతిక అభివృద్ధికి కూడా దాతలు తమ సహకారాన్ని అందిస్తున్నారని, రానున్న రోజుల్లో విరాళాలు మరింత పెరిగే అవకాశం ఉందని టీటీడీ వర్గాలు భావిస్తున్నాయి.

## సైబర్, డ్రగ్స్ నేరాల నియంత్రణలో తెలంగాణ పోలీసులది అగ్రస్థానం

మొదటి పేజి తరువాయి

'పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం'లో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, ముందుగా పోలీసు అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజానికి పోలీసులు ఒక నమ్మకాన్ని, భరోసాను ఇస్తారని కొనియాడారు. ప్రజల శాంతిభద్రతల కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం పోలీసుల సంక్షేమానికి కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక 16 వేల కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాలను భర్తీ చేశామని గుర్తుచేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు విద్య, ఆర్థిక విషయాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేశంలోనే అత్యధిక పరిహారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్, డ్రగ్స్ వంటి కొత్త తరహా నేరాలు పుట్టుకొస్తున్నాయని, వాటిని ఎదుర్కోవడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారని సీఎం ప్రశంసించారు. డ్రగ్స్‌పై పోరాటానికి 'ఈగల్ టీమ్'ను, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పోలీసులు స్వేచ్ఛగా పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ్యులు



లోకల్ గైడ్: లక్షెట్టిపేట:లక్షెట్టిపేట అక్టోబర్ 21 : దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్షెట్టిపేట పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ప్రతి షాపుకు వెళ్లి వ్యాపారస్తులకు బీఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావులు సోమవారం సాయంత్రం వ్యాపారస్తులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్లు తిప్పని లింగయ్య. కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచుచిన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ నలమాసుకాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పాడేటి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్య క్షుడు పాదం శ్రీనివాస్, నాయకులు అంకతి గంగాధర్, పెట్టెం తిరుపతి, మైనార్టీ నాయకులు షేక్ చాంద్ ఒడగంటి శ్రీకాంత్, మెట్టు రాజు, పాల్గొన్నారు.



# చందానగర్ అండర్‌పాస్‌లో నిలిచిన వర్షపు నీటిని

-తొలగించిన..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): పాపిరెడ్డినగర్ కు వెళ్ళే చందానగర్ అండర్‌పాస్‌లో నెల రోజులుగా నిలిచిన వర్షపు నీటిని ఐదవ సారి స్వయంగా తొలగింపజేసిన గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ మరోసారి ప్రజాసేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. తన సొంత నిధులతో ఆయిల్ ఇంజన్ పంపులను ఏర్పాటు చేయించి, పాపిరెడ్డి కాలనీ, వామ్బే అపార్ట్మెంట్లు, సందయ్య నగర్, రాజీవ్ గృహకల్ప, ఆరంభ టౌన్‌షిప్ ప్రాంత ప్రజలకు దీపావళి కానుకగా రాకపోకలు ప్రారంభమయ్యేలా చేశారు. ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రవి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిడ్జ్ పరిసరాలలో పేరుకుపోయిన మట్టి, చెత్త తొలగించా లంటూ జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ప్రజల క్షేమమే మా లక్ష్యం అని రవి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.ఎన్.రాములు, వెంకట్ రెడ్డి, సాయి నందన్ ముదిరాజ్, బీఆర్ఎస్ కార్యకర్తలు మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, కొండకల్ శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, అనిల్ గౌడ్, రాజు గౌడ్, శంకర్, శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన శివాలి

-మరో రెండు సరికొత్త రికార్డులు ఇప్పటివరకు 21 గిన్నిస్ రికార్డులతో మరో రికార్డు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 2016-2020 బ్యాచ్ సీఎస్ఈ), ఆమె తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన చేసి రెండు సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించారు. ఈ తాజా విజయంతో, శివాలి మొత్తం 21 గిన్నిస్ వరల్డ్ రికార్డులకు చేరుకుని, మనదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ రికార్డులు కలిగి ఉన్న వ్యక్తిగా ఆమె నిలిచింది. గతంలో శివాలి 19 గిన్నిస్ రికార్డులు సాధించిన విషయం విదితమే. వాటిలో 1,251 చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, 7,011 క్విల్డ్ పువ్వులు, 2,111 పేపర్ క్విల్డ్ బొమ్మలు, 3,501 ఓరిగామి తిమింగలాలు, 2,100 పెంగ్విన్లు, 6,132 సిట్రస్ పండ్లు, 6,001 తిమింగలాలు, 2,500 పెంగ్విన్లు, 1,993 మాపుల్ ఆకులు, 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,400 డైనోసార్లు, 1,900 కుక్కలు, 3,400 నెమళ్ళు, 3,200 పందులు, 4,400 చొక్కాలు, 2,200 క్విల్డ్ బొమ్మలు, 3,200 సీల్స్, 3,400 రిబ్బన్ టైలు ఉన్నాయి. ఇవేగాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, నాలుగు యూనిక్ వరల్డ్ రికార్డులను కూడా శివాలి సాధించి, తన అసమానమైన సృజనాత్మకత, పట్టుదల, కళ పట్ల మక్కువను ప్రదర్శిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణిత శాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు శివాలి అసాధారణ విజయాలను ప్రశంసించి, అభినందనలు తెలియజేశారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఆత్మహత్య ఘటన



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఆత్మహత్య ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి, ఫిర్యాదుదారుడు కన్నేకుల శ్రీనివాస్ రావు (45), వృత్తి సెక్యూరిటీ గార్డు, చందానగర్ హుడా కాలనీ లో నివసిస్తున్నారు. 2025 అక్టోబర్ 19 ఉదయం 10.00 గంటల సమయంలో తన కుమారుడు ఇతేజ్‌ను తన అల్లుడు శ్రీనివాస్ ఇంటికి వదిలి సాయంత్రం 7.30 గంటలకు ఇంటికి వచ్చాడు. అనంతరం తన భార్య నాగలక్ష్మితో వీడియో కాల్‌లో మాట్లాడి నైట్ డ్యూటీకి వెళ్లాడు. అక్టోబర్ 20 ఉదయం 8.30 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి ఇల్లు బయట నుంచి తాళం వేసి ఉండటాన్ని గమనించాడు. కిటికీ ద్వారా చూస్తే తన భార్య కన్నేకుల నాగలక్ష్మి (40 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి) సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి, వారి సహాయంతో తలుపు తెరిచి మృతదేహాన్ని పరిశీలించారు.ఫిర్యాదుదారుడు తెలిపిన ప్రకారం, సుమారు పది సంవత్సరాల క్రితం పాపిరెడ్డి కాలనీలోని ఇంద్రమ్మ ఇల్లు అమ్మిన తర్వాత నుంచి భార్య మానసిక ఆందోళనలో ఉండేది. ఆ ఇంటిని తిరిగి కొనుక్కోవాలనే కోరికతో ఉండేది. ఈ కారణం లేదా వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని తెలిపారు. తన భార్య మరణంపై ఎలాంటి అనుమానం లేదని పేర్కొన్నారు. మృతురాలు: కన్నేకుల నాగలక్ష్మి, వయసు 40, వృత్తి, ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఈడబ్ల్యూఎస్ డి2, సాయిబాబా దేవాలయం సమీపం, హుడా కాలనీ, చందానగర్. ఫిర్యాదు దారుడు, కన్నేకుల శ్రీనివాస్ రావు, వయసు 45, వృత్తి, సెక్యూరిటీ గార్డు, నివాసం: ఈడబ్ల్యూఎస్ డి2, హుడా కాలనీ, చందానగర్, అమలాపురం, ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన వారు.

# నిజామాబాద్‌లో కానిస్టేబుల్ హత్య నిందితుడు

-ఆస్పత్రి నుండి పారిపోడానికి ప్రయత్నం,

పోలీసులు కాల్పులు-రియాజ్ ఎన్ కౌంటర్ లో హతం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న కానిస్టేబుల్ హత్య కేసులో నిందితుడు రియాజ్ మంగళవారం తెల్లవారుజామున జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. పోలీసుల సమాచారం ప్రకారం, నిందితుడు రియాజ్‌ను (అలియాస్ రియాజ్ ఖాన్) నిన్న అదుపులోకి తీసుకుని విచారణ కోసం నిజామాబాద్ జిల్లా సీసీఎస్ బృందం కస్టడీలో ఉంచింది. విచారణ సమయంలో రియాజ్ ఆరోగ్య సమస్యలను ప్రస్తావించడంతో, పోలీసులు అతన్ని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో, రియాజ్ ఆస్పత్రిలో విధులలో ఉన్న ఆర్మ్ డ్ రిజర్వ్ (ఏఆర్) కానిస్టేబుల్ వద్ద నుంచి గన్‌ను లాక్కునేందుకు ప్రయత్నించాడు. అప్పుడు పోలీసులు అప్రమత్తమై, అతన్ని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నించారు. అయితే రియాజ్ ఆస్పత్రి ప్రాంగణం నుంచి పారిపోవడానికి యత్నించగా, పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో రియాజ్ గాయపడి అక్కడికక్కడే మరణించినట్టు సమాచారం. నిందితుడు రియాజ్‌పై 40 క్రిమినల్ కేసులు ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. వీటిలో దొంగతనాలు, దాడులు, దోపిడీలు, ఆయుధాలతో బెదిరింపులు వంటి గంభీరమైన నేరాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. రియాజ్ ఇటీవల జరిగిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో ప్రధాన నిందితుడు. అక్టోబర్ 17న రియాజ్ కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ప్రముఖ నేరస్థుడిగా పేరుగాంచిన రియాజ్‌పై నిజామాబాద్ టూ హైదరాబాద్ వరకు పలు స్టేషన్ లలో కేసులు నమోదయ్యాయి. రియాజ్ నేర ప్రవర్తనను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి, అతన్ని వెతికారు. చివరకు నిన్న సాయంత్రం అతన్ని పట్టుకుని విచారణ జరిపారు. ఎన్‌కౌంటర్ ఘటనపై ఉన్నతాధికారులు దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ పృథ్వీ రాజ్ మాట్లాడుతూ..నిందితుడు రియాజ్ అత్యంత ప్రమాదకర నేరస్థుడు. అతను పోలీసులపై దాడి చేసి పారిపోవడానికి ప్రయత్నించాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరపాల్సి వచ్చింది అని వివరించారు. ప్రమోద్ కుటుంబానికి న్యాయం జరిగిందని, పోలీస్ వ్యవస్థకు మానసిక బలం లభించిందని సహచరులు తెలిపారు.

# ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లకు పిలుపు -అగ్రవర్ణ పేదల కొత్త రాజకీయ దిశగా అడుగులు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): అగ్రవర్ణ పేదల హక్కుల కోసం నడుస్తున్న ఉద్యమానికి కొత్త ఊపు వచ్చింది. ఓ సమాజ నాయకుడు ఉధృతమైన ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నలుగురు మంత్రులు, 43 మంది ఎమ్మెల్యేలను తీవ్రంగా విమర్శించారు. వీరికి ప్రజల పట్ల నిజాయితీ, ధైర్యం లేవని, స్వార్థపూరిత రాజకీయాలతో సమాజంలో కాలుష్యం సృష్టిస్తున్నారని ఆరోపించారు. జాతి రాజకీయాలపై విరుచుకు పడ్డారు. జాతి ఆధారంగా అధికారం సాధించడం సమాజానికి ప్రమాదకరమని వ్యాఖ్యానిస్తూ ఒక వ్యక్తి రెడ్డి లేదా చౌదరి కాబట్టి సీఎం అయ్యాడని గర్వపడే ధోరణి మానుకోవాలి అని అన్నారు. జాతి గర్వం అజ్ఞానం అని పేర్కొంటూ, సమాజం ఒక గుడిలా, అందరూ సమానంగా ఉండాలి అని పిలుపునిచ్చారు. ఆర్థికంగా వెనుకబడిన వారికే రిజర్వేషన్లు, కేవలం ఆర్థికంగా వెనుకబడిన వారికే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ వర్గానికి చెందిన వారైనా, ఎస్సీ, ఎస్టీ, బిసి లేదా అగ్రవర్ణ పేదలు అయినా, ఆర్థికంగా బలహీనులే అయితే సమాన హక్కులు కలిగి ఉండాలి అని అన్నారు. అన్ని వర్గాల ఆర్థికంగా వెనుకబడిన వారికి 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కొత్త విధానాన్ని ప్రతిపాదించారు. రాజకీయాలలో ధన ప్రాధాన్యం పై విమర్శ, ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో ఎమ్మెల్యే సీట్లు కోట్లు పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడిందని ఆయన వ్యాఖ్యానించారు. రు 50-100 కోట్ల వరకు ఖర్చు చేసే వారే అధికారంలోకి వస్తున్నారు. పేదలు, మేధావులు పూర్తిగా పక్కకు నెట్టబడ్డారు అని విమర్శించారు. రాజకీయ పార్టీల ద్వంద్వ వైఖరిపై బిసిల ఆందోళనలకు మద్దతు ఇస్తున్నట్టు నటిస్తూ, అగ్రవర్ణ పేదల సమస్యలపై మౌనం వహించడం, దొంగ నాటకం అని అన్నారు. ప్రజలు ఈ రాజకీయ నాటకాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త రాజకీయ దిశకు పిలుపు నిచ్చారు. అగ్రవర్ణ పేదలు ఇక ప్రస్తుత పార్టీలపై ఆధారపడ కూడదు. తమ స్వంత పార్టీని ఏర్పాటు చేసి, తమ హక్కుల కోసం పోరాడాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఆర్థిక ఆధారిత రిజర్వేషన్లను కేంద్రంగా చేసుకొని అగ్రవర్ణ పేరు రాజకీయ చైతన్యానికి కొత్త దిశగా సూచించబడు తుంది జాతి ఆధారిత రాజకీయాల స్థానంలో ఆర్థిక సమానత్వము సామాజిక ఐక్యత నిజమైన ప్రజాస్వామ్యానికి పిలుపు స్పష్టంగా వినిపించండి. అదే సమయంలో ప్రభుత్వం ఏ,బి,సి ఎకనామికల్లి బ్యాక్వర్డ్ క్లాసెస్ కోసం కింది సంస్థలను తక్షణం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈబిసి కార్పొరేషన్, మీ ఈబిసి సంక్షేమ శాఖ, స్టడీ సర్కిల్, హాస్టల్స్ పెట్టాలని ప్రభుత్వన్నీ డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి, ప్రచారా కార్యదర్శి రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ సున్నం చెరువు వద్ద హైడ్రా బాధితులతో

-కలిసి దీపావళి జరుపుకున్న కేటీఆర్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): దీపావళి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ డివిజన్‌లో గల సున్నం చెరువు వద్ద హైడ్రా బాధితులతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం దీపావళి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు, కార్పొరేటర్ రాజాదేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. స్థానికంగా ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ హైడ్రా బాధితులకు ధైర్యం చెప్పి వారి సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ రాములు, వెంకట్ రెడ్డి, రవి కుమార్, సాయి నందన్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్ యాదవ్, వెంకట్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# హాఫీజ్‌పేట్ సమీపంలో గుర్తు తెలియని పురుష మృతదేహం లభ్యం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీస్ స్టేషన్ లోని హాఫీజ్‌పేట్ జెన్పాక్ట్ కార్యాలయ సమీపంలో ఒక గుర్తు తెలియని పురుష మృతదేహం లభించింది. ఈ మృతదేహం అక్టోబర్ 19 న ఉదయం గుర్తించారు. మృతుడి వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్యగా ఉండవచ్చని పోలీసులు తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు పత్రాలు లభించలేదు. మృతదేహాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించగా, మియాపూర్ పోలీసులు అక్కడికి చేరుకుని శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడిని గుర్తించగలిగిన వారు లేదా అతని గురించి సమాచారం తెలిసిన వారు మియాపూర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించవలసిందిగా పోలీసు అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. సంప్రదించ వలసిన వారు, ఎస్.ఐ. మల్లేశం, మియాపూర్ పోలీస్ స్టేషన్.

# శేరిలింగంపల్లి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

-తెలియజేసిన..బోయిన మహేష్ యాదవ్




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దీపాల వెలుగులతో చీకట్లు పారిపోవాలి..మనసులలో ఆనంద కాంతులు నిండిపోవాలి.. టపాసుల శబ్దాలతో హర్షం వెల్లివిరియాలి.. సిరి సంపదలుసంతోషాలు మీ ఇంట తలదాల్చాలి, ఈ పవిత్ర దీపావళి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికీ హృదయ పూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను. జీవితం అంతా వెలుగులా ప్రకాశించాలని, చీకట్లను పారద్రోలి వెలుగులు నింపే ఈ దీపావళి మీ అందరి జీవితాలలో కూడా వెలుగుల నింపాలనీ ఆ కృష్ణ పరమాత్మునీ ప్రార్థిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియ జేస్తున్న అనుష మహేష్ యాదవ్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ హాఫీజ్ పేట్ డివిజన్

# ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జైపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు

-తెలియజేసిన బీసీ ఐక్యవేదిక నాయకులు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఎంబీసీ చైర్మన్ జెరిపాటి జైపాల్ నివాసంకి వెళ్ళి బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బృందంతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన భేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జెరిపాటి జైపాల్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలిచి సేవ చేయాలని కోరుకున్నారు. బీసీల అభ్యున్నతికి ఆయన నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్, బీసీ సంఘం యువ నాయకులు అందెల కుమార్ యాదవ్, శేరిలింగంపల్లి బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, సీనియర్ రిపోర్టర్ కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ గౌడ్, గోపి నగర్ బీసీ సంఘం అధ్యక్షులు సిరిపురం హరికృష్ణ చారి తదితరులు పాల్గొని జెరిపాటి జైపాల్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అంజయ్యనగర్, సిద్దిక్‌నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో

-ఘనంగా సదర్ ఉత్సవాలు..పాల్గొన్న బేరి రామచంద్ర యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అంజయ్యనగర్, సిద్దిక్‌నగర్ పరిధిలో యాదవ్ సంఘం అధ్యక్షుడు అప్పల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో యాదవ్ సమాజ పెద్దలు, కాలనీ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిసీఐకే వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, అంజన కుమార్ యాదవ్, శంకర్, అప్పల గణేష్ యాదవ్, అప్పల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని మహోత్సవ విజయానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..యాదవ సమాజ ఐక్యత, సాంప్రదాయ సదర్ ఉత్సవాల ప్రాధాన్యం గురించి తెలియజేసి, సమాజ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతి ఒక్కరు దీపావళి, సదర్ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.

# శేరిలింగంపల్లిలో హైడ్రా బాధితులతో దీపావళి సంబరాలలో

-కేటీఆర్ తో కలిసి పాల్గొన్న కొమిరిశెట్టి సాయిబాబా



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): దీపావళి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ సున్నం చెరువులో హైడ్రా బాధితులతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దీపావళి పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, జనగాం పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కూకట్ పల్లి, మాధవరం కృష్ణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితులకు ధైర్యం చెప్పి టిఆర్ఎస్ పార్టీ ప్రజల వెంటనే ఉంటుందని, త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరై పండుగ జరుపుకున్నారు.

# పోలీసుల సేవలు మరువలేనివి. - జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :విధి నిర్వహణలో భాగంగా సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు, నిరంతరం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోలీసులు చేస్తున్న సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గద్వాల పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, విజయుడుతో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనదేశంలోని లడక్, సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించిన చైనా సైనికుల ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు 1959 అక్టోబర్ 21న పంజాబ్ కు చెందిన డిఎస్పి కరం సింగ్ నేతృత్వంలోనే మన బలగాలు పోరాటం చేయగా పదిమంది జవాన్లు వీర మరణం పొందారన్నారు. వీరి త్యాగాలతో పాటు విధి నిర్వహణలో ఏటా కేంద్ర, రాష్ట్రాలకు చెందిన వివిధ పోలీస్ బలగాల వీర మరణాన్ని స్మరించుకుంటూ ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. వ్యక్తిగత జీవితం కన్నా సమాజ శ్రేయస్సు పరమావధిగా భావిస్తూ నిత్యం ప్రజా సేవలో మమేకమయ్యే పోలీసులు ఉన్నందునే మనమంతా ప్రశాంతంగా జీవించగలుగు తున్నామన్నారు. పండుగలు, ఇతర సెలవు రోజుల్లోనూ విధి నిర్వహనే కర్తవ్యం గా శ్రమించే పోలీసులు మనకెంతో గర్వకారణం అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా అసాంఘిక శక్తులతో ఎదురొడ్డి పోరాడే క్రమంలో ఎంతోమంది పోలీసుల ప్రాణ త్యాగాల వలన మన సమాజం స్వేచ్ఛ వాయువులు పీలుస్తోందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయం నుంచి ఇప్పటిదాకా దేశంలో 45 వేల మందికి పైగా వివిధ హోదాల్లో పనిచేస్తున్న పోలీసులు విధి నిర్వహణలో ప్రాణత్యాగాలు చేసినట్లు పేర్కొన్నారు. మన రాష్ట్రంలోనూ పలువురు ఎస్పీలు, వివిధ హోదాల్లో పనిచేసిన పోలీస్ అధికారులు తీవ్రవాదుల, అసాంఘిక శక్తుల తో పోరాడే క్రమంలో ప్రాణాలు కోల్పోయారన్నారు. వీరందరికీ జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయిన 191 మంది వివిధ బలగాల పోలీసుల పేర్లను అధికారులు చదివి వినిపించారు.అనంతరం పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు పుష్పగుచ్చాలు ఉంచి పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు డాగ్స్, భరోసా కేంద్రాల సేవలు, బీడీ టీం, ఆయుధ ప్రదర్శనలు, పోలీస్ కళాబృందాలు, మొబైల్ ఫోరెన్సిక్ వాహనాల పనితీరుపై ఏర్పాటుచేసిన ప్రదర్శనలను ముఖ్య అతిథులు, విద్యార్థులు తిలకించారు. ఇటీవల నిజాంబాద్ జిల్లాలో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ కలెక్టర్ బి. ఎం. సంతోష్ప్రమోద్ కుటుంబానికి అలంపూర్ ప్రాంతానికి చెందిన తిమ్మప్ప అనే వ్యక్తి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించి, చెక్కును కలెక్టర్ బి. ఎం. సంతోష్ కు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు పోలీసులు, పౌరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శంకర్, డిఎస్పి మొగిలయ్య, సిఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్



గట్టు, లోకల్ గైడ్:గట్టు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాన్ని సాధించేందుకు ఇప్పటి నుంచే పాఠాలను శ్రద్ధగా విని,అర్థం చేసుకుని క్రమశిక్షణతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ విద్యార్థులను ప్రేరేపించారు. మంగళవారం గట్టు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యి, విద్యార్థులకు మానవ అభివృద్ధి సూచిక, స్థూల జాతీయోత్పత్తి, రాజ్యాంగ ప్రస్తావన, పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాలు, ఆదాయం,సమానత్వం వంటి సాంఘిక శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలను వివరంగా వివరించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను అర్థం చేసుకుని సక్రమంగా చదవాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఫలితాలను సాధించాలన్నారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించి, అన్ని కంప్యూటర్లు సక్రమంగా పనిచేయాలని, ఒక వారంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు.వంటశాల పరిసరాలు, వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం, వారి ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్.



గట్టు, లోకల్ గైడ్ ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ వైద్య శాఖ అధికారులకు ఆదేశించారు. మంగళవారం గట్టు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితనం, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మార్గదర్శక సూచనలు ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో సహజ ప్రసవాల సంఖ్యను పెంచే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని, గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్, చెక్ అప్ వంద శాతం పూర్తిచేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై శ్రద్ధ చూపి,హై రిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి తగిన వైద్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్యూబర్క్లోసిస్,

మధుమేహం, రక్తపోటు స్క్రీనింగ్ టెస్టులు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఔట్ పేషెంట్,మరియు ఇన్ పేషెంట్ రోగులపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారికి మెరుగైన, సౌకర్యవంతమైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని ఆయన సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలోని స్టీరిలైజేషన్ రూమ్ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆసుపత్రిలోని అన్ని రిజిస్టర్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అందిస్తున్న సేవల రోగులు సంతృప్తికరంగా ఉన్నాయని తమ భావాలను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్య ప్రకాష్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను మాజీ మంత్రి హరీష్ రావుతో

-కలిసి సందర్శించిన..రవి యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను మాజీ మంత్రి హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మరబోయిన రవి యాదవ్ ఆయనతో కలిసి హాస్పిటల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ బస్తీలలోనే ప్రజలకు వైద్యం అందించాలనే సంకల్పంతో దేశంలో తొలిసారిగా బస్తీ దవాఖాన లను ప్రారంభించారు. బీఆర్ఎస్ హయాంలో 110 రకాల మందులు, 130 రకాల టెస్టులు ఉచితంగా అందించాం. కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఈ దవాఖానలకు సుస్తీ పట్టింది. సిబ్బందికి నెలలుగా జీతాలు రాక, రియాజెంట్లు,మందులు లేక పేదలు ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. బస్తీ దవాఖాన సిబ్బందికి వెంటనే జీతాలు విడుదల చేసి, అవసరమైన మందులు, టెస్టులు తిరిగి ఉచితంగా అందుబాటులో పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, వెంకటరెడ్డి, వెంకటాచారి, గడ్డం శ్రీనివాస్, కొండకల్ శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, బియ్య మలేష్ గౌడ్,పవన్, వాకిటి శంకర్, సురేష్ యాదవ్, రాంబాబు, శ్రీశైలం యాదవ్, జంగయ్య, కె రాజు చారి, శ్రీకాంత్ యాదవ్, రమేష్, సతీష్ గౌడ్, మున్నా, శివాజీ, వెంకట్, కృష్ణ, అల్లం, నర్సింహా, బాలరాజ్, శ్రీకాంత్ రెడ్డి, విక్రాంత్, ప్రవీణ్ యాదవ్, రాకేష్ యాదవ్, ఐలు మల్లయ్య, రజాక్, శశికళ, రామ దేవి, స్వరూప, దివ్య, నాగమణి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన

-సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ లో పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా మంగళవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మొహంతీ సైబరాబాద్ పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో అమర వీరుల స్మారక స్థూపానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. గార్డు ఆఫ్ ఆనర్ స్వీకరించి, రెండు నిమిషాల మౌనం పాటించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు సిబ్బంది పేర్లు ప్రకటించారు. అమరవీరుల వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు, విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు అధికారులు తెలిపారు. అమరుల స్మారకార్థం రోల్ కాల్ ఆఫ్ ఆనర్ నిర్వహించారు. అమరుల కుటుంబ సభ్యులను కమిషనర్ సన్మానించి శాలువాలు కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి, బాలానగర్ డీసీపీ కె.సురేష్ కుమార్, మాధాపూర్ డీసీపీ రితిరాజ్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, డీసీపీ (ఎస్బీ) బి. సాయిశ్రీ, డీసీపీ (క్రైమ్స్) ఎ. ముత్యం రెడ్డి, మహిళా, శిశు భద్రత డీసీపీ సృజనా కర్ణం, ట్రాఫిక్ డీసీపీలు సాయి మనోహర్, రంజన్ రతన్ కుమార్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ డీసీపీ సంజీవ, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆస్ఐలు, ఆర్ఎస్ఐలు, మంత్రివర్గ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**విపత్కర సమయాల్లో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమేపండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సహకారం మరువలేనిదిప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలిపోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, : లోకల్ గైడ్ :శాంతి భద్రతల సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం పోలీసు పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించిన పోలీసు



అమరవీరులకు ప్రతి ఒక్కరూ నివాళులు అర్పించాలని అన్నారు. ప్రభుత్వంలో ప్రతి శాఖ పని తీరులో పోలీస్ సహకారం సంపూర్ణంగా ఉంటుందని అన్నారు. భూ సేకరణ, ధాన్యం కొనుగోలు, ఎన్నికల నిర్వహణ, శాంతియుతంగా వేడుకలు జరగాలన్నా కూడా ప్రతి ఒక్క అంశంలో పోలీస్ సహకారం అవసరమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా యంత్రాంగానికి పోలీసులు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని అన్నారు. దీపావళి, హోళి, వినాయక నిమజ్జనం వంటి అనేక పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రతి పౌరులు పోలీసుల గొప్పతనం తెలుసుకోవాలని, కృతజ్ఞతగా ఉండాలని, కానిస్టేబుల్ నుంచి డీజీపి వరకు నేర నియంత్రణ కోసం పాటు పడుతారని అన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే 100 కు ఫోన్ చేస్తారని, అన్ని విపత్కర సమయాలలో మొదటగా స్పందించేది పోలీసులు మాత్రమే నని, 24 గంటల పాటు డ్యూటీలో ఉంటారని అన్నారు. పోలీసులు ప్రతిరోజు కుటుంబ సమయాన్ని త్యాగం చేస్తూ మన కోసం విధులు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిపట్ల మనం నిరంతరం గౌరవ భావంతో ఉండాలని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు శాంతి చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీసు కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 21 అక్టోబర్ 1959 లద్దాక్ ప్రాంతంలో దేశ సరిహద్దు కాపాడటంలో 10 మంది సిఆర్పిఎఫ్ సిబ్బంది చైనా సైనికులతో వీరోచితంగా పోరాడి మరణించారని, విధులలో ఉండి మరణించిన పోలీసుల త్యాగాలకు చిహ్నంగా మనం నేడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. గత సంవత్సర కాలంగా భారత దేశ వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడేందుకు 191 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రతి పోలీసు వ్యక్తికి దేశం మొదటి ప్రాధాన్యతగా ఉండాలని అన్నారు. డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ యూనిఫామ్ చాలా పెద్ద బాధ్యత అని, ప్రతి రోజు క్రిమినల్స్ తో పోరాటం, చాలా కష్టాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. సమాజంలో శాంతి భద్రతలు పకడ్బందీగా ఉండాలంటే పోలీసులు సరిగ్గా పని చేయాలని అన్నారు. పోలీసులు సరిగ్గా పనిచేస్తున్నారు అంటే దానికి వారి కుటుంబాలు కూడా చాలా సహకరిస్తున్నాయని తెలిపారు.అనంతరం విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు స్మారక స్థూపం వద్ద జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, అటవీశాఖ అధికారి పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించగా, పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి లు ప్రసాద రావు, రామానుజం, పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నది ..... రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల , గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**నేలపట్ల గ్రామ అభివృద్ధికి 6 కోట్ల 31 లక్షల నిధులు మంజూరు**

**ధర్మ తండా గ్రామ అభివృద్ధికి 5 కోట్ల 95 లక్షల నిధులు మంజూరు**






కూసుమంచి: లోకల్ గైడ్:కూసుమంచి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటపేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు 3 కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు.నేలపట్ల గ్రామంలో 34 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి 5 లక్షల రూపాయలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి 46 లక్షలతో అంతర్గం సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు.పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు.పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేలపట్ల గ్రామంలో 2 కోట్ల 75 లక్షలతో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు, ధర్మతండ గ్రామంలో 3 కోట్ల 75 లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకట్రామాపురం ఆర్ అండ్ బి రోడ్డు వరకు వయా ధర్మతండ బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు నేడు మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామాలలో నిర్మించబోయే బీటీ రోడ్ల వల్ల రైతులకు రోడ్ కనెక్టివిటీతో పంట కొనుగోలు కేంద్రాలకు తరలింపుకు వెసులుబాటు కలుగుతుందని, రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో ఇంజనీరింగ్ అధికారులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నార

## నార్సింగ్ లో ఘనంగా సదర్ ఉత్సవాలు

-పాల్గొన్న..బేరి రామచంద్ర యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): నార్సింగ్ వైస్ చైర్మన్ జి.వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ..యాదవుల ఐక్యతకు, సామాజిక సమానత్వానికి ప్రతీకగా సదర్ పండుగ నిలుస్తుందని అన్నారు. యాదవుల సంప్రదాయ వృత్తిని కాపాడుతూ, విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే, పశుసంపద ఆధారంగా జీవనం సాగించే యాదవులకు ప్రభుత్వం మరింత చేయూతనిస్తూ%అ% బంజరు భూములను మేత భూములుగా కేటాయించి, సబ్సిడీపై డెయిరీలు స్థాపించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు ఐలేష్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, తెల్లాపూర్ శేఖర్, శంషాబాద్ మిద్దెల తేజస్వి (తేజ) యాదవ్, అరుణ్, కృష్ణ యాదవ్, రాము యాదవ్, యాదవ సంఘ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఈ నెల 23న జాబ్ మేళా




గద్వాల, లోకల్ గైడ్ :జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న ఉదయం 11 నుండి 2 గంటల వరకు కలెక్టరేట్ నందు నిర్వహించ నున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనేనిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి, విద్యార్హత ఎస్ఎస్సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ కలిగి ఉండాలని అన్నారు, జాబ్ మేళాలో ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం కర్నూలు, గద్వాల, ఐజ లోని పుష్కల్ ఆగ్రోటిక్ లిమిటెడ్, బజాజ్ చేతక్ ఈ. వి. షో రూం కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక కోరారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సిటిజన్ సర్వే ఈనెల 25వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని ఓ ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటివరకు చేపట్టిన ఈ సర్వే ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుంచి వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారన్నారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25వ తేదీతో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు

## కేజీబీవీలో భోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- వర్ధన్నపేట విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్



వరంగల్ (లోకల్ గైడ్ ) : వర్ధన్నపేట కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వర్ధన్నపేట విద్యాశాఖ అధికారి మామూనూర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు ఆదేశాల మేరకు వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాలలో కుక్క కం హెల్పర్ -03(మహిళలు) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత 7 వ తరగతి చదివి ఉండాలని, 18 నుంచి 45 వయస్సు కలవారై ఉండాలన్నారు . అక్టోబర్ 25వ తేది వరకు దరఖాస్తులను వర్ధన్నపేట కేజీబీవీ పాఠశాలలో ( ఇల్లంద ) స్పెషల్ ఆఫీసర్ కరుణశ్రీ కి అందించాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9618513384 సంప్రదించాలని తెలిపారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



గట్టు. లోకల్ గైడ్ :గట్టు మండల కేంద్రంలోని కస్తూరిబా కళాశాలను మంగళవారం కలెక్టర్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు అందుతున్న బోధనలు, మధ్యాన్న భోజనం, వసతి సదుపాయాలు, తదితర అంశాలను పాటిశీలించారు. అధ్యాపకులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మంచి బోధనలందించాలని ఆదేశించారు. వంట గదులు, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పది పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించటం విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్థానిక పీహెచ్సీకి చేయూకున్నారు. అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వార్డులను పరిశీలించారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకుని సకాలంలో వైద్య చికిత్సలను అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్నయ్య, వైద్యధికారి సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు

- పాల్గొన్న దేవస్థానం చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్



ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో దీపావళి పండుగ సందర్భంగా సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ తెలిపారు . ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి దేవాలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. తదుపరి భక్తులు, దేవాలయ సిబ్బంది దేవాలయంలో దీపాలు వెలిగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్ శర్మ, అర్చకులు నందనం భాను ప్రసాద్, మధు శర్మ, శ్రీనివాస్, నరేష్ శర్మ, దేవేందర్, భక్తులు అర్చక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

- బీసీల ఆరాధ్యదైవం

మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ధ్వంసం చాలా బాధాకరం

- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్




వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ నగరంలో ఉర్సు దర్గా ప్రాంతంలోని ఆటో స్టాండ్ దగ్గర ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అర్ధరాత్రి ధ్వంసం చేసిన గుర్తుతెలియని దుండగులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసులను వరంగల్ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ విషయం తెలుసుకున్న వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు బాధ్యులన్నీ వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ ఘటనపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బీసీల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని పోలీసులను అటు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు.ఇదే ప్రాంతంలో ఇంతకు ముందు కూడా గుర్తు తెలియని వ్యక్తులు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేస్తే నూతన విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగింది.. మళ్ళీ ధ్వంసం చేయడం ఇదీ రెండో సారి. ఇప్పటికయినా సామాజిక విప్లవమూర్తి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి రక్షణ కల్పించి అర్ధరాత్రి వేళ ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి పోలీస్ అధికారులు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సి వస్తుందన్నారు. పదేపదే ఇలాంటి మహాత్ముల విగ్రహాలు కూల్చుతున్న అటు ప్రభుత్వం, ఇటు పోలీసులు చూసి చూడనట్టు వ్యవహరించి బీసీల ఆగ్రహానికి గురయ్యే పరిస్థితిని కొనితెచ్చుకోవద్దని ఇప్పటికైనా తక్షణమే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

## తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

ప్రజలకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు.



నిర్మల్ : లోకల్ గైడ్ :తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందజేశారని పేర్కొన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందని తెలిపారు. అనే వెబ్ సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు, సూచనలను పొందుపరచాలని అన్నారు. శక్తివంతమైన తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## గోపన్‌పల్లి వద్ద గుర్తు తెలియని మృతి చెందిన మహిళ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ మంగళవారం గోపన్‌పల్లి లోని అక్షా హాస్పిటల్ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం కనబడింది. సుమారు 70 సంవత్సరాల వయస్సు గల ఈ మహిళ భిక్షాటన చేసేవారిలా కనిపిస్తోంది. ఆకలితో మృతి చెందినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. ఈ మహిళను ఎవరైనా గుర్తించినట్లయితే, దయచేసి చందానగర్ పోలీస్ స్టేషన్‌ను, ఎస్‌హెచ్‌ఓ చందానగర్‌ను సంప్రదించగలరు. సంప్రదించ వలసిన ఫోన్ నంబర్లు: 9490617118, 8712663184

## బూర్గుల సుమన మరణం గ్రామానికి తీరని లోటు

మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామానికి చెందిన బూర్గుల సుమన మరణం బూర్గుల గ్రామానికి తీరని లోటని ఆమె సేవలు మరువలేనివి అని ఫరూక్ నగర్ మాజీ వైస్ ఎంపీపీ మౌనిక హరికృష్ణ గౌడ్ అన్నారు.. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిత్యం తాపత్రేయ పడే సుమన లేరనే వార్త జీర్ణించుకోలేకున్నామని, ఆమె సేవలు తరతరాలకు గుర్తుంటాయన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజా సేవే మార్గంగా జీవించి , మరణించిన తర్వాత కూడా సమాజానికి ఉపయోగ పడాలని తన శరీరాన్ని కోడా హాస్పిటల్ వీలు రాసిన మహోన్నతి వ్యక్తి సుమన అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి నివాసంలో ఉప ఎన్నికలపై సమావేశం

**హాజరైన ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,యల్ రమణ**

పాల్గొన్న ఎమ్మెల్యేలు లక్ష్మా రెడ్డి,

మర్రి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీలు నవీన్ రెడ్డి,యల్ రమణ,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి.ఈ సందర్భంగా సోమాజిగూడ డివిజన్లోని అన్ని పోలింగ్ భూతులలో ప్రచార కార్యక్రమాల ఏర్పాటు పై చర్చించి మాగంటి సున్నితమ్మకు సోమాజిగూడ డివిజన్లో అధిక మెజారిటీ అందించేలా కృషి చేయాలని చర్చించారు.

## ఘనంగా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో 4వ నెల అన్నప్రసాద వితరణ కార్యక్రమం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ కుమ్మరి సంఘం అధ్యక్షులు నడికూడ శ్రీశైలం తండ్రి, ఎల్లయ్యగారి జ్ఞానేశ్వర్ తండ్రి మరియు కుమ్మరిగూడెం సాయిబాబా తల్లి జ్ఞాపకార్థం ప్రతి అమావాస్య రోజున మొల్లమాంబ విగ్రహం ముందు ఎంపీడీఓ ఆఫీస్, షాద్ నగర్, హైదరాబాద్ రోడ్ లో అన్న దాన విక్రయం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో ఎంతో మంది ఆకలి తో బాధ పడే నిరుపేదలు పాల్గొని వాళ్ళ వాల ఆకలి తీర్చుకోవడం జరుగుతుంది . ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి కుమ్మరి సంఘం అధ్యక్షుల వారికి మరియు అన్నదాన కార్యక్రమానికి తోడ్పడుతున్న సంఘం నాయకులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రజలకు షాద్ నగర్ నియోజకవర్గం కుమ్మరి సంఘం తరుపున ధన్యవాదాలు తెలిపారు...

## సత్యనారాయణ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి

బీఆర్ఎస్ నాయకులు మురళీకృష్ణ యాదవ్

హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త నరేష్ గౌడ్ స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి బీఆర్ఎస్ నాయకులు వై. మురళీకృష్ణ యాదవ్ గారు హాజరై, స్వామి వారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కార్తీకమాసంలో ఈ వ్రతం నిర్వహించడం శుభప్రదమని అన్నారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహా, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు వీరేశం గుప్తా, బాలరాజు, బుగ్గకృష్ణ, రాము, ర్యాకల నర్సింలు, యాదయ్య, గోపాల్ గౌడ్, శివశంకర్, గుండు అశోక్, రాజు, కృష్ణ, గురు, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఇసుక వెతుకుటలో అధికారుల నిమగ్నం.

- రేగొండి వాగులో అధికారుల బిజీ బిజీ.- నీరు బందుకాగానే ఇసుక అనుమతి.- మైన్స్ ఏడి సత్యనారాయణ వెల్లడి.



లోకల్ గైడ్/ తాండూర్: ఇసుక కోసం వివిధ శాఖల అధికారులు మంగళవారం రేగొండి వాగులో నిమగ్నమయ్యారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు గత నాలుగు నెలల నుంచి ఇసుక కోసం ఎదురు చూస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులు రేగోండి, కొండాపూర్ వాగులలో ఇసుక కోసం వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా తాండూర్ మైన్స్ ఏడి సత్యనారాయణ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఎవరు అధైర్య పడొద్దు, వాగులో నీటి ప్రవాహం బంద్ కాగానే ఇసుకకు అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు. మొన్నటి వరకు భారీ వర్షాల నేపథ్యంలో వాగులోకి వెళ్ళాలి అంటే దారి కూడా సరిగ్గా లేదని అన్నారు.కావున కొద్దిరోజులు ఓపికతో ఉంటే, ఇసుక అనుమ తప్పకుండా ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జువాలజీ సత్యనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్, మండల తాసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ , మండల అభివృద్ధి అధికారి రథన్ సింగ్, అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్డబ్ల్యూఎస్, జువాలజీ ఆఫీసర్, మండల సర్వేయర్ మహేష్, మెన్స్ అండ్ జువెలరీ డిపార్ట్మెంట్ టిఏ, ఆర్ఐ సైమన్ , పంచాయతీ కార్యదర్శి , కొండాపూర్,రేగొండి గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## దేశ సరిహద్దులో సైనికుడు రాష్ట్ర భద్రతలో పోలీస్ ... ఇద్దరిదీ ఒకే త్యాగ పథం!

**పోలీస్ అమరవీరులను స్మరిస్తూ జ్యోతి ప్రజ్వలనం, శ్రద్ధాంజలి"**

**పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



నిర్మల్ : లోకల్ గైడ్ :పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా మంగళవారం నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమానికి లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ అమరవీరుల స్మారక స్థూపం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, అమరవీరులకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూదేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ నని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అక్టోబర్ 21 ప్రాముఖ్యతను వివరిస్తూ, 1959 చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇది. ఈ సమరంలో కొంత మంది పోలీసు లు అమరులయ్యారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలను స్మరించుకుందామని.దేశ సరిహద్దుల్లో సైనికులు అమరులైన రోజు ఇదని. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించారని అన్నారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్నదే అమరవీరుల దినం.వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమాన్ని మరియు వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను సర్వస్వం లభింపచేయడం, ఆయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళనిపోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది, ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు, ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే, పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేము, ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే, అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారన్నారు, దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అని అన్నారు.శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం, అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు.ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు. అనంతరం పోలీసు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ అమరవీరులకు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఒక్కొక్కరిగా వచ్చి అందరూ అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు.ఈ సంవత్సరం అమరులైన వారి పేర్లను/ రోల్ ఆఫ్ హానర్ ను అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి చదివారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐ లు, ఆర్.ఎస్ఐ లు, డీపీఓ సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సేవకురాలు, ప్రగతి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు బూర్గుల సుమన ఇక లేరు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం బూర్గుల గ్రామ మాజీ ఎంపీటీసీ మరియు సర్పంచ్ బూర్గుల సుమన అనారోగ్యంతో ఈ రోజు ఉదయం హైదరాబాద్ లో కన్నుమూశారు. ఈమె హైదరాబాద్ మొదటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు సోదరుడి కుమార్తె , బూర్గుల నరసింగరావు చెల్లెలు. ఈమె బూర్గుల గ్రామానికి ఒక సారి ఎంపీటీసీ గా మరియు సర్పంచ్ గా సేవలందించారు.. అంతే కాకుండా ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో తాను టీచర్ గా తన దగ్గర చదువుకున్న ఆ నాటి విద్యార్థుల సహకారం తో బూర్గులలో "ప్రగతి వెల్ఫేర్ అసోసియేషన్" ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నేడు ఈ అసోసియేషన్ అనేక గ్రామాలకు విస్తరించి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తుంది.. అంతేకాదు తాను చనిపోయినా తన శరీరం పదిమందికి ఉపయోగ పడాలని హాస్పిటల్ కి దానం చేస్తున్నట్లు వీలునామా రాసుకున్న గొప్ప వ్యక్తి. ఆమె లేని లోటు బూర్గుల గ్రామ ప్రజలతో పాటు చుట్టూ పక్కల ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## దేవాలయం చుట్టూ స్టీల్ ఫెన్సింగ్ కు 20వేల రూపాయలు అందించిన సమ్మిగౌడ్



కేసముద్రం మండలంలోకల్ గైడ్ : మహబూబాబాద్ జిల్లా ప్రతినిధిపెనుగొండ ఆటో యూనియన్ నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి సమ్మి గౌడ్ చిరువేరు విరాళం మత సామరస్యానికి ప్రతీకగా పెనుగొండ ఆటో యూనియన్మైసమ్మ తల్లి దీవెనలతో ప్రతి ఒక్కరూ క్షేమం: ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ కేసముద్రం గ్రామం పెనుగొండ ఆటో యూనియన్ మత సామరస్యానికి ప్రతీకగా, ఆటో డ్రైవర్లకు, ప్రయాణీకులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దీవిస్తూ మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఆటో కేంద్రం వద్ద ఉన్న మైసమ్మ తల్లిని చెట్టు కింద కొలిచేవారమని, అనంతరం ఆటో డ్రైవర్ల సహకారంతో రేకుల షెడ్డుతో నీడను ఏర్పాటు చేసినప్పటికీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ మైసమ్మ తల్లికి శాశ్వత ఆలయ నిర్మాణం చేపట్టాలని సంకల్పించి ఆటో డ్రైవర్లు, గ్రామ పెద్దలు, మండలం లోని ప్రజా ప్రతినిధుల సహకారాన్ని కోరామని తెలిపారు. అడగగానే స్పందించి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసే స్టీల్ ఫెన్సింగ్ కు మండల కాంగ్రెస్ నాయకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ..20 వేల ఆర్థిక సహాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..మామూలుగా ఆలయాలను హిందువులు మాత్రమే నిర్మిస్తారని కానీ అందుకు భిన్నంగా హిందు, ముస్లీం తేడాలు లేవని దేవుడు ఎవరికైనా ఒక్కరేనని విశ్వాసం వ్యక్తం చేస్తూ మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమని, అలాంటి వారితో నేను సైతం ఉండాలని, మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో తనకు భాగస్వామ్యం కల్పించిన పెనుగొండ ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, ఇతర సభ్యులకు సమ్మయ్య గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు షేక్ ఇమామ్ పాషా, తాటి వీరన్న,నాంచారి శ్రీను,ఈసాల లక్ష్మయ్య, కొండ బత్తుల నరేష్, దేవరపు వెంకన్న,తాటి ఉపేందర్,ముత్యం వెంకన్న బొమ్మర మల్లయ్య,షేక్ మదార్, తాటి కుమారస్వామి, షేక్ ఇమ్రాన్,షేక్ అమీర్, చిన్నబోయిన వీరన్న, పూణెం సంతోష్,కల్తీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోళ్లు పగడ్బందీగా చేపట్టాలి:

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ : లోకల్ గైడ్ : జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్లోని తన ఛాంబర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి కోత ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సన్న, దొడ్డు రకాల ధాన్యం కోసం వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ముందుగా పరిశీలించాలని, ప్రతి వేయింగ్ మిషన్కి తప్పనిసరిగా స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు గ్రామాల సమీపంలో ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యాలు కల్పించాలన్నారు. టార్పలిన్లు, గన్ని సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలని, లారీలు, కూలీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్ రూమ్ నంబర్ 9182958858ను సంప్రదించవచ్చని తెలిపారు.కొనుగోలు ఏజెన్సీల సిబ్బందికి తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, హార్వెస్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రోజువారీగా వరి ధాన్యం కొనుగోలు వివరాలను తమకు అందజేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా ఎంపికైన సబిరెడ్డి సుదీప్ రెడ్డిని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్.

వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్:వనపర్తి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన గ్రూప్-1 విజేత సబిరెడ్డి సుదీప్ రెడ్డి ఇటీవల వెలువడిన ఫలితాల్లో డీఎస్పీ హోదాకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సుదీప్ రెడ్డి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్. గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసు సేవ ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే సదవకాశం. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, క్రమశిక్షణతో, సేవాభావంతో ప్రజలకు సేవ చేయడం ద్వారానే నిజమైన గౌరవం లభిస్తుంది. పోలీసు అధికారిగా మీరు రాబోయే కాలంలో ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పి, శాఖకు గౌరవం తీసుకురావాలని కోరుకుంటున్నాను. అలాగే యువత కష్టపడి సాధించిన విజయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మనం చేసే ప్రతి నిర్ణయం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేస్తుంది కాబట్టి, బాధ్యతతో పని చేయాలి.మీ విజయాలు మరిన్ని యువతకు ప్రేరణగా నిలవాలని భవిష్యత్తు సేవల కోసం శుభాకాంక్షలు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, పోలీసు సిబ్బంది, మరియు సబిరెడ్డి సుదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలి

జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్........



వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 21:ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి ఏర్పాటు చేయబోయే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు బుధ, గురువారాల్లో ధాన్యం కొనుగోళ్లపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ ఆదేశించా మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ తన ఛాంబర్ లో పీపీసీల ఏర్పాటు, పీపీసీల ఇన్చార్జిలకు శిక్షణకు సంబంధించి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్ కు సంబంధించి ఏర్పాటు చేయబోయే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు ధాన్యం కొనుగోళ్లపై పకడ్బందీగా శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ ల ఆధ్వర్యంలో పీపీసీ ల ఇన్చార్జి లకు ఎఫ్ ఎ క్యూ ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని గుర్తించడం, తేమ శాతాన్ని నిర్ధారించడం, సన్న దొడ్డు రకాలను గుర్తించడం వంటి అంశాలపై సరైన అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అదనపు కలెక్టర్ పంట వచ్చే సమయానికి అనుకూలంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా గత సీజన్లో ఏర్పాటుచేసిన సన్న దొడ్డు ధాన్యం కేంద్రాల వివరాలను పరిశీలించి ఈసారి ఏర్పాటు చేయబోయే కేంద్రాలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, డి సి ఓ రాణి, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ధన, మాన ప్రాణ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం జిల్లా ఎస్పీ

రావుల గిరిధర్, ఐపీఎస్.,

వనపర్తి జిల్లాలోకల్ గైడ్ : తెలంగాణ గ్రేడ్ అక్టోబర్ 21దేశ సరిహద్దులో సైనికుడు - రాష్ట్ర భద్రతలో పోలీసు ఇద్దరిదీ ఒకే త్యాగ పథం!ప్రపంచమంత నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి పోలీస్ అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగ పోలీసు అమరుల త్యాగాన్నిస్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శలి“పోలీస్ ఫ్లాగ్ డే” ను పురస్కరించుకొని పోలీసు పరేడ్ మైదానంలో స్మృతి పరేడ్ నిర్వహించి, అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎస్పీలిదేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో, రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజా అవసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ, పోలీసు వ్యవస్థని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అన్నారు. వనపర్తి అక్టోబర్-21: మంగళవారం



జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ గౌరవ వందనం స్వీకరించి అమరుల పోలీసు కుటుంబ



సభ్యులు మరియు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎస్పీ అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు.1959 అక్టోబర్ 21వ తేదీన ఎస్సై, కరమ్ సింగ్ నాయకత్వం లోని భారత జవాన్లు ఈశాన్య లడక్ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో చైనా సైనిక దళాలు జరిపిన ఆకస్మిక దాడిలో 10 మంది భారత జవాన్లు వీరమరణం పొందారని, వీరి ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నట్లు తెలిపారు.అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31వ వరకు సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలో ఉన్న అన్ని పోలీసు స్టేషన్ల లో పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆన్లైన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, సాంకేతిక వినియోగం, ప్రజారక్షణ లో పోలీసుల సేవలు , ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ మొదలైన విషయాలను స్కూల్ పిల్లలకు తెలియజేయడం జరుగుతుంది. విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు, షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ, రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలి వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అసాంఘిక శక్తులతో పోరాడుతూ కార్యనిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందికి పేరు పేరునా నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ తామరగి మనకు, మన సమాజానికి శాంతిని స్థిరత్వాన్ని అభివృద్ధిని అందించిన మన సోదరులకు మరో గుర్తు చేసుకుంటూ వారికి జోహారులు . అనంతరం అమర పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో వారి సమస్యలు, సంక్షేమం గురించి ఎస్పీ ప్రత్యేకంగా చర్చించి వారికి అండగా ఉంటామని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు , డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునందన, వనపర్తి సీఐ, కృష్ణయ్య,, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## న్యూ బీసీఏం ప్రెస్ క్లబ్ కార్యదర్శి సాయి కౌశిక్ జన్మదిన వేడుక




భద్రాచలం : లోకల్ గైడ్ : భద్రాచలం టౌన్ న్యూ బీసీఏం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి భూక్యా సాయి కౌశిక్ జన్మదిన వేడుకను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్ సభ్యుల సమక్షంలో స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ సాయి కౌశిక్ నీ శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించారు. సభ్యులంతా కౌశిక్ కి కేక్ తినిపించి, ఆశీర్వదించారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ తన తోటి జర్నలిస్టు జన్మదిన వేడుకలను ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, మరెన్నో జన్మదిన వేడుకలు కౌశిక్ జరుపుకోవాలని అన్నారు. కౌశిక్ జర్నలిస్టు రంగంలో మంచి పేరు తెచ్చుకుని, ప్రజా ప్రతినిధులు, ప్రజలతో, అధికారులతో సమన్వయంతో ఉంటడమే కాకుండా అధికారులకు ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజాసమస్యలపై అధికారులకు చేరవేసి ప్రజల సమస్యలు తీర్చడంలో తోడ్పడుతున్నారని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులు జన్మదిన సందర్భంగా కౌశిక్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పీరం చెరువు లో విషాదం

చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో జారీ పడిన అమ్మమ్మ అమ్మమ్మను కాపాడటానికి వెళ్లిన మనవరాళ్లు నీళ్లలో మునిగిన పెద్దమనమరాలు మృతి, చెట్టు కొమ్మను పట్టుకొని బయటపడ్డ చిన్న మనుమరాలు



రంగారెడ్డి జిల్లా బ్యూరో,' (లోకల్ గైడ్ ): పీరం చెరువులో బట్టలు ఉతకడానికి ఇద్దరు మనవరాళ్ళతో వెళ్లి ఓ వృద్ధురాలు ప్రమాదవశాత్తు వృద్ధురాలు కాలుజారీ నీళ్లలో మునిగి మృతి చెందగా, ఆ అమ్మమ్మని కాపాడడానికి వెళ్లిన పెద్ద మనవరాలు సైతం చెరువులో మునిగి ప్రాణాలు కోల్పోగా, చిన్న మనవరాలు ఓ చెట్టును పట్టుకొని ప్రాణాలతో బయటపడింది. ఈ సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... గండిపేట మండలంలోని పీరంచెరువు జే ఎన్ ఎన్ యూ ఆర్ ఎం రాజీవ్ గృహకల్ప నివాసంలో నివాసం ఉండే యూసుఫ్ బి (60) పెద్ద మనవరాలు ఆయోష్మా (19), చిన్న మనవరాలు సఫియా (10) మంగళవారం ఉదయం సమీపంలోని పీరం చెరువు లో బట్టలు ఉతకడానికి వెళ్లారు. అయితే బట్టలుఅయితే బట్టలుఊతికే క్రమంలో యూసుఫ్ భీ కాలు జారీ నీళ్లలో మునిగి పోయింది. ఇదీ గమనించిన అయోష్మ అమ్మమ్మని కాపాడడానికి వెళ్లి ఇళ్లలో మునిగి ప్రాణాలు కోల్పోయింది. కళ్ళముందే అమ్మమ్మ అక్క చనిపోవడంతో సఫియా ఓ చెట్టును



పట్టుకుని బయటకు ప్రాణాలు కాపాడుకోంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు చెరువు లో నుంచి మృతదేహాలను వెలికి తీసి పోస్టుమార్టరం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి మాటున విధ్వంసం. మబ్బుగుట్టలు మాయం.. మాయం....మాయం....



వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 21: సంవత్సరన్నర కాలంగా జరుగుతున్న మట్టి దోపిడీ.... కోట్ల రూపాయల ప్రజాధనం లూటి.... అపే వారు లేరా?అవినీతిమయంగా మైనింగ్, రెవెన్యూ శాఖ.అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా” సతీష్ యాదవ్ ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, వనపర్తి లో పీర్ల గుట్ట వెనకాల మబ్బు



గుట్టలను మట్టి బకాసురులు మొత్తానికి.. మొత్తం దోచుకెళ్లారు, గత సంవత్సర కాలంగా పలు పత్రికలు వార్తలు రాస్తున్నా, ప్రజా సంఘాలు ఫిర్యాదు చేసినా... దున్నపోతుల మీద వర్షం పడ్డట్లు సంబంధిత అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదు, సరి కదా అభివృద్ధి కోసం అంటూ నీతులు వల్లిస్తున్నారు తప్ప... నీలువరించడం లేదు. మైనింగ్ ఏ.డి దాని రాయల్టీ ఎక్కడ కట్టారు ఎంత కట్టారో ప్రజలకు వివరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈరోజు కొందరు ప్రజలు తమ కాలనీలో వర్షంతో మట్టి రోడ్లు కొట్టుకుపోయాయి మట్టి కావాలి అని, రాయల్టీ ఎంత కట్టాలో చెప్పాలి అని అడిగితే రూల్స్ ఒప్పుకోవు అన్నారు. మరి దోపిడీ అయితుంది కదా అని మైనింగ్ డీ.డిని అడిగితే, రెవెన్యూ శాఖ పైకి నెపం నెట్టి ఫోన్ పెట్టేశారు. దీన్నిబట్టి లోలోపల లంచాలు తింటూ గుట్టలు మాయం చేస్తున్నారు తప్పితే, ప్రభుత్వ ఆదాయానికి మాత్రం గండి కొడుతున్నారు. లంచాలతో పాటు నెలకు టాంచన్ గా జీతాలు తీసుకుంటున్నారు తప్ప ఎవ్వరూ ఏ పని సక్రమంగా చేయడం లేదని తెలుస్తుంది. ఇందులో ఎమ్మార్వో గారిని పోలీసులను బాధ్యులను చేసి మాట్లాడుతున్న డిడి గారు. వారే సమాధానం చెప్పాలి.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన వర్ధన్నపేట పోలీసులు.

- దేశం కోసం సమాజం కోసం పోలీసులు చేస్తున్న నిస్వార్థ సేవను,అత్యున్నత త్యాగాన్ని గుర్తుచేసుకున్న ప్రజలు




వరంగల్ ( లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వర్ధన్నపేట పోలీస్ ల ఆధ్వర్యంలో అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానంద విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాండీల్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏసీపీ అంబటి నర్సయ్య మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణలను సైతం లెక్కచేయకుండా ప్రజలకోసం పోరాటం చేసి అమరులైన పోలీస్ అమరవీరుల ను గుర్తుచేసుకొని క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం,అందులో వివిధ సంఘాల నాయకులు,రాజకీయ పార్టీ నేతలు,విద్యార్థులు పాల్గొని పోలీస్ అమరవీరులను గుర్తుచేసుకోవడం



జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ, శ్రీనివాస్, ఎస్.ఐలు సాయిబాబు,రాజు,సిబ్బంది దామోదర్, యాకుబ్ పాషా,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం



వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 21:వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం పోలీసుల త్యాగాలు మర్చిపోలేకపోతున్నాం పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు సూచనలు సలహాలను పాటిస్తూ వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ సేవ కోసం ఎంతోమంది పోలీసులు ప్రాణం త్యాగాలు చేసిన సందర్భంగా అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల రాష్ట్రాల దినోత్సవం జరుపుకుంటున్నారని ఎన్నో దినోత్సవాలు వేడుకలు పండుగలు జరుపుకున్నప్పటికీ పోలీస్ అమరవీరుల దినోత్సవం ఒక ప్రత్యేకత ఒక చరిత్ర ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నేతృత్వంలో వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ వనపర్తి టౌన్ ఎస్ఐ హరిప్రసాద్ ,జలంధర్ రెడ్డి, ఈ కార్యక్రమానికి హాజరయ్యారని ప్రజల కోసం 24 గంటలు పని చేస్తున్న పోలీసుల సేవలను ప్రజలు గమనిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరిస్తూ సమాజంలోని అసాంఘిక శక్తులను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ఉచిత అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు యాపర్ల రాంరెడ్డి, మధు గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాహుల్, తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వృద్ధుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వృద్ధులకు వికలాంగులకు వితంతులకు చేయూత అందిస్తున్నామని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు, అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి పిలుపు అందుకొని ప్రతి ఒక్కరు చేయి చేయి కలుపుతూ ప్రజల సంరక్షణ కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మొబైల్ లూటీ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన మియాపూర్ పోలీసులు-ఏసిపి శ్రీనివాస్ కుమార్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ పోలీసులకు చిక్కిన మొబైల్ దొంగల ముఠాలోని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ముఠా మూడు కమిషనరేట్ల పరిధిలో 700కి పైగా మొబైల్ దొంగతనాలకు పాల్పడ్డారు. నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి, మొహమ్మద్ ఐజాజ్, మీర్జా ఫరూక్ బైగ్, సయ్యద్ సాజిద్, మొహ్ద్ ఆమర్, సయ్యద్ ఒమర్, అబ్దుల్ నవీద్, అందరు హైదరాబాద్ కు చెందినవారు. అక్టోబర్ 18న మియాపూర్ మెట్రో వద్ద ప్రయాణికుడి ఫోన్ లాక్కొని బెదిరించి పారిపోయారు. ఐజాజ్ నాయకత్వంలో గ్యాంగ్ ఆటోలో ప్రయాణికులుగా నటించి, ఫోన్లు లాక్కొని, వాటిని విక్రయించేవారు. 20 మొబైల్ ఫోన్లు, ఒక ఆటో, రెండు బైకులు, రు2.5 లక్షల నగదు. రిజిస్ట్రేషన్ లేని షేర్ ఆటోలలో ప్రయాణించవద్దని, అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. డీసీపీ రితి రాజ్, ఏసీపీ శ్రీనివాస్ కుమార్ పర్యవేక్షణలో ఎస్‌హెచ్ఓ శివ ప్రసాద్ నేతృత్వంలో క్రైమ్ స్టాఫ్ ఈ కేసును ఛేదించారు.

# దేశ సరిహద్దులో సైనికుడు,రాష్ట్ర భద్రతలో పోలీస్...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని వుండే ఒకే ఒక్క వ్యక్తి పోలీస్ అని వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు అన్నారు.పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరులను స్మరిస్తు జ్యోతి ప్రజ్వలనం,శ్రద్ధాంజలి ఘటించి వన్ టౌన్ పోలీసు ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు దేశ సరిహద్దు భద్రతలో సైనికుడు ఎంత కీలకమో,రాష్ట్ర భద్రతలో పోలీసు కూడా అంతే కీలకమని అన్నారు.పోలీసు అమరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజా అవసరాల కోసం,సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోను పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.1959 అక్టోబర్ 21న చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు అని,ఈ సమరంలో కొంత మంది పోలీసులు అమరులయ్యారని,విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ యోధుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది,ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదని,24గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే అని,పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని అన్నారు.ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే అని,ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే అని,అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారని,దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే,అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి,భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష పదవికి బండి ప్రభాకర్ అర్హుడు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా అధ్యక్ష పదవిని టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ కే ఇవ్వాలని బెల్లంపల్లి పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అదేవిధంగా కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.గత 20సంవత్సరాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి ఎనలేనిదని వారు పేర్కొన్నారు.పదవుల కోసం ఎంతోమంది పార్టీ ఫిరాయించినప్పటికీ ఆయన కాంగ్రెస్ పార్టీని వీడిన సందర్భాలు లేవని అంతేకాకుండా పార్టీ పెద్దలు ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శక్తివంచన లేకుండా ఆయన కృషి చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.అంతేకాకుండా బెల్లంపల్లి ఎమ్మెల్యే గెలుపుకు అహోరాత్రులు ఆయన పడిన కష్టం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు జిల్లాలోని ప్రతి ఒక్క కార్యకర్తకు తెలుసునని అన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటికీ నాయకులు కార్యకర్తలు అందరిని ఒకే తాటిపై నడిపించిన నాయకుడని అన్నారు.అందుకే డిసిసి జిల్లా అధ్యక్ష పదవికి ఆయనే అర్హులని ఈ విషయమై బెల్లంపల్లి ఎమ్మెల్యే కూడా కృషి చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో స్టేట్ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మన్ రాము నాయక్,24వ వార్డు మాజీ కౌన్సిలర్ దామెర శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జమ్మికుంట విజయ్,మాజీ కౌన్సిలర్ లు గోశిక రమేష్,గుజ్జ రవి,ఐఎన్టీయూసీ బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి సోకల శ్రీనివాస్,ఓబీసీ డిస్టిక్ కో చైర్మన్ బండి లక్ష్మణ్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అరకొండ మొండి,బ్లాక్ కాంగ్రెస్ సెక్రటరీ దాసరి రాజలింగు,జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వెంకట్ యాదవ్,పట్టణ మైనార్టీ నాయకులు మీర్జా ఖదీర్ బేగ్,పట్టణ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ సాయికుమార్ యాదవ్,కేశబోయిన అఖిల్,మాజీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎలుక ఆకాష్,కాంగ్రెస్ నాయకులు గద్దల కుమార్,నాగనవేణి ఐలయ్య,నాగనవేణి చంద్రయ్య,ఎండి సలీం,కృష్ణమూర్తి, రాజయ్య,మాచర్ల గట్టయ్య,నాగనవేని నరేష్,ఎలకుర్తి వెంకటేష్,అమ్ముల శ్రీనివాస్,మాచర్ల శ్రావణ్,మాచర్ల సన్నీ,మాచర్ల బబ్లు,జహంగీర్,మహంకాళి బాపు,గదేశీ కమల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత స్థితికి చేరాలంటే లక్ష్యంతో చదవాలి వనవాసీ గౌరవ సలహాదారులు బీవీఎస్ఎల్



చర్ల : లోకల్ గైడ్ :విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంపొందించు కొంటూ చదువులలో రాణించాలని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం గౌరవ సలహాదారులు, ప్రభుత్వ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీవీఎస్ఎల్ నరసింహారావు అన్నారు. హైదరాబాద్ వాస్తవ్యులు పట్నాల జానకిరాం – మల్లీశ్వరి కుమారుడు వంశీ ఫణీంద్ర – నవ్యశ్రీ, మనవడు విరాజ్ కార్తికేయ ల అమ్మమ్మ, స్వర్గీయ గరిగ తాతయ్య సతీమణి గరిక సత్తెమ్మ వర్ధంతి సందర్భంగా విద్యార్థి నిలయంకు క్వింటా బియ్యం, దీపావళి పర్వదినం సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల కూరలతో భోజన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బివిఎస్ఎల్ నర్సింహారావు మాట్లాడారు. నిలయ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి కావాల్సిన సౌకర్యాలను దాతల ద్వారా సమకూర్చడం అభినందనీయమని అన్నారు. ఇదే విధంగా విద్యార్థుల చదువులను గమనిస్తూ ఉపాధ్యాయులతో చర్చించి ఉత్తమ విద్య అందేలా కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు. ఇలా చేసినపుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అంది వారు ఉన్నత స్థితికి చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. హైదరాబాద్ లో స్థిరపడినా జానకిరాం – మల్లీశ్వరి దంపతులు ప్రతి ఏటా ఇక్కడి విద్యార్థులకు వితరణ అందచేస్తుండటం అభినందనీయని అన్నారు. ఇటువంటి వారు మరింత మంది ముందుకు వచ్చి విద్యార్థుల చదువులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. నిలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మల్లాది వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రవర్తన సరిగా ఉంటే ఎదుటి వారు సహాయం అందిస్తారన్న విషయం వనవాసీ విద్యార్థులను గమనిస్తే తెలుస్తుందన్నారు. వీరి క్రమశిక్షణ, అద్భుతంగా శ్లోకాలను పఠించే తీరుని గుర్తించిన దాతలు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడం హర్షనీయమని, దాతల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులు చదువులపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వకంగా ఉండి విద్యార్థి నిలయంకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. నిలయ కమిటీ అధ్యక్షులు తాటి పాపారావు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులకు చదువులతో పాటు సంస్కారం ఉందన్న విషయాన్ని గమనించిన దాతలు పెద్ద ఎత్తున ముందుకు రావడం గర్వకారణంగా ఉందన్నారు. ఇదే తీరును కొనసాగిస్తూ నిలయ కమిటీతో పాటు వసతి గృహంకు పేరుతీసుకు రావాలని కోరారు. వనవాసీ జిల్లా సంఘటనా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ జీవితంలో వెలుగులు రావాలంటే చదువులు ముఖ్యమని, ఎంతో శ్రమించి చదివిస్తున్న తల్లిదండ్రుల రుణం తీర్చాలంటే కష్టపడి చదివి జీవితంలో స్థిరపడాలని అన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ దేశ వ్యాపితంగా గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు పని చేస్తోందన్నారు. దేశ వ్యాపితంగా గిరిజన విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో అనేక వసతి గృహాలను నెలకొల్పిందన్నారు. ఇక్కడి విద్యార్థుల ప్రవర్తన, నిలయ కమిటీ కృషి ఫలితంగా చర్ల విద్యార్థి నిలయం రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్నదని తెలిపారు. ఈ స్థానం నిలబెట్టుకునేందుకు విద్యార్థులు, కమిటి సభ్యులు నిరంతరం కృషిచేయాలని విజ్ఞప్తి చేసారు. విద్యార్థుల చదువులకు సహకరిస్తున్న జానకిరాం – మల్లీశ్వరి దంపతులకు కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, సహ కార్యదర్శి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, బేబిరాణి, లవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా డి.ఎస్ఆర్.కె. ప్రసాద్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ సంఘసేవకులు, ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి.ఎస్ఆర్.కె.ప్రసాద్ జన్మదిన వేడుకలు మియాపూర్ డివిజన్‌లోని ఎస్ఆర్ ఎస్టేట్స్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికేపూడి గాంధీ ప్రధాన అతిథిగా హాజరై కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించారు.ప్రసాద్ ఫౌండేషన్ టీం సభ్యులు, అభిమానులు భారీ ర్యాలీగా పాల్గొని భాణసంచాలు పేల్చి స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సీనియర్ నాయకులు మువ్వా సత్యనారాయణ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, బండారి మోహన్ ముదిరాజ్, ఎం.గంగాధర రావు, మహేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు ప్రసాద్‌కు పూలబొకేలు, మొక్కలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో లంకల దీపక్‌రెడ్డి

-నామినేషన్‌లో మియాపూర్..బీజేపీ నేతలు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి నామినేషన్ పత్రాలు మంగళవారం దాఖలు చేశారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి బీజేపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చి ఊరేగింపుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, పార్నంది నాగులు, జై శ్రీను, కొంచం శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీని అడ్డుకుందాం, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..వి.జగదీశ్వర్ గౌడ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం రాహుల్ గాంధీ పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని రక్షించడం, ఓట్ చోరీని అడ్డుకోవడం అత్యంత ముఖ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. సిఎం ఏ.రేవంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వోట్ చోరీ అవగాహన కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. అనంతరం, వోట్ చోరీ అవగాహన పత్రాలను వి.జగదీశ్వర్ గౌడ్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్, వంశీ, గోకినేపల్లి రమేష్, రత్నా చారి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంకర్లను సన్మానించిన ఎమ్మెల్యే నాయిని..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): (మంగళవారం )ఇటీవల తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టి జి పి ఎస్ సి ) విడుదల చేసిన గ్రూప్-1 ఫలితాల్లో హనుమకొండ జిల్లాకు గర్వకారణంగా నిలిచిన అభ్యర్థులను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రూప్-1లో ప్రతిభను చాటిన బండారి అన్వేష్ ( డి ఎస్ పి), సంఘాల జశ్వంత్ రాజ్ ( డి ఎస్ పి), పోతరాజు పవన్ (మునిసిపల్ కమిషనర్) లను ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం



ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు చెందిన మేధావులు అత్యున్నత పోటీ పరీక్షల్లో విజయం సాధించడం గర్వకారణం.ఇది యువతకి స్ఫూర్తిదాయకం. భవిష్యత్ లో యువతి యువకులు ప్రభుత్వ పోటీ పరీక్షలలో నియోజకవర్గం నుంచి విజయం సాధించాలని అభిలాషించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యువతకు అవకాశాలు విస్తరిస్తున్నాయి. ఉద్యోగ నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందుకోవడం మరింత గౌరవమైన విషయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.పేద ప్రజలకు న్యాయం అందేలా,సమాజ అభివృద్ధికి పాటు పడాలని ఆకాంక్షించారు.

# ఘనంగా సదరు ఉత్సవాలు...



లోకల్ గైడ్ : హైదరాబాద్ ఎలామేలా నరసింహ ఆదివారంలో సదరుసాలు ఘనంగా జరిగాయి మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లోని సదరుసాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే ఈ సంవత్సరం కూడా సదరు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వాళ్ళు తెలిపారు. మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊరు గుడిని దర్శించుకొని అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు సన్నాసులో పాల్గొని తప్పకుండా విజయా సాధిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ, ప్రవీణ్,సాయి, భాజ్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్మృతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పోలీస్ విభాగం..

పోలీస్ అమరవీరులకు

నివాళులర్పించిన ఎమ్మెల్యేలు నాయిని,నాగరాజు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మంగళవారం రోజు పోలీస్ స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్య శారద, వరంగల్ నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన, అమరులైన పోలీస్ అధికారులకు నివాళులు అర్పించగా,



అమరవీరుల కుటుంబాలను గౌరవిస్తూ వారికి బహుమతులు అందజేశారు.అనంతరం పోలీస్ హెడ్‌క్వార్టర్ నుంచి అశోక జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇవి శ్రీనివాస్ రావు,పోలీస్ ఉన్నతాధికారులు,అమరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక డంప్ ఏర్పాటు**

**లబ్ధిదారులకు సకాలంలో ఇండ్ల బిల్లులు అందించేలా చర్యలు**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభ్యతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం: లోకల్ గైడ్:ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభ్యతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక సమస్య కారణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆలస్యం అవుతుందని, ఈ సమస్య పరిష్కారం కోసం ముదిగొండ మండలం నుంచి ఇసుక స్టాక్ తెప్పించి చింతకాని, బోనకల్ మండలాల్లో ఇసుక డంప్ ఏర్పాటు చేసి ఇంటి నిర్మాణానికి ఎక్కడ ఎటువంటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇసుక సరఫరాలో మండల స్థాయిలో ఉన్న సమస్యలను తహసిల్దార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి పరిష్కరించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి



నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ లు, హౌసింగ్ ఏఈ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

బుధవారం -22- అక్టోబర్,- 2025

# చదువు ఒక్కటే జీవితాన్ని మార్చేది..

దేవరకద్ర ఎస్ఐ బి. నాగన్న



దేవరకద్ర : దేవరకద్ర మండల పరిధిలోని వెంకటయపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జడ్చర్లలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో 30 పథకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమంలో ఎస్ఐ నాగన్న పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చదువు ఒక్కటే జీవితాన్ని మారుస్తుంది. కావున విద్యార్థులు ఫోన్లు,సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబడుచాలని అన్నారు. అనంతరం గ్రామీణ గ్రంథాలయాన్ని సందర్శించారు. ప్రతి ఊరిలో ఇలాంటి గ్రంథాలయం ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు రామాంజనేయులు, గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యునిగా పవన్ కుమార్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక..


Page 2 of 2

G.C. Members:
Malka Komuraiah
Yennam Srinivas Reddy
Devaki Vasudeva Rao
G Srinivas
G. Premender Reddy
P Vishnuvardhan Reddy
T. Amarnath Reddy
Dr. M. Ram Reddy
Dokur Pavan Kumar
B. Radhika Devi
Dr. Praveen Paladugu
Kapilavai Ravinder

Zonal Committee:
T. Jayapal - East Zone
P. Narotham Reddy - North Zone
Syed Nayeem - West Zone
M. Mahender Reddy- Central Zone
GK. Prem Kumar - South Zone

Technical Committee:
Parvez Hasan Abbas
M. Mounika
Chitharanjan Bennur

Coaches Committee:
P. Krishna Reddy
J. Raja Shekhar Reddy
Kavali Venkanna
V. Vinoda
V Sudhakar

Media Committee:
E. Varun Reddy
Gourav Sharma
Basetty Maniketh

Grounds & Tournaments Committee:
G Vivekananda Reddy
B. Anusha
G. Mohan Reddy
N. Ram Reddy
P. Narsing Rao

Yours Sincerely,

దేవరకద్ర తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యునిగా పాలమూరు పార్లమెంటు బిజెపి కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల దేవరకద్ర నియోజకవర్గంలోని బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మంగళవారం ఒక పట్టణంలో హ ర్షం ప్రకటించారు.

# ఆనందోత్సవాల మధ్య దీపావళి సంబరాలు..



దేవరకద్ర దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారము మంగళవారము ఆనందోత్సవాల మధ్య ప్రజలు పిల్లలు మహిళలు దీపావళి సంబరాల కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా మహిళలు ఇంటిని శుభ్రం చేసుకుని తల స్నానాలు చేసుకొని కొత్త బట్టలు ధరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఇంటి ముందు రంగురంగులతో ముగ్గులు అలంకరించి వాటిపై దీపాలను వెలిగించారు. మహిళలు పిల్లలు దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చారు. వ్యాపారస్తులు వారి వారి దుకాణాలలో లక్ష్మీ పూజ కార్యక్రమం నిర్వహించారు. కటిక చీకట్లో వెలుగుల పంటలు చిరు దివ్వెల లో పువ్వుల నవ్వులు, అజ్ఞాన పు తిమిరం తొలగిస్తూ జ్ఞాన జ్యోతుల పసిడి కాంతుల పండుగ దీపాలు పండుగ, చిచ్చుబుడ్ల కాంతుల్లో చిన్నారుల వెలుగులు , కాకర వత్తుల నవ్వుల్లో ఆనందపు సి రులు అదే మన దీపావళి పండుగ, ఆకాశానికి పాకిన వెలుగుల రాకెట్లు అంతరిక్షంలో వీర జిమ్మే కాంతులు నింగిని జయించిన మానవ శాస్త్రాలు ప్రగతికి మార్గం చూపే దీపావళి జ్యోతులు, మొత్తం మీద దీపావళి పండుగ ను ప్రజలు బాగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా వారు వారి వారి వాహనాలు కూడా పూజా కార్యక్రమాలు జరుపుకున్నారు.

# పెద్ద రాజమూర్ లో ఘనంగా దీపావళి వేడుకలు..



దేవరకద్ర మండల పరిధిలోని పెద్ద రాజముర్ గ్రామంలో సోమవారం మంగళవారం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు తమ ఇళ్ళ ముందు దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు యువకులు యువకులు బాణాసంచా కాల్చుతు సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# నేటి నుంచి కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు..

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు..



దేవరకద్ర తెలంగాణ రాష్ట్రంలో పేదల ఇలవెలుపు గా పేరుగాంచిన కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుంచి వచ్చేనెల 7 వరకు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కార్యనిర్మాణ అధికారి మదనేశ్వర్ రెడ్డి, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల పరిధిలోని అమలాపురం గ్రామ సమీపంలో ఉన్న కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలు కొరకై అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. బ్రహ్మసాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుగాను అన్ని విధాలా చర్యలు చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. 22న స్వామి వారి కళ్యాణోత్సవం, 26న స్వామి వారి అలంకరణ, 28న స్వామివారి ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం, జరుగుతుందని వారు చెప్పారు. ఉద్దాల కార్యక్రమానికి మంత్రులు ఎమ్మెల్యేలు కావచ్చని వారు తెలిపారు. అందుకోసం పోలీస్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు చెప్పారు. జిల్లా నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా స్వామివారి దర్శనం కోసం భక్తులు కురుమూర్తి బ్రహ్మోత్సవాలకు హాజరు అవుతారని వారు చెప్పారు. వారం రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుగుతాయని వారు తెలిపారు.

# నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ అండ: కూన శ్రీశైలం గౌడ్

ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున పంపిణీ



కుత్బుల్లాపూర్ మండల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నిరుపేదలకు పెద్ద అండగా మారిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపుర్‌నగర్‌లో తన నివాసం వద్ద అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు లబ్ధిదారులకు ఆయన నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందిన ఎడిగికొట్ల మాధురి, కట్టుల మార్కండయ్య గతంలో మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి, వారికి ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను శ్రీశైలం గౌడ్ అందజేశారు.'ప్రజా పాలన'తో పేదలకు ప్రయోజనంఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజా పాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని కొనియాడారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహ చొరవతో కార్పొరేట్ రంగంలో వైద్యం అందడం, ఆ వైద్య ఖర్చులను సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.?అనంతరం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేద ప్రజలు సైతం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదయ్, రఘు గౌడ్, చోటు, యాదగిరి, సురేష్, విజయ్, రవి లబ్ధిదారులు, నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే లు..



దేవరకద్ర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంగళవారము వారి నివాసంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, దీపావళి పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు, తదుపరి సీఎంకు ఒక బొ కేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. వారి వెంట ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# బడికి వెళదామంటే భయం భయం... వీధుల వెంట ఎక్కడ చూసినా కుక్కలు,పందులు...

శంకరపట్నం మండలంలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఆందోళన...



కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు భయంతో వణికిపోతున్నారు. బడికి వెళ్లాలంటే వీధి కుక్కలు, పందుల భయం పట్టేస్తోంది. పాఠశాల ఆవరణలో గుంపులు గుంపులుగా తిరుగుతున్న పందులు, కుక్కలు ఎప్పుడు ఎవరిని కరుస్తాయో తెలియక విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. దీంతో పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంటికే పరిమితం చేస్తున్నారు."ఇంత పెద్ద పాఠశాల చుట్టూ కుక్కల పందుల రాజ్యం ఉంటే ఎలా? పిల్లల ప్రాణాలు ప్రమాదంలో ఉంటున్నాయి!" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ వారు ఈ పరిస్థితిని పట్టించుకోకపోవడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు ఆడుకునే క్రీడా మైదానంలో కూడా కుక్కలు తిరుగుతుండడంతో విద్యార్థుల్లో భయం మరింత పెరిగింది. వైద్యులు హెచ్చరిస్తూ ం "కుక్కలు కరిస్తే రేబిస్, మెదడువాపు, లెప్టోస్పైరోసిస్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం ఉంది" అని సూచిస్తున్నారు. పిల్లల భద్రత కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులను కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి.. మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు..



దేవరకద్ర విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు కోరారు. మంగళవారం మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామ శివారులో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు సంబంధించి మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులను విద్యా వైద్యం మరియు ఆహారం రుచుల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. భోజనం మంచిగానే ఉన్నదని విద్యార్థులు కమిషనర్ కు తెలిపారు. ఆయన వెంట ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి టపాసులు కొనదామని వెళితే బండి చోరీ!



సత్తుపల్లిఆర్సీ/ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణ శివారు కొత్త నారాయణ పురంలోని ఫైర్ వర్క్స్ వద్ద టపాసులు కోసం వెళ్లిన ఓ వ్యక్తి బండిని దర్జాగా చోరీ చేసిన బైక్ దొంగ పేరువంచ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గ్లామర్ బైక్ పై వినాయక ఫైర్ వర్క్స్ లో దీపావళి సామాను కొనుగోలు చేసి తిరిగి వెళ్లేందుకు పార్కింగ్ చేసిన చోట బండి కనబడకపోవడంతో బిత్తరపోయి ఫైర్ వర్క్స్ వారి సిసి ఫుటేజ్ లో గమనించగా టోపీ పెట్టుకున్న అగంతకుడు దర్జాగా బండిని వేసుకొని వెళ్లడం కనిపించడంతో ఖంగుతిని లబోదిబోమంటూ పోలీస్ స్టేషన్ కి పరిగెత్తాడు కల్లూరులో దీపావళి సామాన్లు నడిపేందుకు పర్మిషన్లు తెచ్చుకొని విక్రయిస్తున్న రిటైల్



దుకాణదారులకు 365 రోజులు హోల్సేల్ గా విక్రయించే వినాయక ఫైర్ వర్క్స్ షాప్ దెబ్బకు లాభాలు కాదు... అసలు వస్తే చాలు రా బాబు అని దిగాలయ్యారు.. హోల్ సేల్ పేరుతో రిటైల్ గా కూడా దీపావళి సామాన్లు అందించడంతో జనాలు క్యూ కట్టారు. రిటైల్ ధరలతోనే విక్రయిస్తున్న గమనించని కొనుగోలుదారులు ఎగబడి కొనుగోలు చేస్తుండటంతో రద్దీ ఏర్పడింది ఇదే అదునుగా భావించిన చోరకళాకారుడు తన చోర నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ బైక్ చోరీ చేసి హాయిగా పరారయ్యాడు ప్రధాన రహదారిపై గృహాలకు,పెట్రోల్ బంకు కు, గుడికి అతి సమీపంలో ఉన్న వినాయక ఫైర్ వర్క్స్ కు 365 రోజులు హోల్ సేల్ వ్యాపారం చేసేందుకు ఏ విధంగా అధికారులు అనుమతి ఇచ్చారని ప్రశ్నిస్తూ అధికారులు ఇప్పటికైనా పునరాలోచించి పేలుడు స్వభావం కలిగిన టపాసులు విక్రయించే వినాయక ఫైర్ వర్క్స్ ను ఈ ప్రదేశం నుండి తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడిని అభినందించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్...



గొల్లపల్లి, :జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం, స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న డి.మల్లేష్ బొటనీ విభాగం లో ఇథనోమెడిసినల్ ప్లాంట్స్ పై పరిశోధన చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మరియు జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ పాల్గొన్నారు.

# ఒకే బస్సు రెండు రేట్లు! హాస్యంగా వెలుగులోకి వచ్చిన ఆర్టీసీ టికెట్ బాగోతం


T.S.R.T.C.,
No. E1/118/(2)/2025-HSBD

O/o the Depot Manager,
Husnabad, Dt:19.08.2025.

To,

The President,
Karimnagar Consumer's Council,
Mukurampaura, Karimnagar.

Sir,

Sub:- COMPLAINT - Complaint lodged by a commuter by name Singu Laximinarayan, R/o Chinthakunta, Karimnagar (Contact No.9908612839), regarding an Unjustified variation in ticket fare for the same route withing a short Span o f Two days, Submission of Reply-Reg.

Ref:- Thota Arun Kumar, President Karimnagar Consumer Council Letter Dated:11.08.2025.

*****

It is to submit that on Dt. 16.07.2025 the fare for Palley Velugu service from Karimnagar to Varicole was charged for Rs.50/- vide ticket No. AO-4624 through I-TIM and again on 18.07.2025 for the same route i.e.Karimnagar to Varicole was charged Rs. 60/- vide Ticket No. TNC-50953 through TIM erroneously.

In this connection it is to submit that due to some technical problem issue arises in TIM the ticket Fare was get printed erroneously as Rs.60/-. For the Distance from Karimnagar to Varicole instead of Rs.50/- and when the issue came to the notice of service conductor he immediately intimated to Higher authorities regarding the problem arises in the TIM and in meantime the problem was get rectified and issued proper ticket to the commuters.

Hence inconvenience caused is regretted and it will be not reapeated in future please.

Thanking you sir,

Your's Sincerely

DEPOT MANAGER,



.):హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులో చోటుచేసుకున్న టికెట్ గందరగోళం ఇప్పుడు నవ్వు తెప్పిస్తోంది. కరీంనగర్ నుండి వరికోలు వరకు ప్రయాణించిన లక్ష్మీనారాయణ అనే ప్రయాణికుడు ఒకసారి టికెట్ తీసుకోగా రూ.50 వసూలు చేశారు. అదే రోజు అదే బస్సులో తిరిగి ప్రయాణించగా ఈసారి మాత్రం రూ.60 వసూలు చేశారు.ఇది గమనించిన ప్రయాణికుడు కండక్టర్‌ను వివరణ కోరగా, "నాకేం తెలియదు" అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. టికెట్‌పై తేదీ సరిగా ముద్రించకపోవడమే కాకుండా, ధరలో తేడా రావడం ప్రయాణికులలో ఆగ్రహం రేపింది.దీంతో లక్ష్మీనారాయణ టికెట్‌ను ఆధారంగా తీసుకుని కరీంనగర్ డిపో మేనేజర్‌కు, ఆర్‌ఎం కార్యాలయానికి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు పంపించారు. ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆయన వినియోగదారుల మండలిని ఆశ్రయించారు.వినియోగదారుల మండలి అంశాన్ని పరిశీలించి, ఆర్టీసీ అధికారులను వివరణ కోరడంతో, వారు "సాంకేతిక లోపం సవరించుకుంటున్నాము" అని సమాధానం ఇచ్చారు.ప్రయాణికుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "ప్రతి పౌరుడు సామాజిక దృక్పథంతో వ్యవహరించి, తప్పును నిరూపించే ధైర్యం కలిగి ఉండాలి" అని తెలిపారు.

# శాంతియుత సమాజ నిర్మాణమే పోలీసుల లక్ష్యం...

సమాజానికి పోలీసుల సేవలు

చిరస్మరనీయం - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




శాంతియుత సమాజ నిర్మాణమే లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తూ ఎందరో పోలీసులు అమరులయ్యారని వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ ప్రతీయేటా అక్టోబర్ 21న పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుటున్నామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విధి నిర్వహణలో దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ పోలీస్ ఫ్లాగ్ డేను జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్,పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనం సమాజంలోశాంతియుతంగా,ప్రశాంతంగా జీవిస్తున్నామంటే బోర్డర్స్‌లో పనిచేస్తున్న సైనికులు గాని, సమాజంలో 24 గంటల పనిచేస్తున్న పోలీసు వారే కారణమన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజావసరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు.



కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థుతులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు, సీఐ లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అమరులైన పోలీసుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ
www.localguidenews.com
బుధవారం -22- అక్టోబర్,- 2025

# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన నూతనంగా నిర్మిస్తున్నఅంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు.అలాగే15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను పరిశీలించిన కలెక్టర్. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాయికల్ మండలంలోని సింగరావుపేట, శ్రీరాం నగర్, ఇటిక్యాల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ,మరియు హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరావుపేట్ లోని ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణ పనులు మొదలు పెట్టని వారు ఉన్నట్లయితే వారిని వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు.గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఎన్ని గ్రౌండ్లింగ్ వరకు వచ్చాయని ఎన్ని స్లాబ్ దశకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్, ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.శ్రీరాం నగర్ లోని అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరై నూతనంగా నిర్మిస్తున్న పనులను పరిశీలించారు.అంగన్వాడీ, గ్రామ పంచాయతీ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదేవిధంగా త్వరగా పనులు పూర్తిచేయాలనీ అధికారాలకు సూచించారు.15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులను పరిశీలించారు.నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ అదేవిధంగా నాణ్యతలోపం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు.నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, ఈఈపిఆర్ లక్ష్మణ్ రావు,జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్, ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు తదితరులు ఉన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి బయలుదేరనున్న ఎంఏ సలీం

**-జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే బరిలోకి మాగంటి సునీత.**

**-మాగంటి సునీత - శ్రీ,శే, గోపినాథ్ కు మద్దతుగా ప్రచారానికి వెళ్తాను.**

**-గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి పతకాలపై ప్రజలకు క్లుప్తంగా వివరిస్తాను.**

**-సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ సలీం.**




సిర్పూరు:/కొమరంభీం (ఆసిఫాబాద్) జిల్లా కాగజ్ నగర్ డివిజన్ లోని సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ సలీం మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నికలు జరగనున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి తరపునుండి మాగంటి సునీత- శ్రీ,శే,గోపీనాథ్ లు ఎన్నికల బరిలో దిగడంతో, వారికి మద్దతుగా జూబ్లీహిల్స్ కు వెళ్లి అక్కడి ప్రజలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరియు అక్కడి జూబ్లీహిల్స్ ప్రజలకు మాగంటి సునీత భర్త శ్రీ,శే, మాగంటి గోపీనాథ్ లు అక్కడ ప్రజలకు చేసిన మేలుల గురించి పూర్తి వివరంగా తెలియజేస్తూ, అక్కడి జనాలకు వివరంగా తెలియజేస్తానని సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ మహమ్మద్ అబ్దుల్ సలీం అన్నారు.

# భవ్యశ్రీ లక్ష్మీ కి ఘన సన్మానం!



అశ్వరావుపేట ఆర్సి /:రాష్ట్ర స్థాయి చెస్ పోటీలలో సత్తా చాటి నేషనల్ కి సెలెక్ట్ అయిన కేశబోయిన వీరాంజనేయులు రమాదేవి దంపతుల కుమార్తె భవ్యశ్రీ లక్ష్మి ని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని తల్లిదండ్రులకు, అశ్వారావుపేట కు ఇంకా మంచి పేరు తీసుకు రావాలని కోరుతున్నాము అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ సత్యవరపు బాలగంగాధర్,రీజనల్ చైర్మన్ బోగవల్లి రాంబాబు, కోశాధికారి కుమార్ రాజా, మాజీ అధ్యక్షులు జల్లిపల్లి దేవరాజు, శీమకుర్తి సుబ్బారావు, బొమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

- పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం.

- బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్.



మంచిర్యాల జిలా మంచిర్యాల జిల్లా మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి రవి కుమార్ పోలీస్ అధికారులతో కలసి అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. సాయుధ పోలీసులు "శోక్ శ్రస్తే" నిర్వహించి మరణించిన పోలీసు అమరవీరులకు నివాళు లర్పించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఏసిపి రవి కుమార్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, వారి త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అమరవీరులు అందించిన స్ఫూర్తితోనే ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహారా కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా సైనికులు హతమార్చారని, వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నామని




వివరించారు.విధి నిర్వహణలో ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి రూరల్ సిఐ హనుక్, బెల్లంపల్లి టౌన్ సిఐ శ్రీనివాస్, తాండూరు సిఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్ఐలు, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్య సమస్యతో బాధపడుతూ జీవితంపై వ్యక్తి చెంది యువకుడు మృతి..



జగిత్యాల జిల్లా )ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన జగ్గిశెట్టి సచిన్ (29)అను వ్యక్తికి చిన్నప్పటి నుంచి కుడి చేతికి నరాల సంబంధిత వ్యాధి ఉన్నది. దాని గురించి పలు మార్లు చాలా ఆసుపత్రులు తిరిగి చూపెట్టుకున్న నయం కాలేదు. ఇటీవల హైదరాబాద్ లోని అపోలో జూబ్లీ ఆసుపత్రి నందు శస్త్ర చికిత్స చేయించినారు. అయినా కూడా అతని సమస్య నయం కాలేదు. దీని గురించి ఎల్లప్పుడూ తీవ్రంగా ఆలోచిస్తూ దిగ్భ్రాంతి కి గురి అయ్యేవాడు. అందరి దగ్గర తన సమస్యను చెప్పుకుంటూ బాధపడేవాడు. ఈ సమస్య నయం కాకపోవడం తో 20 వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయమై తల్లి జగ్గిశెట్టి ప్రమీల ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

# శాంతిభద్రతలతో పాటు..

# ప్రాణ రక్షణలోనూ పోలీసులే ముందు!

## జీడిమెట్ల పోలీసుల 'మహా రక్తదానం': 412 మంది దాతలు

## ఇన్స్పెక్టర్ మల్లేశ్‌కు నిమ్స్ డైరెక్టర్ ఘన సన్మానం



కుత్బుల్లాపూర్ మండలాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు సేవలందిస్తోన్న నగర పోలీసులు.. తమ మానవతా దృక్పథంతో మహా రక్తదానం నిర్వహించి వేలాది మంది ప్రాణాలకు రక్షకులుగా నిలిచారని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప కొనియాడారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.ఇన్స్పెక్టర్‌కు సన్మానం?మంగళవారం నిమ్స్ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో, డాక్టర్ బీరప్ప అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌తో కలిసి జీడిమెట్ల ఠాణా ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ.. జీడిమెట్ల ఠాణాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 412 మంది స్థానికులు పాల్గొనడం గొప్ప విషయమని అన్నారు. ఇందులో 146 మంది దాతల నుంచి సేకరించిన రక్తాన్ని నిమ్స్ బ్లడ్ బ్యాంకుకు అందజేశారని తెలిపారు. ఈ రక్త నిల్వలు అత్యవసర కేసుల్లో, ముఖ్యంగా అవయవ మార్పిడి చికిత్సల్లో ఎదురయ్యే రక్తం కొరతను తీర్చడంలో ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.పోలీసుల ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమం నేటి యువతకు ఆదర్శమని, జీడిమెట్ల పోలీసుల స్ఫూర్తితో మరింత మంది యువత రక్తదానానికి ముందుకు రావాలని డాక్టర్ బీరప్ప పిలుపునిచ్చారు.సన్మానం అనంతరం ఇన్స్పెక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ.. రక్తదానంపై చాలామందికి ఉండే భయాన్ని పోగొట్టేందుకు, దాని విలువను తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన 412 మంది దాతల్లో ఎక్కువ మంది మొదటిసారి దాతలే ఉండడం సంతోషంగా ఉందన్నారు.నిమ్స్ ఆసుపత్రికి 146 యూనిట్ల రక్తాన్ని అందజేయగా, మిగతా రక్తనిల్వలను తలసేమియా, సికిల్ సెల్ సొసైటీలకు అందజేసినట్లు ఇన్స్పెక్టర్ మల్లేశ్ వివరించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ మరియు జీడిమెట్ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లీ వానలు..!




రాగల మూడు రోజుల పాటు వర్షాలు హైదరాబాద్ : తెలంగాణలో రాగల మూడు నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకొని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని..దాని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఇది 48 గంటల్లో పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.సోమ, మంగళవారాల్లో పలుచోట్ల ఉరుములు,మెరుపులు,ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. ఖమ్మం, కొత్తగూడెంలో వర్షాలు కురిశాయని టీజీడీపీఎస్ వివరించింది.

# అమరుల త్యాగం చిరస్మరణీయం: ఇన్స్పెక్టర్ మల్లేష్



పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు.?విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం?పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో శ్రీవిద్య డిగ్రీ కాలేజ్, భాగీరథి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మల్లేష్, ఇతర సిబ్బంది అమరవీరుల దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాలి అనే అంశాన్ని విద్యార్థులకు వివరించారు.?సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు చేస్తున్న కృషిని, వారు ఎలాంటి




బలిదానాలు చేయడానికి సిద్ధంగా ఉంటారో వివరంగా తెలియజేశారు.?ఇప్పటివరకు పోలీసులు చేసిన ప్రాణ త్యాగాలను ఉదహరిస్తూ, వారి ధైర్యాన్ని, నిబద్ధతను కొనియాడారు.?ప్రస్తుతం జరుగుతున్న అమరవీరుల వారోత్సవాల సందర్భంగా పోలీసులు చేపట్టబోయే వివిధ సామాజిక కార్యక్రమాలను కూడా విద్యార్థులకు వివరించారు.?ఈ సందర్భంగా గత 18వ తారీఖున జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను ఇన్స్పెక్టర్ మల్లేష్ ప్రత్యేకంగా అభినందించి, సమాజ సేవలో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మస్తీపూర్ గ్రామంలో పెండింగ్ లో ఉన్న సీసీరోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపట్టాలి

- సిపిఐ ఎమ్ఎల్(మాస్ లైన్) పార్టీ డిమాండ్



వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని గ్రామంలో సిసి రోడ్ విస్తరణ రోడ్డు పనులను వెంటనే నిర్మించాలని సీసీరోడ్డును 24ఫీట్ల వెడల్పుతో పాటు రోడ్డుకు ఇరువైపులా (రెండుసైడ్లు) డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ కోరారు. అమరచింత మండలం మస్తీపూర్ గ్రామంలోని గత కొన్ని సంవత్సరాలనుండి పెండింగ్ లో ఉన్న ప్రధాన సీసీరోడ్డు పనులను చెప్పటకపోవడంతో గ్రామ ప్రజలు మరియు మిగతా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత కృష్ణ పుష్కరాల నుండి ఇప్పటిదాక పది సంవత్సరాలు దాటినా రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమైనదిగా అన్నారు. ఇట్టి రోడ్ విస్తరణ పనులను ప్రస్తుతం ఉన్న మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేసి 8నెలలు గడిచిన రోడ్ పనులకు మొక్షం కల్గడం లేదు. సుమారుగా 8నెలలు గడిచిన ఈనెల అనెలా అంటూ కాలయాపన చేస్తూ ఉన్నారు తప్ప రోడ్ వైడింగ్ పనులు ఎందుకు చేయడం లేదనీ ప్రశ్నించారు.



ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇది వరకు మార్కింగ్ చేసిన దాని ప్రకారంగా 24 ఫిట్లు రోడ్డు వైండింగ్ ఎందుకు చేయడం లేదు అధికారులు ఎందుకు ప్రభుత్వ సూచనలు పాటించకుండా ఉన్నారు. ఈ రోడ్డు మన తెలంగాణ రాష్ట్రానికి ప్రదానంగా ఉన్న జూరాల ప్రాజెక్టు పోయే ప్రధాన రహదారి ప్రతి రోజు రద్దీగా వాహనాలు వస్తుపోతు ఉంటాయి కనుక ఎట్టి పరిస్థులోనైనా 24ఫీట్ల వెడల్పు చేసి రెండు ప్రక్కల డ్రైనేజీ ఏర్పాటు చేయాలనీ మా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామనీ రాజు తెలిపారు. సీసీరోడ్డు కొరకు జేసిబితో రోడ్డును తవ్వి సుమారుగా 3,4 నెలల నుండి ప్రజలకు నరకయాతన చేయిస్తుండ్రు. రోడ్డు కొరకు డస్ట్ కంకర పోసి రెండు వారలు గడిచింది ఈ రోడ్డు పై ప్రతి రోజు వందలాది వెహికిల్స్, బస్సులు, పెద్ద భారీ వాహనాలు కూడా అనేకం తిరుగుతుంటాయి. మరియు రోజు వారీగా సుమారుగా 20 గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం అమరచింత, ఆత్మకూర్, వనపర్తి, ఉమ్మడి జిల్లాకు వెళుతుంటారు. ఈ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు చాలా పడుతున్నారు. కనుక ఇప్పటికయినా వెంటనే స్పందించి రోడ్డు వైడింగ్ 24ఫీట్లు వెడల్పు చేసి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటు చేసి సీసీ రోడ్ పనులను పూర్తి చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎమ్ఎల్)మాస్ లైన్ పార్టీ సి.రాజు డిమాండ్ చేసారు. లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.

# అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,**

**- శాంతి భద్రతల పరిరక్షణకై**

**ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు.**



రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది , అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించారు.ఆర్ఐ మల్లేశం సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు, పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహానుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని,



వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబంధించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు ఎస్ఐలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది, స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.- ప్రజల రక్షణలో తమ ప్రాణాలను

అర్పించిన పోలీసులు ఆచరించిన

మార్గం స్ఫూర్తితో ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలి.



మంచిర్యాల జిల్లా విధి నిర్వహణలో పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో కలిసి హాజరై అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణత్యాగాలకు వెనుకాడకుండా సేవలు అందించే పోలీసులు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల రక్షణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు ఆచరించిన మార్గం స్ఫూర్తితో ప్రజల శ్రేయస్సుకు కృషి చేయాలని, చిత్తశుద్ధి, నీతి, నిజాయితీతో పని



చేయాలని, పోలీసు అమరుల త్యాగాలు మరువలేమని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. పోలీసు అమరుల కుటుంబాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, వారికి ఎలాంటి సమస్య రాకుండా అండగా ఉండాలని తెలిపారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ సభలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరామ్ విల్లాస్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఏసీపీ శ్రీనివాస్ నాయుడు పాల్గొన్నారు. ఈసంధర్భంగా పోలీస్ స్టేషన్ నుండి ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని పోలీసుల అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మారువలేనివి అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీరామ్ విల్లాస్ వారికి అభినందనలు తెలిపారు.

## సోమారం గ్రామంలో మార్క నరసింహులు ఇంటిలో చోరీ

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట)సోమారం గ్రామానికి చెందిన మార్క నర్సింహులు తండ్రి చిన్న యాదగిరి పిర్యాదు అనంతరం వివరాలు 19.10.2025న ఉదయం 9:00 గంటలకు అతడు మరియు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి తన కుమార్తెకు చెవి ఆపరేషన్ కోసం హైదరాబాద్‌లోని కొత్తపేటకు వెళ్లి మరుసటి రోజు అంటే 20.10.2025 రాత్రి 20:00 గంటలకు ఇంటికి తిరిగి వచ్చి చూసేసరికి తన ఇంటి వెనుక తలుపు తెరిచి అల్మారాను పగలగొట్టి 2 తులాల బంగారం మరియు రూ. 1500 నగదు దొంగిలించబడిందని గమనించాడు. గుర్తుతెలియని వ్యక్తులు తన ఇంట్లో వెనుక తలుపు పగలగొట్టి పైన పేర్కొన్న బంగారం మరియు నగదును దొంగిలించారని తెలిసింది.

## ప్రజాసేవే పరమావధి కావాలి... గ్రూపు వన్ అధికారిణి గోలి హిమవర్షిణికి సృజన సాహితీ సమాఖ్య అభినందన!



సత్తుపల్లి ఆర్సి సత్తుపల్లి పట్టణానికి చెందిన గోలి శ్రీనివాసరెడ్డి,ఉషారాణి దంపతుల కుమార్తె గ్రూపు వన్ లో డియస్పీగా ఎంపిక అయిన గోలి హిమవర్షిణిని సృజన సాహితీ సమాఖ్య మంగళవారం అభినందించింది. శిక్షణ నిమిత్తం హైదరాబాదు వెళుతున్న హిమ వర్షిణికి నిర్వాహకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదలతో చదివి పోలీస్ అధికారిణిగా ఎంపిక అయిన



అవకాశాన్ని ప్రజా సేవకు వినియోగించాలని ఆకాంక్షించారు .హిమవర్షిణిని శాలువా, పుష్పగుచ్చాలతో అభినందించి సృజన ప్రచురణ సాహిత్యాన్ని అందచేసారు. ఈ కార్యక్రమంలో గోలి శ్రీనివాసరెడ్డి,ఉషారాణి దంపతులతో పాటు సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఫొటోలు:- గ్రూపు వన్ అధికారిణి హిమవర్షిణిని అభినందిస్తున్న సృజన సాహితీ సమాఖ్య.

## పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన ఐఎన్టీయూసీ బృందం!



సత్తుపల్లి ఆర్సి సత్తుపల్లి పట్టణం పీ.వీ.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించే కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించిన పనులను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం. రజాక్ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా కాలనీలో ఇండోర్ స్టేడియం , స్విమ్మింగ్ పూల్ , ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్ వివిధ మౌలిక సదుపాయాలను కల్పించాలని ఉద్యోగుల సంక్షేమం కోసం యాజమాన్యం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ , సెంట్రల్ కమిటీ నాయకులు మల్లారపు కొమరయ్య , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసీ ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , సత్తార్ ( ఫిట్ సెక్రటరీ , ఏరియా వర్క్ షాప్ ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్ , నాయకులు మురళి , మోసిన్ , షట్రక్ బాబు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం



చిన్నంబావి :పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. 1959లో ఈ రోజున లడాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద భారత-చైనా సరిహద్దులో జరిగిన ఘర్షణలో కేంద్ర రిజర్వ్ పోలీస్ బలగాల సిఆర్పిఎఫ్ కి చెందిన 10 మంది ధీరవీరులు వీరమరణం పొందారు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన ఆ వీరులను స్మరించడానికి ఈ దినోత్సవాన్ని 1961లో అధికారికంగా ప్రారంభించారు. అక్టోబర్ 21న మంగళవారం దేశవ్యాప్తంగా పోలీస్ ప్రధాన కార్యాలయాలు, రాష్ట్ర రాజధానుల్లో స్మారక సభలు నిర్వహించి, అమరవీరుల జ్ఞాపకార్థం రెండు నిమిషాల మౌనం పాటిస్తారు. పోలీస్ శ్రద్ధాంజలి పరేడ్‌లు, సాహస ప్రదర్శనలు కూడా జరుగుతాయి. మంగళవారం పోలీస్ సిబ్బందిలో దేశసేవా త్యాగం, ధైర్యం కర్తవ్యనిబద్ధతను గుర్తుచేస్తుంది. 2025 సంవత్సరం ప్రత్యేకత: ఈసారి భారత పోలీస్ బలగాల శతాబ్దం దిశగా అడుగులు వేస్తున్న సందర్భంలో, ఆధునిక సాంకేతికత , సైబర్ సెక్యూరిటీ, ప్రజలతో విశ్వాస బంధం బలపరచడంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు.

## లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...



జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దేశభక్తి ,మానవత విలువలు, నైతిక విలువలు ,సమాజం మరియు కుటుంబ బాధ్యతలు,పరీక్షలపై భయాన్ని తొలగించడం వంటి అంశాలపై అవగాహన కలిగించడం వంటి అవగాహన , శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ



దేశంలో యువతి యువకుల సంఖ్య 76% వుంది కావున ఈనాటి ఈ పిల్లలలో వారిలో దాగి వున్న సృజనాత్మక శక్తినీ వెలికితీసి వారిని గొప్ప మేధావులుగా, సంఘ సంస్కర్తలుగా విద్యావేత్తలు గా అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా మార్చడం లీడ్ ఇండియా ఫౌండేషన్ ఉద్దేశ్యం అని చెప్పారు. స్పెషల్ ఆఫీసర్ వి అరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు చాలా చక్కగా ఉపయోగపడుతుంది అని, ఈ కార్యక్రమం మా పాఠ శాలలో నిర్వహించినందుకు కృత్జ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ మేనేజర్ శ్రీనివాస్ ఆచార్య, స్పెషల్ ఆఫీసర్ వి అరుణ, ట్రైనర్స్ జక్కుల తిరుపతి రావు, హిమజ, అర్చన, రమ్య ,రజిత పాల్గొన్నారు.

## దీపావళి కాంతులతో వెలిగిపోయిన శంకరపట్నం



కరీంనగర్ జిల్లా, శంకరపట్నం శంకరపట్నం మండల ప్రజలు సోమ, మంగళవారాలలో దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటిలో వెలుగుల కాంతులు పరచి పండుగ సందడి వెల్లివిరిసింది. కొత్త బట్టలు ధరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. టపాకాయలు పేల్చుతూ ఆనందం పంచుకున్నారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేయడం, వాటిపై దీపాలు వెలిగించడం, ఆ వెలుగుల్లో చిరునవ్వులు చిమ్మడయిదృశ్యమంతా వెలుగుల తాండవంలా మారింది. వ్యాపారవేత్తలు తమ దుకాణాల్లో లక్ష్మీదేవి పూజలు ఘనంగా నిర్వహించారు. రాత్రి చీకటిని చీల్చిన చిచ్చుబుడ్ల కాంతులు, చిన్నారుల ఆనందకేకలు, ఆకాశాన్ని తాకిన రాకెట్ వెలుగులుశంకరపట్నం అంతా జ్యోతి పండుగలో మునిగిపోయింది. వెలుగు చీకటిపై విజయం సాధించిన దీపావళిని ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు.

## అక్టోబర్ 24 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలి



చిట్యాల, బీసీ.ఎస్సీ.ఎస్టీ జేఏసీ మరియు 42% రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో డి.యస్.పి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిసి,ఎస్సి,ఎస్టీ -జెఎసి కోఆర్డినేటర్ పర్లపల్లి కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 24 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన బీసీలకు 42% రిజర్వేషన్ ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని మహా ధర్నా చేయడం జరుగుతుంది. అంతేకాకుండా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో 42% బీసీ రిజర్వేషన్లు తక్షణమే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలి. రాష్ట్ర ప్రభుత్వం దీనికై కేంద్రంపై బలమైన ఒత్తిడి తీసుకురావాలి. అత్యంత వెనుకబడిన బీసీ కులాలకు స్థానిక సంస్థల్లో ఉప వర్గీకరణ చేసి రిజర్వేషన్లు కల్పించాలి ఇ.డబ్ల్యూ.ఎస్ రిజర్వేషన్ల వలన బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కావున వాటిని రద్దు చేయాలి లేదా బీసీ ఎస్సీ ఎస్టీలలోని నిరుపేద వర్గాలకు ఇందులో అవకాశం కల్పించాలి చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు కూడా రిజర్వేషన్లు కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు సంబంధించిన బడ్జెట్ ను తక్షణమే విడుదల చేయాలి. సబ్ ప్లాన్ అమలు చేయాలి రెండు లక్షల ఉద్యోగాలభర్తిని వెంటనే ప్రారంభించాలి. ప్రవేశ పరీక్షలకు సంబంధించి జి.ఒ 29 రద్దుచేసి, పాత జీవో 55 పునరుద్ధరించాలి బీసీలకు ఎస్సీ, ఎస్టీల వలె రక్షణ చట్టాలు కల్పించాలి జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు 56% రిజర్వేషన్లు అమలు చేయాలి మేమెంతో మాకు అంత వాటా అమలుపరచాలి రాజ్యాంగ సవరణ చేసి న్యాయస్థానాలు సృష్టించిన 50 శాతం సీలింగ్ ను ఎత్తివేయాలి. ఉద్యోగాల ప్రమోషన్లలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలి. హైకోర్టు మరియు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలలో ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించాలి. నామినేటెడ్ కార్పొరేషన్ పదవులలో సామాజిక న్యాయం పాటించి బీసీ ఎస్సీ ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం నియమించాలన్నారు. పై డిమాండ్స్ ను నెరవేర్చుటకై ఈనెల 24న ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాలో చిట్యాల మండలంలోని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కో- కో ఆర్డినేటర్ లు పుల్ల అశోక్, మట్టేవాడ కుమార్ పాల్గొన్నారు

## పండుగ పూట విషాదం.. రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి....



గొల్లపలి:జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారులు ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మండలంలోని గోవిందుపల్లె గ్రామానికి చెందిన అల్లూరి రాఘవరెడ్డి , సుగుణ దంపతులు వారి ద్విచక్ర వాహనంపై సోమవారం సాయంత్రం వారు నూతనంగా నిర్మించే స్థలం వద్ద దీపం పెట్టి గొల్లపల్లి వైపు వెళ్తున్నారు. అదే సమయంలో వెలగటూరు మండలంలోని రాంనూర్ గ్రామానికి చెందిన బిదారి శ్రీకాంత్ అనే వ్యక్తి గొల్లపల్లి మీదుగా వెలుగటూర్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ దగ్గరకు రాగానే వారి బైకులు ఎదురెదురుగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన రాఘవరెడ్డి(60), శ్రీకాంత్ (29)లు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన రాఘవరెడ్డి భార్య సుగుణను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడి నుంచి ప్రైవేటు ఆసుపత్రికి తరలించడం జరిగింది . ఆమెకు ఒక కాలు ఒక చేతి విరిగినట్లు వైద్యులు తెలిపారు. సంఘటన స్థలాన్ని హుటాహుటిన ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి పరిశీలించి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బిదారి శ్రీకాంత్ తన టు వీలర్ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ అల్లూరి రాఘవరెడ్డి పనులు ముగించుకుని గొల్లపల్లిలో అద్దె ఇంటిలోకి వెళ్తున్న సమయంలో బిడారి శ్రీకాంత్ తన టు వీలర్ తో ఢీకొట్టడంతో రాఘవరెడ్డి, బిడారి శ్రీకాంత్ అక్కడికక్కడే మరణించారు. అల్లూరి రాఘవరెడ్డి కూతురు రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపల్లి పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన సిఐ రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ వాహనదారులు అందరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాల్సిందిగా సూచిస్తూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలియజేశారు. పండగ పూట ప్రమాదం జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## క్రీడాకారులు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ సంస్మరణ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ

- ముఖ్య అతిథిగా హాజరై

ర్యాలీని ప్రారంభించిన పట్టణ ఎస్ఐ రాజశేఖర్.




రామకృష్ణాపూర్ లోని సింగరేణి ఠాగూర్ స్టేడియం మైదానంలో పట్టణ క్రీడాకారులు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ సంస్కరణ దినోత్సవం సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి. ర్యాలీ ఠాగూర్ స్టేడియం నుండి సూపర్ బజార్




చౌరస్తా వరకు చేపట్టారు. రెండు నిమిషాలు అమరులైన వారికోసం మౌనం పాటించారు, ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ జనరల్ సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, రంజిత్, శ్రీనివాస్, రాజేశం, డిప్పు శ్రీనివాస్, దుబ్బ శ్రీనివాస్, రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పవన్ కు ఎర్ర మనోజ్ యూత్ రూ.22 వేల వితరణ



కోతుల దాడిలో మేడ పై నుండి కింది పడి రెండు కాళ్ళు విరిగిన ఖమ్మం జిల్లా సత్తుపల్లి,జలగం నగర్ యువకుడు పవన్ మ్యాక్స్ ను మంగళవారం ఎర్ర మనోజ్ యూత్ బాధ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులందరి సహకారంతో సేకరించిన రూ.22 వేల నగదును బాధితుడు పవన్ కు అందజేశారు. అనంతరం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ బాధ్యులు గాదె నాగు, కన్నెగంటి లోకేష్ ,ఎర్ర బట్టి విక్రమార్క, తోట కిరణ్, దాది సందీప్ తదితరులు పాల్గొన్నారు

## 15వ బెటాలియన్ లో పోలీసు అమర వీరుల దినోత్సవం!



సత్తుపల్లి ఆర్సి):సత్తుపల్లి మండలం బి.గంగారం లో మంగళవారం నాడు 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ నందు పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ యన్. పెదబాబు పాల్గొని వీధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి అశువులు బాసిన పోలీసు అమర వీరులకు పులమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరము



స్మృతి పరేడ్ ద్వారా పోలీసు అమర వీరులకు గౌరవ వందనాన్ని సమర్పించారు. కమాండెంట్ యన్.పెదబాబు మాట్లాడుతూ దేశంలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తూ దేశంకోసం, సమాజంకోసం అమరులైన పోలీస్ వారిని స్మరిస్తూ వారి జ్ఞపికంగా అక్టోబర్-21 నాడు వారికి శ్రద్ధాంజలి ఘటించడం గౌరవ కార్యక్రమము అని వివరించారు. అదేవిధంగా సంఘ విద్రోహులను ఎదుర్కొనేందుకు, వారినుండి సమాజాన్ని కాపాడేందుకు పోలీసులు ఎప్పుడు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ఏ. అంజయ్య ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్, హెూం గార్డ్స్ పాల్గొని పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు.

## ఈ నెల 25వ తేదీలోగా సిటిజన్ సర్వేలో పాల్గొనాలి.

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

- రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి సర్వేలో

పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలి.




తెలంగాణ రైసింగ్ విజన్ 2047లో భాగంగా “మీ స్వరం - మీ దార్శనికత - మా భవిష్యత్తు” నినాదంతో రాష్ట్ర పౌరులు రాష్ట్ర పురోగతిని ఊహించుకునే అంశాన్ని ప్రభుత్వంతో పంచుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన సిటిజన్ సర్వే కార్యక్రమంలో ఈ నెల 25వ తేదీలోగా పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. 2047 నాటికి భారతదేశం 100 సంవత్సరాల స్వాతంత్రం జరుపుకునే నాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, రూపొందించే దీర్ఘకాలిక రోడ్డు మ్యాప్ - తెలంగాణ రైసింగ్ విజన్ - 2047 అంశాలతో డాక్యుమెంటరీ తయారీలో భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్ఆర్ఐలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగి సర్వేలో పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. విజన్ 2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రానున్న రోజులలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ విజన్ - 2047 డాక్యుమెంటరీని రూపొందించడంలో ప్రతి రాష్ట్ర పౌరుడు భాగస్వామ్యమై సిటిజన్ సర్వేలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని, ఇందు కొరకు వెబ్ సైట్ లో సందర్శించాలని తెలిపారు.

# పోటీ నుంచి తప్పుకున్న జెఎంఎం



పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికల పోటీ నుంచి జార?ండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) తప్పుకుంది. మహాగట్‌బంధన్‌లో ప్రధాన పార్టీలైన ఆర్‌జెడి, కాంగ్రెస్‌ల రాజకీయ కుట్ర వల్ల, సీట్ల సర్దుబాటు విషయంలో ఒప్పందం కుదరక ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని జెఎంఎం పార్టీ సోమవారం ప్రకటించింది. నామినేషన్ల ప్రక్రియకు ముందు జెఎంఎం చీఫ్ హేమంత్‌సోరెన్ ఆర్‌జెడి నేత తేజస్వియాదవ్‌తోనూ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీతోనూ సీట్ల సర్దుబాటు విషయంలో చర్చలు జరిపారు. జార?ండ్, బీహార్ సరిహద్దు జిల్లాల్లో దాదాపు 20కి పైగా సీట్లలో పోటీ చేసేందుకు జెఎంఎం సిద్ధమైంది. కచ్చితంగా ఈ జిల్లాల్లోని నియోజకవర్గాల స్థానాల్ని తమ పార్టీకి కేటాయించాలని జెఎంఎం పట్టుబట్టింది. అయితే జెఎంఎం కోరినట్లు కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు ఆ స్థానాల్ని కేటాయించలేదు. దీంతో ఆర్‌జెడి, కాంగ్రెస్‌లు పన్నిన రాజకీయ కుట్ర వల్ల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని జెఎంఎం పార్టీ నిర్ణయ తీసుకుంది. దీంతో ఎన్నికల్లో పోటీ చేయడం లేదని విషయాన్ని జెఎంఎం ప్రకటించింది. కాగా, రెండో దశ ఎన్నికల ప్రక్రియకు అక్టోబర్ 20న నామినేషన్ల చివరి తేది. సోమవారం ఆర్‌జెడి 143 మందితో అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. వీరిలో 24 మంది మహిళలు, 16 మంది ముస్లింలు ఉన్నారు. ఇక కాంగ్రెస్ కూడా ఆరుగురు అభ్యర్థులతో జాబితాను విడుదల చేసింది. మొత్తం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 60 స్థానాల్లో బరిలోకి దిగనుంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్6, నవంబర్ 11 తేదీల్లో రెండు దశల్లో జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న విడుదల కానున్నాయి.

# అల్పపీడనం - 3 రోజులు వానలు



అమరావతి : నైరుతి రుతుపవనాలు వెళ్లినప్పటికీ ఈశాన్య రుతుపవనాల రాకతో దేశవ్యాప్తంగా వానలు కురుస్తున్నాయి. వీటికితోడు ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నేడు అల్పపీడనంగా మారనుంది. దీని కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వానలు దంచికొడుతున్నాయి. మంగళవారం బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నేటి నుంచి వరుసగా 3 రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుంది. మిగిలిన జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే తప్ప బయటకు రావొద్దంటూ వాతావరణ అధికారులు సూచించారు. మరోవైపు %ొ% బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధ వారాల్లో తెలంగాణలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలో ఈ రోజు, రేపు తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి ఉరుములతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

# ఢిల్లీలో క్షీణించిన గాలి నాణ్యతలు.. కమ్మేసిన పొగమంచు



న్యూఢిల్లీ : దీపావళి తరువాతి రోజునే ఢిల్లీలో గాలి నాణ్యతలు మరింత క్షీణించాయి. దీంతో ఢిల్లీని పొగమంచు కమ్మేసింది. గాలి నాణ్యతలు పడిపోవడంతో ఢిల్లీని రెడ్ జోన్‌గా కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వర్గీకరించింది. ఈరోజు ఉదయం 8 గంటలకు ఢిల్లీలో ఎక్యూఐ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) 350గా నమోదైంది. కొన్ని ప్రాంతాల్లో అయితే ప్రమాదకరస్థాయిలో 400 దాటింది. ఢిల్లీలోని బవానాలో ఎక్యూఐ 423, జహంగిరిపురి 407, వజీర్‌పూర్ 408గా నమోదైంది. ఈ ప్రాంతాల్లో తీవ్రస్థాయిలో గాలి నాణ్యతలు పడిపోయినట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇక ఆనంద్ విహార్ 358, అశోక్ విహార్ 389, బురారీ క్రాసింగ్ 399, చాందినీ చౌక్ 350, ఇందరిగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద 302, ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ 342, లోధి రోడ్ 322, ముండ్కా 366, నజాఫ్‌గర్ 336, నరేలా 358, పతాపర్‌గంజ్ 342, పంజాబీ బాఘ్ 376గా నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. కాగా, ఢిల్లీలోనే కాదు.. ముంబైలో కూడా ఎక్యూఐ స్థాయిలు పడిపోయాయి. ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో ముంబైలో ఎక్యూఐ 214గా నమోదైంది. దీన్ని పూర్ కేటగిరిగీగా కాలుష్య నియంత్రణ మండలి వర్గీకరించింది. పాట్నా 224, జైపూర్ 231, లక్నో 222గా ఎక్యూఐ నమోదైంది.

# బిజెపికి ఓట్లు వేస్తే కేరళ నాశనం

### - కేరళ సిఎం పినరయి విజయన్



కన్నూర్: బిజెపికి ఓట్లు వేస్తే కేరళ ప్రతిష్ఠ దెబ్బతింటుందని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. సీపీఐ(ఎం) కన్నూర్ జిల్లా కమిటీ కార్యాలయం కోసం నిర్మించిన కొత్త అళిక్కోడన్ భవనాన్ని ప్రారంభ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘ్ పరివార్ ద్వేషాన్ని వ్యాప్తి చేయడానికి అబద్ధాలను ఆయుధంగా ఉపయోగిస్తోందని ఆయన మండిపడ్డారు. వారికి లభించే ఆదరణ నేడు కేరళలో ఉన్న సోదరభావం, శాంతిని నాశనం చేస్తుందని తెలిపారు. పునరుజ్జీవనోద్యమ ఉద్యమాల వారసత్వంతో కేరళలో అందరూ సోదరభావంతో నివసిస్తారని పేర్కొన్నారు. అందుకే కేరళ ఇతర రాష్ట్రాల మాదిరిగా కాకుండా ఒక నమూనాగా మారిందన్నారు. సంఘ్ పరివార్ దీనికి భంగం కలిగించే విధంగా తన ఎజెండాను నిర్దేశించుకుందని తెలిపారు. సంఘ్ పరివార్ ఓనం వెనుక ఉన్న పురాణాన్ని కూడా మారుస్తోందని తెలిపారు. మావెలికి బదులుగా, వామనుడిని పూజిస్తున్నారని, శబరిమలలో పురాణానికి సంబంధం లేనిదాన్ని ప్రవేశపెట్టడానికి వారు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వావర్ ఉగ్రవాది అనే ఆలోచనను కూడా వారు కల్పించి వ్యాప్తి చేశారని తెలిపారు. బిజెపికి ఆమోదం లభిస్తే, నేడు మనం చూస్తున్న అయ్యప్పన్ కూడా అదృశ్యమవుతాడని ఇది రుజువు చేస్తుందన్నారు. బిజెపి తన ఎజెండాను స్పష్టంగా ప్రకటించినందున సమాజం దీనిని చాలా తీవ్రంగా పరిగణించాలని తెలిపారు. సీపీఐ(ఎం) ఎల్లప్పుడూ సంఘ్ పరివార్ యొక్క నిజస్వరూపాన్ని బయటపెడుతూనే ఉంటుందని తెలిపారు. .

# 'నాడి' పట్టుకోవాలి

- 2021 నాటికి 340 కోట్లకుపైగా బాధితులు
- ఏటా మరణిస్తున్న వారు 1.1 కోట్ల మంది
- జాతీయ విధానం ప్రకటించిన దేశాల్లో భారత్
- ప్రముఖంగా ప్రస్తావించిన డబ్ల్యూహెచ్‌వో నివేదిక

# పెరుగుతున్న నాడీ సంబంధ రుగ్మతలు



అల్జీమర్స్, స్ట్రోక్, మూర్ఛ.. ఇలాంటి నాడీ సంబంధ సమస్యలు ప్రపంచంలో 40 శాతానికిపైగా జనాభాను కుంగదీస్తున్నాయి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. ఇవి ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలకు పెనుభారంగా పరిణమిస్తున్నాయని వెల్లడించింది. సంస్థ చరిత్రలో తొలిసారి ఈ వ్యాధులపై 'గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ న్యూరాలజీ' పేరిట నివేదికను విడుదల చేసింది. మొత్తం సభ్య దేశాల్లో కేవలం 32 శాతం (63 దేశాలు) మాత్రమే.. నాడీ సంబంధ సమస్యల నివారణకు జాతీయ విధానం ప్రకటించాయని, ఇందులో భారత్ కూడాఉందని నివేదికలో ప్రత్యేకంగా ప్రస్తావించింది. - సాక్షి, స్పెషల్ డెస్క్ ప్రపంచంలోని మూడో వంతు దేశాల్లో కూడా.. పెరుగుతున్న నాడీ సంబంధ సమస్యలపై ఇప్పటికీ నిర్దిష్ట జాతీయ విధానం అంటూ ఒకటి లేదు. 2021 నాటికి ప్రపంచ జనాభాలో సుమారు 42 శాతం మంది (దాదాపు 340 కోట్లకుపైగా) ప్రజలు నాడీ సంబంధ రుగ్మతలతో బాధపడుతున్నారు. వీటివల్ల ఏటా 1.1 కోట్ల మంది మరణిస్తున్నారు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక 'గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ న్యూరాలజీ' వెల్లడించింది.

### జాతీయ విధానం 32%దేశాల్లోనే..

ప్రపంచ ఆరోగ్య సంస్థలో ఉన్న మొత్తం 194 సభ్య దేశాల్లో 102 మాత్రమే ఈ సర్వేలో పాల్గొన్నాయి. ఈ జాబితాలో భారతదేశం కూడా ఉంది. ప్రపంచ జనాభాలో 71 శాతం ఈ దేశాల్లోనే ఉంది. మొత్తం సభ్య దేశాల్లో 32 శాతం (63 దేశాలు) మాత్రమే.. నాడీ సంబంధ సమస్యల నివారణకు జాతీయ విధానం ప్రకటించాయి. కేవలం 34 దేశాలే.. ఇందుకోసం నిధులు కేటాయించాయట. 49 దేశాలు (25 శాతం) మాత్రమే.. ఆయా దేశాల్లోని సార్వత్రిక ఆరోగ్య పథకాల్లో నాడీ సంబంధ సమస్యలను చేర్చాయి.

ఒక డాలర్ ఖర్చు.. 10 డాలర్ల రాబడి

నాడీ సంబంధ సమస్యలు.. ముఖ్యంగా మెదడు ఆరోగ్యంపై అన్ని దేశాలూ విస్తృత అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. నాడీ సంబంధ వ్యాధుల నివారణకు చేపట్టే చర్యలు దీర్ఘకాలంలో ఆర్థికంగా ప్రయోజనకరమైనవేనని తెలిపింది. 'ఉదాహరణకు స్ట్రోక్, హృద్రోగాలపై పెట్టే ఒక డాలర్ ఖర్చు.. 10 డాలర్ల కంటే ఎక్కువ రాబడి ఇస్తుంది. ఇలా ఆలోచిస్తే ఈ సమస్యలన్నింటిపైనా చేసే ఖర్చును వ్యయంలా భావించలేం. అవి భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థలను సుసంపన్నం చేసే పెట్టుబడులే' అని పేర్కొంది.

### నివేదికలో మనదేశ ప్రస్తావన

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నివేదికలో మనదేశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించింది. కర్ణాటక రాష్ట్రం 'కర్ణాటక బ్రెయిన్ హెల్త్ ఇనీషియేటివ్ (కభీ)' పేరిట ఆ రాష్ట్రంలో నాడీ సంబంధ రుగ్మతల నివారణకు సమగ్ర కార్యక్రమాన్ని చేపట్టింది. దీనికోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి 2023లో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసింది. ఇందులో భాగంగా 32 క్లినిక్‌లు ఏర్పాటుచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా స్ట్రోక్, డిమెన్షియా వంటి రుగ్మతలతో బాధపడేవారి వివరాలను డిజిటైజ్ చేసింది. అనేక రూపాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. ఈ కార్యక్రమ స్ఫూర్తితో భారత ప్రభుత్వం 2024లో మెదడు ఆరోగ్యంపై జాతీయ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసింది.

### 2021లో మరణాలు లేదా అంగ వైకల్యానికి కారణమైన ప్రధాన నాడీ సమస్యలు..

స్ట్రోక్, అప్పుడే పుట్టిన పిల్లల్లో మెదడులో సమస్యలు, మైగ్రెయిన్, అల్జీమర్స్, మతిభ్రమణం, డయాబెటిక్ న్యూరోపతి, మెనింజైటిస్ (మెదడు, వెన్నుపాము చుట్టూ ఉండే పొరల వాపు), నెలలు నిండక ముందే పుట్టే పిల్లల్లోని నాడీ సంబంధ సమస్యలు, ఆటిజం సంబంధిత సమస్యలు, నాడీ సంబంధ కేన్సర్లు. 2021 గణాంకాల ప్రకారం చూస్తే.. మైగ్రెయిన్, మల్టిపుల్ స్క్లెరోసిస్ (కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేసే దీర్ఘకాలిక వ్యాధి) మహిళల్లో ఎక్కువగా ఉంటే.. పార్కిన్సన్స్, స్ట్రోక్ పురుషుల్లో ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 2021లో మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నవారి సంఖ్య 5.17 కోట్లు.

# చీకటి వెలుగుల రంగేళి



భాషలో అదో విచిత్రం. వ్యతిరేక పదాలు పక్కపక్కనే ఉంటాయి, జంటగా సాగుతూ ఉంటాయిబీ మంచి-చెడు, పాపం-పుణ్యం, కీర్తి-అపకీర్తిబీ అలాగే, వెలుగు-చీకటి! అసలు జగత్తులో ఉన్నదంతా చీకటే, వెలుగు రాగానే అది మాయమవుతుంది. వెలుగు నిచ్చేది దీపం. ప్రకృతి వెలిగించిన అతిపెద్ద దీపం సూర్యుడు. ఆయన సంచారానికి వెడుతూ వెడుతూ తన కాంతిని నింపి ఆకాశపు నట్టింట ఉంచే చిన్నా, పెద్దా ప్రమిదలే నక్షత్రాలూ, చంద్రుడూ. తెలతెల్లని సూర్యుడు ఉదయించగానే, నల్లని పెనుచీకటులన్నీ కాకుల్లా ఎగిరిపోయాయంటాడు ఓ కవి. మనిషి జీవితంతో పడుగూ పేకలా అల్లుకుపోయిన ఉపమానం 'చీకటి వెలుగు'లను మించి మరొకటి లేదు. అందుకే, 'చీకటి వెలుగుల రంగేళి, జీవితమే ఒక దీపావళి' అంటాడొక సినీకవి. 'దీపాలు బాగుంటాయి, పాపల్లాంటి దీపాలు, కనుపాపల్లాంటి దీపాలు, దీపం ఆసరాతో చీకటి నైజాన్ని తెలుసుకో, పాపం ఆసరాతో మానవుడి నైజాన్ని తెలుసుకో' అంటాడు - కవి తిలక్. దీపోపమానం మహాకవి కాళిదాసుకు ఏకంగా దీపశిఖ అనే బిరుదునే తెచ్చిపెట్టింది. విదర్భ రాకుమారి ఇందుమతీదేవి స్వయంవర సభలో వరమాల పుచ్చుకుని ఒక్కొక్క రాజునే దాటివెడుతున్నప్పుడు అచ్చం దీపశిఖలా ఉందని తన రఘు వంశ కావ్యంలో వర్ణిస్తాడాయన. ఆమె తనను సమీపించగానే ఆశతో వెలిగిపోయిన రాజుల ముఖాలు, తమను దాటిపోగానే నిరాశతో నల్లబడిపోయాయంటాడు. రఘు మహారాజు కొడుకు అజుడు - ఒక దీపం వెలిగించిన మరో దీపంలా - రూపంలో, శౌర్యంలో, ఔన్నత్యంలో ముమ్మూర్తులా తండ్రి పోలికేనంటాడు. అంటుకున్న అడవి దీపాలతో రాత్రిళ్ళు చీకటిని జయించే తొలిపాఠాలు మనిషికి నేర్పింది కూడా ప్రకృతే. అప్పటినుంచి సంస్కృతీ, నాగరికతల మీదుగా మనిషి వెలుగుల ప్రస్థానం బహుముఖ దీపతోరణాలతో ముందుకు సాగుతూ జీవితాన్ని నిత్య దీపావళిగా మలుస్తూనే ఉంది. 'ఆరని ఎర్రని దీపంగా, నిరంతర జీవన తాపంగా, తనను తాను కాల్చుకుని భస్మ మయే మోహన శాపం'గా కూడా తిలక్ అభివర్ణించిన దీపం, దేశ కాల మత భేదాలకు అతీతంగా సర్వత్రా మనిషికి దారిదీపమవుతూనే ఉంది. దీపాల వరుసలతో ఇళ్ళు, గుళ్ళు, రహదారులతో సహా సమస్త పరిసరాలనూ సముజ్వలం చేయడం పితృదేవతా హ్వానంలో భాగంగానే మొదలైందంటారు. మెక్సికోతో మొదలుపెట్టి, కంబోడియా, బర్మా, చైనా, జపాన్, ఈజిప్టు, రోమ్ సహా దాదాపు ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒక రూపంలో దివ్వెల పండుగ జరుపుకోవడం పరిపాటిగా వస్తోంది. మన దగ్గర దీపావళి పండుగ మూలాలు అతిప్రాచీన కాలంలోనే ఉన్నాయనీ, 'ఉల్కాదానం' పేరిట అది మన పురాణాలకు ఎక్కిందనీ, దీపాలు వెలిగించడంతోపాటు, సూరేకారం వంటివి ఉపయో గించి పేలుళ్లను సృష్టించడం కూడా అప్పటినుంచీ ఉందని అంటున్నవారూ ఉన్నారు. నింగీనేలా దద్దరిల్లే పెను శబ్దాలతో, ఆకసాన చిత్రవిచిత్ర కాంతులతో రంగుల రంగ వల్లులు తీర్చే బాణాసంచా వాడకం మాత్రం మనకు పదిహేనవ శతాబ్దిలోనే పరిచయ మైందనీ, బహుశా అది చైనా నుంచి వ్యాపించిందనీ, తుపాకీ మందు కనిపెట్టడం దానికి ప్రారంభమనీ అంటున్నారు. ఆ విధంగా తుపాకీ మందుతో జమిలిగా అల్లుకున్న బాణా సంచా రాజులకు యుద్ధ, వినోదాలు రెంటితోనూ అలరిస్తూ వచ్చిందనీ, పోర్చుగీసు వర్తకుల ద్వారా తమకు పరిచయమైన బాణాసంచా ధగధగలను, ఫెళఫెళలను విజయ నగర రాజులు నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆస్వాదించేవారనీ చరిత్ర. అయితే, 'చీకటి వెలుగుల' మధ్య ఎడం లేకపోవడం భాషావైచిత్రే కాక, ప్రకృతి వైచిత్రి కూడా! పెద్ద ఎత్తున బాణసంచా జోడింపుతో రానురాను దీపావళి వెలుగులు పర్యావరణ, ప్రజారోగ్యపరమైన సమస్యల చీకట్లనూ వెంటబెట్టుకుని వస్తున్నాయి. సమస్య తీవ్రరూపం ధరించడంతో, ఢిల్లీలో బాణసంచా వాడకంపై పూర్తి నిషేధం విధించిన సుప్రీంకోర్టు తాజాగా కొన్ని ఆంక్షలూ, హెచ్చరికలతో ఆ నిషేధాన్ని సడలించింది. కాలుష్యాన్ని తగ్గించే బాణసంచా రకాల వాడకంతోపాటు నిర్దిష్ట సమయాల్లో, నిర్దిష్ట కాల పరిమితుల్లో మాత్రమే బాణసంచా వినియోగించాలని ప్రభుత్వాలూ చెవినిల్లు కట్టుకుని చెబుతున్నాయి. బాణసంచా కాల్పులకు ప్రత్యేక స్థలాలను కేటాయించడం ద్వారా అమెరికా లాంటి కొన్ని దేశాలు ఈ సమస్యను ఉభయతారకంగా పరిష్కరించుకున్నాయి. ఆ ఒరవడిని ఇప్పటికిప్పుడు మనం పూర్తిగా అనుసరించలేమనుకున్నా, ఇతోధిక జాగ్రత్తలు అత్యవసరం. కాటుక, కన్నే పొగొట్టకూడదుబీ వెలుగుల విస్ఫోటం చీకటి వాకిట మనల్ని నిలబెట్టకూడదు. అతి అనర్థం, మితిలోనే అందం, ఆనందం.

# 'బంగారు పంజరం'



ఉన్నత విద్య, మంచి ఉద్యోగం అంటే జీవితానికి అన్నీ సమకూరినట్టే అనే భ్రమలో మన యువత ఉంది. కానీ వాస్తవంగా, అధిక వేతనాలు అందుకుంటున్న యువ నిపుణులే వేగంగా మానసిక ఆందో ళనతో సతమతమవుతున్నారు. "నాకు అస్సలు తీరిక లేదు" అనే మాట కార్పొరేట్ వర్గాలలో ఒక గౌరవ ముద్రగా మారింది. అత్యధిక ధనం ఉన్నా, నిశ్శబ్దంగా ఏకాంతాన్ని కోల్పోతున్న ఈ పరిస్థితిని 'బంగారు పంజరం' అని పిలవక తప్పదు. చైనాలోని '996' (పని విధానం), జపాన్‌లోని 'కరోషి' (అధిక పనిభారం వల్ల మరణం) వంటి విషాదాలు భారత కార్పొరేట్ రంగంలో గుట్టుగా విస్తరిస్తున్నాయి. ప్రతిభకు, శ్రమకు విలువ ఇస్తున్న చోట, మానవత్వానికి విలువ కొరవడి నప్పుడు, ఈ పోరాటం కేవలం పని గడువులతోనే కాదు, మన జీవిత లక్ష్యాలతోనూ మొదలవుతుంది. ఈ విషపూరిత వాతా వరణం మానసిక ఒత్తిడిని పెంచి, ఉద్యోగిని డబ్బు దాస్యంలో బంధిస్తూ, శ్రమ దోపిడీని కొత్త పంథాలో నడుపుతోంది.

### స్వీయరక్షణే కార్మిక హక్కు

ఇంటి నుండే పని విధానం.. సౌకర్యాన్ని ఇచ్చినా, స్వేచ్ఛను హరించి వేసింది. కార్యాలయం, ఇల్లు అనే శారీరక సరి హద్దులు పూర్తిగా చెరిగి పోయాయి. ఒక ఉన్నతాధికారి అర్ధరాత్రి పంపే సందేశం, ఉద్యోగి కుటుంబంతో గడపాల్సిన శాంతి కాలాన్ని క్షణాల్లో నాశనం చేస్తుంది. పరిశోధనల ప్రకారం, ఇంటి నుండి పనిచేసే ఉద్యోగులు సగటున 2 నుంచి 3 గంటలు ఎక్కువ పనిచేస్తున్నారు. ఈ ఒత్తిడి, అధిక పని భారానికి ప్రభుత్వం లేదా సంస్థల నుండి పరిష్కారం వస్తుందని నిరీక్షించడం అవివేకం. అందుకే, ప్రతి ఉద్యోగి తన 'స్వీయ-రక్షణ' గురించి తప్పక ఆలోచించాలి. రాత్రి తొమ్మిది గంటల తర్వాత ఆఫీసుకు సంబంధించిన సందేశాలను చూడక పోవడం, వారాంతాల్లో ఒక రోజు పూర్తిగా సాంకేతిక దూరం (ఫోన్లు, కంప్యూటర్లు వాడకపోవడం) పాటించడం వంటి కఠినమైన హద్దులను మీరే గీసుకోవాలి. సంతోషంగా ఉన్న ఉద్యోగి, ఒత్తిడిలో ఉన్న ఉద్యోగి కంటే ఇరవై ఒక శాతం ఎక్కువ ఉత్పాదకతను ఇస్తారన్న నిజాన్ని సంస్థలు గుర్తించాలి.



### అలసటను తరిమే అభిరుచి

తీవ్రమైన అలసటను జయించడానికి ఉన్న ఏకైక మార్గం మన నిజమైన అభిరుచిని కనుగొనడం. ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్ష భోగ్లే తన ఉన్నత విద్య తర్వాత కూడా, ఎక్కువ వేతనాల ఉద్యోగాన్ని వదిలి, తన ఇష్టమైన వ్యాఖ్యానం వైపు వచ్చారు. ఇష్టమైన రంగంలోకి ప్రవేశించడానికి ఎప్పుడూ పెద్ద సాహసం చేయాల్సిన పనిలేదు. ప్రస్తుత ఆదాయానికి భద్రత కల్పిస్తూనే, అభిరుచికి సంబంధించిన పనిని అదనపుప్రయత్నాలుగా మొదలు పెట్టాలి. చేసేపని మీకు ఆనందాన్ని ఇస్తే, కష్టపడటం అనేది ప్రయాణం అవుతుంది. అదే పని మీకు భయాన్ని ఇస్తే, కష్టపడటం అనేది శిక్ష అవుతుంది. మనకు నచ్చిన రంగంలో పనిచేస్తే, మనం డబ్బు కోసం పనిచేస్తున్నట్లు అనిపించదు. ఈ ఆత్మ సంతృప్తే తీవ్రమైన అలసటను శాశ్వతంగా దూరం చేస్తుంది.

### బానిస సంకెళ్లు తెంచండి!

మీరుమీ సంస్థపనులకుఎంత సమయం, శక్తిని కేటాయిస్తున్నారో, మీ వ్యక్తిగత జీవిత లక్ష్యాలకు కూడా అంతే శక్తిని కేటాయించండి. మీరు కార్యాలయంలో ఇతరులకు నాయకులు కావచ్చు, కానీ మీ ఆరోగ్యానికి, ఆనందానికి నిజమైన నాయకులు, యజమానులు మీరే. మీ జీవితం ఎంతో విలువైనది. ఏ కంపెనీ, ఏ జీతం కూడా మీ శాశ్వత సంతోషాన్ని కొనలేదు. అందుకే, నేటి నుండే మీ సరిహద్దులను గీయండి, మీ ఆసక్తిని అనుసరించండి, దీనికి మీరే బాధ్యత వహించడం తీసుకోండి. చాలా ఆలస్యం కాకముందే, ఈ 'బంగారు పంజరం' సంకెళ్లను తెంచుకొని, నిజమైన శ్రమస్వేచ్ఛ వైపు ధైర్యంగా అడుగులు వేయండి.

లోకల్ గైడ్ తెలంగాణ
బుధవారం - 22 - అక్టోబర్ - 2025

# ఏఐ వాణిజ్యం ఇంతింతై!

- ప్రపంచ దేశాల్లో 20 శాతం పెరుగుదల నమోదు
- 2024 మొదటి 6 నెలల్లో 1.61 లక్షల కోట్ల డాలర్లు
- 2025లో జనవరి-జూన్‌లో 1.92 లక్షల కోట్ల డాలర్లు
- 2024-25లో 13 శాతం పెరిగిన మన దిగుమతులు



కృత్రిమ మేధ (ఏఐ) సంబంధిత ఉత్పత్తులు.. 2025 మొదటి ఆరు నెలల్లో అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకపాత్ర పోషించాయని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) తన తాజా నివేదికలో పేర్కొంది. సెమీకండక్టర్లు, ప్రాసెసర్లు, సర్వర్లు, టెలికమ్యూనికేషన్ పరికరాలు.. ఇలా ఏఐలో అభివృద్ధి, ఉత్పత్తికి అవసరమయ్యే పరికరాలకు ప్రపంచ వ్యాప్తంగా గిరాకీ పెరుగుతోంది. మనదేశం నుంచి ఏఐ సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులు పెరుగుతున్నా.. ఇప్పటికీ దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నాం. 2024 మొదటి ఆరు నెలల్లో కృత్రిమ మేధ (ఏఐ) సంబంధిత ఉత్పత్తుల వాణిజ్యం విలువ 1.61 లక్షల కోట్ల డాలర్లు కాగా.. 2025లో ఇదే సమయంలో 1.92 లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది. అంటే 20 శాతం వృద్ధి అన్నమాట. మనదేశంలో 2023-24తో పోలిస్తే 2024-25లో ఏఐ సంబంధిత దిగుమతులు 13.1 శాతం పెరిగాయి. వీటి మొత్తం విలువ 66.8 బిలియన్ డాలర్లు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అత్యాధునిక కంప్యూటింగ్ హార్డ్‌వేర్ కోసం మనం ఇప్పటికీ అమెరికాపైనే ఎక్కువగా ఆధారపడుతున్నాం. మనదేశ మొత్తం దిగుమతుల్లో.. అమెరికా నుంచి వచ్చే 5 ఉత్పత్తులదే ఏకంగా 50 శాతం వాటా ఉందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మనదేశం నుంచి బోర్డులు, ప్యానెళ్లు వంటి వాటి ఎగుమతులు 2023-24తో పోలిస్తే అత్యధికంగా 58.5 శాతం పెరిగాయి. ప్రపంచ దేశాల్లో ఏఐకి సంబంధించి విధానపరమైన చర్యలు చేపట్టిన దేశాలు ఇప్పటికీ తక్కువే ఉన్నాయని డబ్ల్యూటీవో నివేదిక చెబుతోంది. అధిక ఆదాయ దేశాల్లో 68 శాతం దేశాలు ఈ చర్యలు చేపడితే.. ఎగువ మధ్య ఆదాయ దేశాల్లో కేవలం 30 శాతమే ఈ జాబితాలో ఉన్నాయి.



దిగుమతులే అధికం..: కేంద్ర వాణిజ్య శాఖ గణాంకాల ప్రకారం.. భారత్ - అమెరికా ఏఐ ఉత్పత్తుల వాణిజ్యంలో దిగుమతులు 2023-24తో పోలిస్తే 2024-25లో 43 శాతం పెరిగాయి.

| (బిలియన్ డాలర్లలో) | 2023-24 | 2024-25 |
|---|---|---|
| ఎగుమతులు | 3.6 | 4.1 |
| దిగుమతులు | 3.2 | 4.6 |

**టాప్ ఎగుమతులు**

ఏఐ వ్యవస్థలకు అత్యవసరమైన విద్యుత్ విషయంలో కీలకమైన స్టాటిక్ కన్వర్టర్ల ఎగుమతులు మనదేశం నుంచి భారీగా పెరిగాయి.

(మిలియన్ డాలర్లలో)

| వస్తువు | 2023-24 | 2024-25 |
|---|---|---|
| స్టాటిక్ కన్వర్టర్లు | 647.6 | 807 |
| ప్లాస్టిక్ వస్తువులు | 351.9 | 397.6 |
| వాల్వులు, ఇతర పరికరాలు | 259.4 | 301.7 |
| వోల్టేజ్ బోర్డులు | 165.9 | 222.6 |
| ప్రాసెసింగ్, ఆడియో సిగ్నళ్లు | 148.1 | 194.3 |
| మార్పే పరికరాలు ఎలక్ట్రిక్ కండక్టర్లు | 156.2 | 173.7 |
| ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు | 126.1 | 162.4 |
| బోర్డులు, ప్యానెళ్లు | 90.7 | 143.8 |

**టాప్ దిగుమతులు**

ఏఐ వ్యవస్థల్లో మరో కీలకమైన ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ యంత్రాల యూనిట్లు, ప్రాసెసర్లు, కంట్రోలర్లను మనదేశం భారీగా దిగుమతి చేసుకుంటోంది.

(అంకెలు మిలియన్ డాలర్లలో)

| వస్తువులు | 2023-24 | 2024-25 |
|---|---|---|
| ఆటోమేటిక్ డేటా ప్రాసెసింగ్ | 489.4 | 833.9 |
| యంత్రాల యూనిట్లు, ప్రాసెసర్లు, కంట్రోలర్లు | 52.4 | 737 |
| ప్రాసెసింగ్, ఆడియో సిగ్నళ్లు | 657.2 | 686.1 |
| మార్పే పరికరాలు, స్టోరేజీ యూనిట్లు | 113.3 | 183.1 |
| వాల్వులు, ఇతర పరికరాలు | 100.5 | 137.1 |
| యంత్ర పరికరాలు | 82.1 | 135.5 |
| ప్లాస్టిక్ వస్తువులు | 94.8 | 103.8 |

# రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలపై ఇర్ఫాన్ పఠాన్ విమర్శలు



టీమిండియా తరఫున పునరాగమనంలో టీమిండియా దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లి , రోహిత్ శర్మ తీవ్రంగా నిరాశపరిచారు. చివరగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 బరిలో దిగిన రో-కో తాజాగా ఆస్ట్రేలియాతో తొలి వన్డే సందర్భంగా రీఎంట్రీ ఇచ్చారు. అయితే, పెర్త్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ 14 బంతులు ఎదుర్కొని 8 పరుగులు చేయగా.. కోహ్లి మరీ ఘోరంగా విఫలమయ్యాడు. ఎనిమిది బంతులు ఎదుర్కొని పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్‌గా వెనుదిరిగాడు కోహ్లి. ఆసీస్‌తో వన్డేల్లో కోహ్లి ఇలా సున్నా చుట్టడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో భారత మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ రోహిత్ శర్మ- విరాట్ కోహ్లిల ఆట తీరును విమర్శించాడు. గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ నాటి కోహ్లి వైఫల్యాలు పునరావృతం అవుతున్నాయని పేర్కొన్నాడు.

### ఆ వైఫల్యాలే వెంటాడుతున్నాయి.. ఇలా అయితే కష్టం

కాగా బీజీటీ టెస్టు సిరీస్‌లో కోహ్లి ఆఫ్ స్టంప్ దిశగా వెళ్తున్న బంతుల్ని ఆడబోయి దాదాపు ఎనిమిదిసార్లు అవుటైన విషయం తెలిసిందే. మరోవైపు.. రోహిత్ కూడా నాటి సిరీస్‌లో పూర్తిగా నిరాశపరిచాడు. అయితే, ఈ ఇద్దరు ఇప్పుడు సరికొత్తగా తిరిగివచ్చారు. టెస్టులకు కూడా రిటైర్మెంట్ ప్రకటించిన రో- కో వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. ఇక ఫిట్‌నెస్‌కు మారుపేరైన కోహ్లి నెట్స్‌లో చెమటోడ్చి ఆస్ట్రేలియాకు చేరుకోగా.. రోహిత్ ఏకంగా పది కిలోల మేర బరువు తగ్గి మరింత ఫిట్‌గా తయారయ్యాడు. అయితే, ఇద్దరూ రీఎంట్రీలో విఫలం కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో ఇర్ఫాన్ పఠాన్ మాట్లాడుతూ. "ఫిట్‌నెస్ వేరు. మ్యాచ్ ఫిట్‌నెస్ వేరు. ఆసీస్‌తో తొలి వన్డేలో పరుగులు రాబట్టేందుకు రోహిత్ చాలా కష్టపడ్డాడు. ఇక విరాట్‌కేమో బీజీటీ కష్టాలు మళ్లీ తిరిగి వచ్చినట్లే కనిపిస్తోంది. అడిలైడ్, సిడ్నీ వన్డేల్లో మాత్రం వీరు కచ్చితంగా లోపాలను అధిగమించి సత్తా చాటుతారనే ఆశిస్తున్నా" అని పేర్కొన్నాడు.

### ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడటం ఉత్తమం

ఇక తొలి వన్డేలో ఆసీస్ చేతిలో టీమిండియా ఓడిన నేపథ్యంలో ఇర్ఫాన్ పఠాన్ కీలక సూచన చేశాడు. "ఆస్ట్రేలియా వంటి దేశాల్లో పర్యటించేటపుడు.. కాస్త ముందుగానే అక్కడికి వెళ్లి ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడటం ఉత్తమం. నేరుగా వెళ్లి మ్యాచ్‌లు ఆడటం అంటే.. టీమిండియాకు కఠిన సవాలే. అక్కడి పిచ్ పరిస్థితులకు అంత తేలికగా అలవాటుపడలేము. బౌన్సీ పిచ్‌లు మనల్ని పరీక్షిస్తాయి. మన బౌలర్లు తొలి వన్డేలో సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేయలేకపోయారు. ఇకనైనా పొరపాట్లు సరిచేసుకుంటే బాగుంటుంది" అని ఇర్ఫాన్ పఠాన్ హితవు పలికాడు.

# అగార్కర్‌తో విభేదాలు.. మహ్మద్ షమీకి ఊహించని షాక్



టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీకి అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ మరోసారి మొండి చేయి చూపించింది. స్వదేశంలో సౌతాఫ్రికా-ఎతో జరగనున్న రెండు మ్యాచ్‌ల అనాధికారిక టెస్టు సిరీస్‌కు ఇండియా-ఎ జట్టును సెలక్టర్లు ప్రకటించారు. ఈ జట్టులో కూడా షమీకి చోటు దక్కలేదు. కనీసం నాలుగు రోజుల పాటు జరిగే మ్యాచ్‌లకు కూడా అతడిని సెలక్టర్లు పరిగణలోకి తీసుకోక?పోవడం అందరిని ఆశ్చర్యపరుస్తోంది. షమీ ప్రస్తుతం రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో బెంగాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఫిట్‌నెస్ పరంగా మెరుగ్గా కన్పిస్తున్నాడు. అయినప్పటికి సెలకర్ల దృష్టిలో షమీ ఎందుకు లేడో అర్థం కావడం లేదు.

### అగార్కర్‌తో విభేదాలు..

అయితే ప్రస్తుతం షమీకి చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మధ్య విభేదాలు తలెత్తాయి. షమీ ఇటీవల అగార్కర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన ఫిట్‌గా ఉన్నప్పటికి కావాలనే ఎంపిక చేయడం లేదని షమీ విమర్శించాడు. రంజీల్లో ఆడే వాడిని.. వన్డేలు ఆడలేనా? అని ప్రశ్నించాడు. షమీ వ్యాఖ్యలపై అగార్కర్ స్పందించాడు. షమీ ఫిట్‌నెస్ గురించి తమకు అప్‌డేట్ లేదని, అతడు తన ముందు ఉందుంటే సమాధానము చెప్పేవాడిని అని అగార్కార్ పేర్కొన్నాడు. అంతేకాకుండా ఫిట్‌గా లేకపోవడం వల్లే ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ఎంపిక చేయలేకపోయామని తన నిర్ణయాన్ని అజిత్ సమర్థించుకున్నాడు. అయితే అగార్కర్ కామెంట్స్‌కు షమీ స్ట్రాంగ్ కౌంటరిచ్చాడు. "నేను ఫిట్‌గా ఉన్నాను. ఎలా బౌలింగ్ చేస్తున్నారో మీరే చూస్తున్నారు. అతడు ఏం చెప్పుకొన్న పర్వాలేదు" అని షమీ అన్నాడు. ఇప్పుడు ఇండియా-ఎ జట్టుకు కూడా ఎంపిక కాకపోవడంపై షమీ ఎలా స్పందిస్తాడో వేచి చూడాలి.

### కెప్టెన్‌గా రిషబ్ పంత్..

ఇక ఇది ఇలా ఉండగా.. స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ పునరాగమనానికి సిద్దమయ్యాడు. సౌతాఫ్రికా-ఎతో సిరీస్‌లో భారత్-ఎ జట్టు కెప్టెన్‌గా పంత్ వ్యవహరించనున్నాడు. వైస్ కెప్టెన్ సాయిసుదర్శన్ ఎంపికయ్యాడు. తొలి అనాధికారిక టెస్టుకు దూరం ఉన్న స్టార్ ప్లేయర్లు కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్.. రెండో మ్యాచ్‌లో మాత్రం ఆడనున్నారు.

### సౌతాఫ్రికా- 'ఎ'తో తొలి ఫోర్-డే మ్యాచ్‌కు భారత జట్టు (అక్టోబరు 30- నవంబరు 2):

రిషభ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), ఆయుష్ మాత్రే, నారాయణ్ జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్ (వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్, హర్ష్ దూబే, తనుష్ కోటియన్, మానవ్ సుతార్, అన్షుల్ కాంబోజ్, యశ్ ఠాకూర్, ఆయుష్ బదోని, సారాంశ్ జైన్.

### సౌతాఫ్రికా- 'ఎ'తో రెండో ఫోర్-డే మ్యాచ్‌కు భారత జట్టు (నవంబరు 6- నవంబరు 9):

రిషభ్ పంత్ (కెప్టెన్, వికెట్ కీపర్), కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్ (వైస్ కెప్టెన్), దేవదత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్, హర్ష్ దూబే, తనుష్ కోటియన్, మానవ్ సుతార్, ఖలీల్ అహ్మద్, గుర్నూర్ బ్రార్, అభిమన్యు ఈశ్వరన్, ప్రసిద్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

# టాప్ 3లో భారత టెలికం సేవలు



అత్యుత్తమ టెలికం సేవలున్న టాప్ 3 దేశాల జాబితాలో భారత్ కూడా ఒకటని కేంద్ర టెలికం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. సర్వీసులను మెరుగుపర్చేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. నాణ్యతా ప్రమాణాలను పర్యవేక్షించేందుకు అక్టోబర్ 1 నుంచి మరింత కఠినతరమైన నిబంధనలను అమల్లోకి తెచ్చినట్లు మంత్రి చెప్పారు. వీటిపై టెలికం ఆపరేటర్లు ఇప్పటికే తొలి నివేదికలను అందించాయని, సర్వీసుల నాణ్యత సమస్యలేమైనా ఉంటే వాటిని పరిష్కరించడంపై చర్చలు జరుగుతున్నాయని వివరించారు. వైఫై విస్తృతిని పెంచేందుకు 6 గిగాహెర్ట్జ్ బ్యాండ్ స్పెక్ట్రంలో కొన్ని ఫ్రీక్వెన్సీలకు లైసెన్సు నుంచి మినహాయింపునిచ్చినట్లు సింధియా చెప్పారు. దీంతో నిర్దిష్ట ఫ్రీక్వెన్సీలను ఉపయోగించుకునే కంపెనీలు స్పెక్ట్రం ఫీజులేమీ చెల్లించనక్కర్లేదని పేర్కొన్నారు. శాటిలైట్ కమ్యూనికేషన్ సర్వీసులపై టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ నుంచి తుది సిఫార్సులు వచ్చిన తర్వాత నిబంధనలను ఖరారు చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ఇక టెలికం నెట్‌వర్క్ విస్తరణను మరింత వేగవంతం చేస్తున్నామని, ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు 1,882 సమస్యలను పరిష్కరించామని, మరో 533 అంశాలపై రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతున్నామని పేర్కొన్నారు.

# అయోడిన్ మనకు ఎందుకు అవసరం అవుతుంది..? ఏయే ఆహారాలను తినాల్సి ఉంటుంది..?




మన శరీరంలో అనేక రకాల విధులను నిర్వహించేందుకు పలు రకాల పోషకాలు అవసరం అవుతాయి. పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తింటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఒక్కో పోషక పదార్థం అనేక రకాల పనులు చేస్తుంది. వాటిల్లో అయోడిన్ కూడా ఒకటి. అయోడిన్ అంటే కేవలం థైరాయిడ్ కోసమేనని చాలా మంది అనుకుంటారు. కానీ అయోడిన్ వల్ల మనకు ఇంకా అనేక లాభాలు కలుగుతాయి. ఒకప్పుడు భారతీయుల్లో అయోడిన్ లోపం అధికంగా ఉంటుందన్న కారణంగా ఉప్పులో దీన్ని కలిపి అందించడం మొదలు పెట్టారు. అలా ప్రస్తుతం మనం అయోడైజ్డ్ ఉప్పును వాడుతున్నాం. అయినప్పటికీ ఇంకా చాలా మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. అయితే కేవలం అయోడైజ్డ్ సాల్ట్‌ను తీసుకోవడం మాత్రమే కాదు, అయోడిన్ మనకు ఇంకా అనేక ఇతర ఆహారాల ద్వారా కూడా లభిస్తుంది.

### అయోడిన్ ఏం చేస్తుంది..?

అయోడిన్ మన శరీరానికి అవసరం అయ్యే మినరల్స్‌లో ఒకటి. ఇది సూక్ష్మ పోషక పదార్థం. కనుక మన శరీరానికి ఇది చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతుంది. అయోడిన్ ఉన్న ఆహారాలను రోజూ తింటుంటే మనకు అనేక లాభాలు కలుగుతాయి. థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యంగా ఉండేందుకు, ఆ గ్రంథి సరిగ్గా పనిచేసేందుకు గాను అయోడిన్ ఉపయోగపడుతుంది. గర్భస్థ శిశువు నాడీ మండల వ్యవస్థ నిర్మాణానికి, చిన్నారులు సరైన ఎత్తు, బరువు ఉండేందుకు, స్త్రీలలో వక్షోజాల సంబంధిత సమస్యలు రాకుండా ఉండేందుకు అయోడిన్ దోహదం చేస్తుంది. అలాగే బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి మన శరీరానికి అయోడిన్ రక్షణ కల్పిస్తుంది. కనుక అయోడిన్ ఉండే ఆహారాలను మనం రోజూ తినాల్సి ఉంటుంది.

### ఎంత మోతాదులో కావాలి..?

అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి 6 నెలల వయస్సు ఉన్న శిశువులకు రోజుకు 110 మైక్రోగ్రాముల అయోడిన్ అవసరం. అలాగే 7 నుంచి 12 నెలల మధ్య వయస్సున్న వారికి 130 మైక్రోగ్రాములు, 1 నుంచి 8 ఏళ్ల వయస్సు వారికి 90 మైక్రోగ్రాములు, 9 నుంచి 13 ఏళ్ల వారికి 120 మైక్రోగ్రాములు, 14 ఏళ్లు అంతకన్నా పైబడిన వారికి 150 మైక్రోగ్రాములు, గర్భిణీలకు నిత్యం 220 మైక్రోగ్రాములు, పాలిచ్చే తల్లులకు రోజుకు 290 మైక్రోగ్రాముల అయోడిన్ అవసరం అవుతుంది. ఇక అయోడిన్ లోపిస్తే మన శరీరంలో పలు లక్షణాలు, సంకేతాలు కనిపిస్తాయి. శరీరంలో అయోడిన్ లోపిస్తే మెడ దగ్గర వాపు కనిపిస్తుంది. థైరాయిడ్ గ్రంథి వాపునకు గురై టచ్ చేస్తే నొప్పి అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడంలో, నిద్రించడంలో ఇబ్బందులు వస్తాయి. మింగడం కష్టమవుతుంది. తీవ్రమైన అలసట ఉంటుంది. సాధారణ ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ బాగా చలిగా ఉన్నట్లు అనిపిస్తుంది. వెంట్రుకలు రాలిపోతుంటాయి. డిప్రెషన్ వస్తుంది. అధికంగా బరువు పెరుగుతారు. ఇవన్నీ అయోడిన్ లోపం ఉందని తెలిపే లక్షణాలు.

### వీటిని తినాలి..

అయోడిన్ లోపం తగ్గాలంటే డాక్టర్ అందుకు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారంలో అయోడైజ్డ్ ఉప్పును తినాలి. అదేవిధంగా క్రాన్ బెర్రీలు, ఆలుగడ్డలు, స్ట్రాబెర్రీలు, మొక్కజొన్న, ప్రూన్స్, అరటి పండ్లు, బీన్స్, పాలకూర, కొబ్బరినూనె, బ్రొకోలి, హిమాలయన్ సాల్ట్, సోంపు గింజల ఆకు, సముద్రపు ఉప్పు, సముద్రపు చేపలు, పెరుగు, కోడిగుడ్లు, టర్కీ మాంసం, చికెన్ వంటి ఆహారాలను తింటుంటే అయోడిన్ లభిస్తుంది. దీని వల్ల అయోడిన్ లోపం నుంచి బయట పడవచ్చు. ఆయా అనారోగ్య సమస్యలు కూడా తగ్గుతాయి. ఆరోగ్యంగా ఉంటారు.

# గిల్‌తో పాటే అరంగేట్రం.. పాపం ఆ ఐదుగురు.. జాడైనా లేదు!

న్యూజిలాండ్ పర్యటన సందర్భంగా 2019లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టాడు శుబ్‌మన్ గిల్ . కివీస్‌తో వన్డే సిరీస్ సందర్భంగా టీమిండియా తరపున అరంగేట్రం చేశాడు. మరుసటి ఏడాదే టెస్టుల్లోనూ ఎంట్రీ ఇచ్చిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. 2023లో అంతర్జాతీయ టీ20 ఫార్మాట్లోనూ అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు టీమిండియా తరపున 56 వన్డేలు, 28 టీ20లు, 39 టెస్టులు ఆడిన గిల్.. వన్డేల్లో 2785, టీ20లలో 705, టెస్టుల్లో 2839 పరుగులు సాధించాడు. బ్యాటర్‌గా తనను తాను నిరూపించుకున్న గిల్.. ఐదేళ్ల కాలంలోనే కెప్టెన్‌గానూ ఎదిగాడు. ప్రస్తుతం టీమిండియా, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్న గిల్.. టీ20 ఫార్మాట్లో వైస్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. త్వరలోనే పొట్టి క్రికెట్‌లోనూ టీమిండియాను ముందుకు నడిపించనున్నాడు. మరి గిల్‌తో పాటే ఆయా ఫార్మాట్లలో అరంగేట్రం చేసిన ఓ ఐదుగురు ప్లేయర్లు మాత్రం జాతీయ జట్టులో చోటు కోసం కనీసం పోటీపడే స్థితిలో కూడా లేకుండా పోయారు.



### విజయ్ శంకర్



గిల్‌తో పాటు 2019లో వన్డేల్లో అడుగుపెట్టాడు తమిళనాడు ప్లేయర్ విజయ్ శంకర్. 2019లో వన్డే వరల్డ్‌కప్ ఆడే సువర్ణావకాశం వచ్చిన దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో కలిపి 223 పరుగులు చేయడంతో పాటు తొమ్మిది మ్యాచ్‌లు ఆడి నాలుగు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ఆ తర్వాత కూడా పెద్దగా రాణించకపోవడంతో విజయ్ శంకర్‌కు టీమిండియా తలుపులు మూసుకుపోయాయి. ఐపీఎల్-2025లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున బరిలోకి దిగిన శంకర్ ఇక్కడా ఫెయిలయ్యాడు.

### నవదీప్ సైనీ



వన్డేల్లో గిల్‌తో పాటే జాతీయ జట్టులో అడుగుపెట్టాడు నవదీప్ సైనీ. ఈ పేస్ బౌలర్ నిలకడలేమి ఆట కారణంగా జట్టులో స్థానం కోల్పోయాడు.ఫిట్‌నెస్ సమస్యలు కూడా వెంటాడటంతో కెరీర్ కష్టాలు తప్పడం లేదు. టీమిండియా తరఫున రెండు టెస్టుల్లో నాలుగు, 8 వన్డేల్లో ఆరు, 11 టీ20లలో 13 వికెట్లు తీసిన ఈ హర్యానా రైటార్మ్ పేసర్.. 2021లో చివరగా టీమిండియాకు ఆడాడు.

### టి.నటరాజన్



తమిళనాడుకు చెందిన టి.నటరాజన్ 2020-21 ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా మూడు ఫార్మాట్లలో అరంగేట్రం చేశాడు. కానీ లెఫ్టార్మ్ పేసర్‌ను గాయాల బెడద వేధించడంతో త్వరగానే కనుమరుగైపోయాడు. టీమిండియా తరఫున ఒక టెస్టు, రెండు వన్డేలు, నాలుగు టీ20 మ్యాచ్‌లు ఆడిన నటరాజన్.. ఆయా ఫార్మాట్లలో 3, 3, 7 వికెట్లు తీశాడు.

### పృథ్వీ షా



భారత్‌కు అండర్-19 వరల్డ్‌కప్ అందించిన కెప్టెన్. ఈ టోర్నీలో పృథ్వీ సారథ్యంలో గిల్ ఆడాడు. తర్వాత ఇద్దరూ ఒకేసారి టీమిండియాలోకి వచ్చారు. ఓపెనింగ్ స్థానం కోసం జరిగిన పోటీలో గిల్ ముందుకు సాగిపోగా.. సచిన్ టెండుల్కర్ అంతటి వాడు అవుతాడనుకున్న పృథ్వీ కెరీర్ ఊహించని రీతిలో పతనమైంది. క్రమశిక్షణారాహిత్యం, ఫిట్‌నెస్ సమస్యలు ఇందుకు కారణం. పాతికేళ్ల పృథ్వీ షా ఐదు టెస్టుల్లో 339, ఆరు వన్డేల్లో 189 పరుగులు సాధించాడు. ఆడిన ఒకే ఒక్క టీ20లో డకౌట్ అయ్యాడు. చివరగా 2021లో టీమిండియాకు ఆడాడు పృథ్వీ షా.

### శివం మావి



గిల్‌తో ?కలిసి ఉత్తరప్రదేశ్ పేసర్ శివం మావి 2023లో అంతర్జాతీయ టీ20లలో అడుగుపెట్టాడు. ఈ ఫార్మాట్లో 26 ఏళ్ల గిల్ వైస్ కెప్టెన్‌గా ఎదగగా.. అదే ఏజ్‌లో ఉన్న శివం మాత్రం రెండేళ్ల క్రితమే తన చివరి మ్యాచ్ ఆడేశాడు. టీమిండియా తరఫున మొత్తంగా ఆరు టీ20లు ఆడిన ఈ రైటార్మ్ పేసర్ ఏడు వికెట్లు తీయగలిగాడు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499